
గురువారం 18, సెప్టెంబర్ 2025

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



మధ్యతరగతి కోసమే జీఎస్టీ సంస్కరణలు 5

## సంస్కరణల సాహసి.. మోదీ



ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశాన్ని నరేంద్ర మోదీ స్పష్టత, దృఢ సంకల్పంతో ముందుకు నడిపిస్తున్నారని అభినందించారు. బలమైన, స్వావలంబన కలిగిన, అభివృద్ధి చెందిన భారత్ కోసం మోదీ దార్శనికత ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తుందని మంత్రి లోకేష్ శుభాభినందనలు తెలిపారు.

## బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



24నుంచి తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రారంభమయ్యే సాలకట్ల బ్రహ్మోత్సవాలకు హాజరవ్వాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును టీటీడీ తరపున ఆహ్వానిస్తున్న ఛైర్మన్ బీఆర్ నాయుడు. ముఖ్యమంత్రికి ఆశీర్వచనం అందిస్తున్న పండితులు.

## అనుగ్రహించు దేవా..



విశ్వసృష్టికి, సమస్త వృత్తులకు మూలకారకుడైన విశ్వకర్మ జయంతి సందర్భంగా.. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు

## ఫ్రాన్స్ బృందంతో...



ఏపీలోని కీలక రంగాలలో వృద్ధి అవకాశాలపై కాన్సుల్ జనరల్ మిస్టర్ మార్క్ లామీ నేతృత్వంలోని ఫ్రాన్స్ ప్రతినిధి బృందంతో చర్చించిన సీఎం చంద్రబాబు

## నెదర్లాండ్స్ టీంతో...



రాయబారి మారిసా గెరార్డ్స్ నేతృత్వంలోని నెదర్లాండ్స్ ప్రతినిధి బృందంతో లాజిస్టిక్స్, సాంకేతికతలాంటి కీలక రంగాలలో పెట్టుబడుల అంశాలపై చర్చించిన సీఎం చంద్రబాబు

వివరాలు లోపలి పేజీల్లో..

# హెల్దీ.. వెల్దీ.. హ్యాపీ ఏపీ

- ఇదీ కూటమి ప్రభుత్వ నినాదం
- మహిళా ఆరోగ్యమే కుటుంబానికి పునాది
- ప్రతీ కుటుంబానికీ రూ.2.5 లక్షల ఆరోగ్య భీమా
- ప్రజారోగ్యంపై రూ.20 వేల కోట్లు వెచ్చిస్తున్నాం..
- స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్‌లో సీఎం చంద్రబాబు



3

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బావుంటుంది. తద్వారా రాష్ట్రం బాగుంటుంది. మంచి ఆరోగ్యం కోసం చక్కెర, ఉప్పు, నూనె వాడకాలను తగ్గించాలి. కేంద్ర ప్రభుత్వం స్వస్త్ నారీ -సశక్త్ పరివార్ అభియాన్‌కు శ్రీకారం చుట్టింది. ప్రతి మహిళ దీన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఇవాళ్టి నుంచి అక్టోబర్ 2వరకూ 15 రోజులపాటు వైద్య పరీక్షలు నిర్వహిస్తాం. రాష్ట్రమంతటా 13,944 హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నాం. తల్లిబిడ్డా ఆరోగ్య రక్షణ కోసం కార్డులు జారీ, గర్భిణీ స్త్రీల సంరక్షణతోపాటు పిల్లలకు టీకాలు వేయడంపై దృష్టి పెట్టాం.

-సీఎం చంద్రబాబు నాయుడు




పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తోపాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీతో ఎవరూ పోటీ పడలేరని సీఎం అన్నారు. విశాఖలో సీఐఐ-గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ బిజినెస్ సమ్మిట్‌కు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఏపీ-2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకునే లక్ష్యంతో విజన్ రూపొందించామని సీఎం స్పష్టం చేశారు.

## ఏపీలో ఉన్నది బాధ్యతాయుత ప్రభుత్వం

2

సీఐఐ- గ్లోబల్ కేపబిలిటీ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు

## తుది రూపానికి బీసీ రక్షణ చట్టం

రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత వెల్లడి

సచివాలయంలో బీసీ మంత్రుల సమావేశం



6

సచివాలయంలో బీసీ మంత్రుల సమావేశం




5

## చేతల్లో.. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్'

- క్వాంటమ్ వ్యాలీ, డాటా సిటీలతో మారనున్న ఏపీ రూపురేఖలు
- ఏఐ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ప్రత్యేక పాఠ్యాంశాలు
- పరిశ్రమల స్థాపనకు ప్రతిబంధకంగా ఉన్న నిబంధనల సవరణ
- ఆంధ్రప్రదేశ్ -యుకె బిజినెస్ ఫోరం రోడ్ షోలో మంత్రి లోకేశ్

### మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రాష్ట్ర నిధులు

## పైసా ఖర్చుచేయని జగన్!

5 ఏళ్ల జగన్ పాలనలో మెడికల్ కాలేజీల నిర్మాణాలకు కాంట్రాక్టు చెల్లించినది రూ.1451 కోట్లు. ఇందులో కేంద్రం నిధులు రూ.975 కోట్లు. పీజీ మెడికల్ సీట్ల నిధులు మళ్లింపు రూ.476 కోట్లు. ఇక రాష్ట్ర నిధుల నుంచి జగన్ పెట్టిందేముంది?



- కేంద్ర ప్రభుత్వ నిధులతోనే 5 మెడికల్ కాలేజీలు ప్రారంభం
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 50శాతం ఎంబీబీఎస్ సీట్లను ప్రైవేటీకరించిన జగన్
- 28 మెడికల్ కాలేజీలు స్థాపించిన చంద్రన్న... ఎన్టీఆర్
- హెల్దీ, వెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే చంద్రన్న సంకల్పం

4




# ఏపీలో ఉన్నది బాధ్యతాయుతమైన ప్రభుత్వం




- పారిశ్రామికవేత్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం
- వచ్చే నెలలోనే విశాఖకు గూగుల్ డేటా సెంటర్
- 2026 ఆగస్టునాటికి భోగాపురం ఎయిర్ పోర్టు సిద్ధం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ
- సీఐఐ- గ్లోబల్ కేపబిలిటీ బిజినెస్ సమ్మిట్‌కు హాజరు
- సీఐఐ నివేదిక విడుదల చేసిన సీఎం చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్

విశాఖ (చైతన్య రథం): పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తోపాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఎవరూ పోటీ పడలేరని సీఎం అన్నారు. విశాఖలో సీఐఐ- గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ బిజినెస్ సమ్మిట్‌కు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ముఖ్యమంత్రి హాజరయ్యారు. రాష్ట్రంలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యమున్న మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని సీఎం అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న డబుల్ ఇంజన్ సర్కార్ డబుల్ డిజిట్ గ్రోత్ సాధిస్తుందన్నారు. సరైన సమయంలో సరైనచోట సరైన నేతగా ప్రధాని మోదీ ఉన్నారని.. దేశానికి ఆయన పెద్ద ఆస్తిగా అభివర్ణించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా ఉందన్నారు. 2028 నాటికే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని స్పష్టం చేశారు. ఏపీ కూడా 2047నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా విజన్ రూపొందించామని సీఎం స్పష్టం చేశారు. వన్ ఫ్యామిలీ- వన్ ఎంటర్‌ప్రెన్యూర్ నినాదంతో కుటుంబంలో ఒకరిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దటంతోపాటు.. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను, ఆలోచనలను ప్రోత్సహిస్తామన్నారు. విభజన తర్వాత వారసత్వంగా వచ్చిన ఇబ్బందులను అధిగమించామన్నారు. 2019-24 మధ్య రాజకీయ పరిస్థితులు, పాలనా కారణాలవల్ల ఏపీ చాలా అవకాశాలను కోల్పోయిందని సీఎం వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఏపీలో ఒక బాధ్యతాయుత ప్రభుత్వం అధికారంలో ఉందని ముఖ్యమంత్రి అన్నారు.

## వచ్చే ఆగస్టుకు భోగాపురం ఎయిర్‌పోర్టు సిద్ధం

ఏపీలోఉన్న సుదీర్ఘ తీరప్రాంతంతోపాటు పోర్టు ఆధారిత పరిశ్రమల ద్వారా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తామని ముఖ్యమంత్రి పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి అన్నారు. దీనికోసం ఏపీలో లాజిస్టిక్స్ రంగంపై దృష్టి పెట్టామని పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారులు, రైల్వేలను సమన్వయం చేస్తూ రవాణా వ్యయాన్ని తగ్గిస్తామని వెల్లడించారు.

ఈ ప్రాజెక్టులను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. వచ్చే ఏడాది ఆగస్టునుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని తెలిపిన సీఎం.. విశాఖ, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి, కడపతోపాటు ఓర్వకల్లు, పుట్టపర్తిలాంటి చోట్ల విమానాశ్రయాలు రాష్ట్రాన్ని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తున్నాయని స్పష్టం చేశారు. త్వరలో అమరావతిలోనూ అంతర్జాతీయస్థాయి విమానాశ్రయం నిర్మించాలని నిర్ణయించినట్టు తెలిపారు.

హైదరాబాద్-అమరావతి-చెన్నైలను అనుసంధానిస్తూ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కూడా వస్తుందన్నారు. అమరావతి నగరాన్ని గ్రీన్ ఫీల్డ్ నగరంగా నిర్మిస్తున్నామని.. విజయవాడ-గుంటూరులను అనుసంధానిస్తున్నట్టు తెలిపారు. వచ్చే నెలలో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు అవుతుందని అన్నారు. టెక్నాలజీపరంగా దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేస్తున్నట్టు వివరించారు. అలాగే డేటా లేక్ ద్వారా ప్రభుత్వ శాఖల సమాచారాన్ని అనుసంధానం చేస్తున్నామని స్పష్టం చేశారు.

వాట్సాప్ గవర్నెన్సు ద్వారా పౌర సేవలను అందిస్తున్నామని వివరించారు. సేవల నాణ్యత కోసం ప్రైవేటు కంపెనీల తరహాలోనే ఈ-సేవలకు రేటింగ్ కూడా కోరుతున్నామని అన్నారు. అలాగే జీఎస్టీ స్లాబ్‌లను తగ్గిస్తూ కేంద్రం తీసుకువచ్చిన సంస్కరణలు ఓ గేమ్‌చేంజర్‌గా మారనున్నాయని సీఎం చంద్రబాబు వివరించారు.

*విశ్వసృష్టికి, సమస్త వృత్తులకు మూలకారకుడైన విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రజలకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. సహస్ర కళలకు, నైపుణ్యాలకు అధిపతి అయిన విశ్వకర్మ ఆశీస్సులతో.... రాష్ట్ర ప్రజలు వారివారి వృత్తులలో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు. విశ్వకర్మ ప్రజలకు శ్రేయస్సు, అభివృద్ధిని అనుగ్రహించాలని కోరుకుంటూ.. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించారు.*



## ఆరోగ్యకరమైన సమాజం దేశానికే బలం: సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): మహిళల ఆరోగ్యం, వారి శ్రేయస్సు.. సమాజ పురోగతికి కీలకం. అంతకుమించి ఆరోగ్యకరమైన కుటుంబాలు, ఆరోగ్యకరమైన సమాజం బలమైన దేశానికి పునాది వేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. స్వస్త్ నారీ -సశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభానికి సంబంధించి ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. 'భారతదేశ నారీ శక్తియొక్క సమగ్ర సాధికారత, కుటుంబ సంక్షేమంపట్ల ప్రధాని నరేంద్ర మోదీ లోతైన నిబద్ధతకు ప్రతిబింబం ఈ పథకం. ఆయన పుట్టినరోజున స్వస్త్ నారీ -సశక్త్ పరివార్ అభియాన్‌ను ప్రారంభించినందుకు మోదీజీకి హృదయపూర్వక కృతజ్ఞతలు. విశాఖపట్నంలో జరిగిన కీలకమైన కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌జీతో కలిసి పాల్గొనే గౌరవం నాకు లభించడం సంతోషంగా ఉంది' అని పేర్కొన్నారు.



**ఈనెల 24నుంచి అక్టోబర్ 2వరకు 9 రోజులపాటు తిరుమల శ్రీవారి ఆలయంలో జరిగే సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబును టీటీడీ ఆహ్వానించింది. బుధవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో చంద్రబాబును టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు.**

చైతన్యరథం

# హెల్దీ.. వెల్దీ.. హ్యాపీ ఏపీ

- ఇదీ కూటమి ప్రభుత్వ నినాదం
- మహిళా ఆరోగ్యమే కుటుంబానికి పునాది
- ప్రతీ కుటుంబానికీ రూ.2.5 లక్షల ఆరోగ్య భీమా
- ప్రజారోగ్యంపై రూ.20వేల కోట్లు వెచ్చిస్తున్నాం..
- స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్‌లో సీఎం చంద్రబాబు





విశాఖలో స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. కార్యక్రమంలో ప్రధాని మోదీ సందేశాన్ని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు, అధికారులతో కలిసి వీక్షించారు. అనంతరం కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబు.

విశాఖ (చైతన్య రథం): ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రజారోగ్యానికి ఎన్డీయే ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖలో ఏర్పాటు చేసిన స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగాన్ని లైవ్‌లో వీక్షించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. "పేదల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యంపై ప్రధాని మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారు. మోదీ పుట్టినరోజు సందర్భంగా ఆయన సుదీర్ఘకాలం ప్రధానిగా ఉండి మంచి పాలన అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్లలో మనదేశం 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారైంది. 2038నాటికి ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, 2047నాటికి నెంబర్ వన్‌గా తయారవుతుంది. వికసిత్ భారత్ కల సాకారంతో పేదరిక నిర్మూలన మనం చూడబోతున్నాం. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. అలాగే దేశానికి సమర్థవంతమైన ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ పనిచేస్తున్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుంది. తద్వారా రాష్ట్రం బాగుంటుంది. మంచి ఆరోగ్యం కోసం చక్కెర, ఉప్పు, నూనె వాడకాలను తగ్గించాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం స్వస్త్ నారీ -సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి మహిళ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఇవాల్టి నుంచి అక్టోబర్ 2వరకూ 15 రోజులపాటు వైద్య పరీక్షలు నిర్వహిస్తాం. రాష్ట్రమంతటా 13,944 హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నాం. తల్లిబిడ్డా ఆరోగ్య రక్షణ కోసం కార్డులు జారీ, గర్భిణీ స్త్రీల సంరక్షణతోపాటు పిల్లలకు టీకాలు వేయడంపై దృష్టి పెట్టాం. రక్తహీనత, పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తాం. హైబీపీ, షుగర్, ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, టీబీ తదితర అన్నిరకాల వైద్య పరీక్షలు కార్యక్రమంలో ఉచితంగా చేస్తాం. గైనకాలజీ, ఈఎన్‌టీ, నేత్ర, డెర్మటాలజీ, సైకియాట్రీ, డెంటల్ సర్జన్, పీడియాట్రిషన్ డాక్టర్లు ఈ శిబిరాల్లో వైద్య సేవలు అందిస్తారు" అని సీఎం చంద్రబాబు తెలిపారు.




## ప్రజారోగ్యానికి ప్రాధాన్యత

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ఏడాది ఆరోగ్యరంగానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.19,264 కోట్ల వ్యయం చేస్తోందన్నారు. దీనిపై మాట్లాడుతూ.. "ఇంట్లో ఎవరికి ఆరోగ్యం బాగోలేకపోయినా ఆ కుటుంబమంతా ఇబ్బంది పడుతుంది. నేటికాలంలో వైద్య ఖర్చులకంటే ఆస్పత్రి ఖర్చులే ఎక్కువయ్యాయి. అందుకే ప్రతి కుటుంబానికి యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ తీసుకువచ్చాం. రాష్ట్రంలో అందరికీ రూ.2.5 లక్షల వరకూ ఉచితంగా ఆరోగ్య భీమా కల్పిస్తున్నాం. పేదలకు రూ.25 లక్షల వరకూ వైద్య చికిత్సలకు అయ్యే ఖర్చును ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు భరిస్తుంది. ఈ రోజునుంచి వచ్చే నెల 16 వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసంగా పాటిస్తున్నాం. ప్రత్యేక థీమ్‌తో ఆరోగ్య పద్ధతులను పాటించేలా చూస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటల్‌గా రూపొందించేందుకు టాటా, గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రాజెక్ట్ సంజీవని చేపట్టాం. విశాఖలోని మెడ్ టెక్ జోన్ ద్వారా వైద్య పరికరాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఇవి ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి అవుతున్నాయి" అని సీఎం చంద్రబాబు అన్నారు.

## మహిళాభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం

మహిళలకు ఓవైపు సంక్షేమం అందిస్తూనే మరోవైపు వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇంట్లో ఎందరు పిల్లుంటే వారందరికీ తల్లికి వందనం ఇచ్చాం. దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. స్త్రీ శక్తి కింద మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాం. డ్వాక్రా, మెప్మా సంఘాలతో మహిళల ఆర్థిక స్థితిగతులు మార్చాం. డ్వాక్రా మహిళల పొదుపు రూ.20 వేల కోట్లపైనే ఉంది. డ్వాక్రా రుణాలు కట్టనివారు 2 పర్సంట్ మాత్రమే ఉన్నారంటే వారి ఆర్థిక క్రమశిక్షణ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. లక్షమంది మహిళలను లక్షాధికారులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

మొదటిసారిగా ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు ఇవ్వగా... ప్రధాని మోదీ మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

విశాఖవాసులది మంచి మనసు. హుద్‌హుద్ విపత్తు సమయంలో వారు చూపిన చొరవ, సేవను నేను మర్చిపోలేను. విశాఖ బెస్ట్ సిటీ అని నేను ఎక్కడికి వెళ్లినా చెబుతాను. దేశంలోనే మహిళలకు సురక్షిత ప్రాంతం విశాఖ. విశాఖకు త్వరలో గూగుల్ వస్తోంది. భవిష్యత్‌లో దేశంలోనే గొప్ప నగరంగా విశాఖను తయారు చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.









## మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రాష్ట్ర నిధులు

# పైసా కూడా ఖర్చుచేయని జగన్!

### 1. మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రాష్ట్ర నిధులనుండి పైసా కూడా ఖర్చు పెట్టని జగన్

- 5 ఏళ్ల జగన్ పాలనలో మెడికల్ కాలేజీల నిర్మాణాలకు కాంట్రాక్టు చెల్లించినది రూ.1451 కోట్లు
- ఈ రూ.1451 కోట్లలో కేంద్రం ఇచ్చిన నిధులు రూ. 975 కోట్లు.
- పీజీ మెడికల్ సీట్ల నిధులు మళ్లింపు రూ. 476 కోట్లు
- మొత్తం రూ. 1451 కోట్లు
- 17 మెడికల్ కాలేజీల నిర్మాణాలకు అవసరమయ్యే నిధుల మొత్తం రూ.8,480కోట్లు
- పీజీ మెడికల్ సీట్లకు అవసరమైన వసతుల నిర్మాణాలకు కేంద్రం ఇచ్చిన నిధులు రూ.700 కోట్లు దారిమళ్లింపు
- ఈ రూ.700 కోట్లు పీజీ మెడికల్ సీట్ల కొరకు ఖర్చు చేయలేదు. దీనివల్ల స్పెషలిస్టు డాక్టర్లకు అన్యాయం చేశారు.
- పై వాస్తవాల ప్రకారం రాష్ట్ర నిధులనుండి 17 మెడికల్ కాలేజీల నిర్మాణాలకు జగన్ ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదు.
- ఖర్చు చేసిన రూ.1451 మొత్తం కూడా కేంద్ర ప్రభుత్వ నిధులే. 17 కాలేజీలు నిర్మించానని జగన్ ప్రచారం పచ్చి అబద్ధం.
- 5 ఏళ్లలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రాష్ట్ర నిధుల నుండి ఒక్క పైసా కూడ ఎందుకు ఇవ్వలేదు? మెడికల్ కాలేజీలకు ఇస్తే సంక్షేమ పథకాలకు కోత పెట్టాల్సి వస్తుందనే కదా?
- 5 ఏళ్లలో మెడికల్ కాలేజీలకు ఒక్క పైసా కూడా ఖర్చు చేయని జగన్.. రాబోయే రెండేళ్లలో ఇంకా అవసరమైన రూ.7 వేల కోట్లు ఖర్చు చేయమని చంద్రబాబును ఎందుకు బదనాం చేస్తున్నారు? అభివృద్ధి.. సంక్షేమ పథకాల్ని దెబ్బతీయాలనే కుట్ర కాదా?
- కేంద్రం ఇచ్చిన పీజీ మెడికల్ సీట్ల నిధుల్ని డైవర్ట్‌చేసి పీజీ సీట్లు పోగొట్టి సూపర్ స్పెషాలిటీ వైద్య విద్యకు ద్రోహం చేసింది జగన్ కాదా?

### 2. ప్రభుత్వ మెడికల్ సీట్లను ప్రైవేటీకరించింది జగనే

- జగన్ సీఎం కాకముందు ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సెల్ఫ్ ఫైనాన్స్, ఎన్ఆర్ఐ కోటా లేదు..?
- మెడికల్ సీటు పొందిన విద్యార్థి.. చంద్రబాబు ప్రభుత్వంలో రూ.15వేలు ఫీజు చెల్లిస్తే సరిపోయేది.
- జగన్ జీఓ 107, 108, 133 విడుదల చేసి.. వీటి ద్వారా 35శాతం సెల్ఫ్ ఫైనాన్స్, 15శాతం ఎన్ఆర్ఐ కోటాగా రిజర్వు చేశారు.
- సెల్ఫ్ ఫైనాన్స్ ఎంబీబీఎస్ సీటుకు రూ.12లక్షలు, ఎన్ఆర్ఐ సీటుకు రూ.20 లక్షల ఫీజు నిర్ణయించారు.
- అంటే కన్వీనర్ కోటాలోవున్న సీట్లల్లో 50శాతం ఎంబీబీఎస్ సీట్లను ప్రైవేటీకరించింది జగనే.
- చంద్రబాబు కొత్తగా చేసిన ప్రయివేటీకరణ ఏమీ లేదు.

### 3. చంద్రబాబు, ఎన్టీఆర్ పాలనలో స్థాపించింది 28 మెడికల్ కాలేజీలు

- 1995-2004 మధ్య ఉమ్మడి రాష్ట్రంలో జిల్లాకొక మెడికల్ కాలేజీ చొప్పున 19 స్థాపించారు.
- 2014 -2019 మధ్య నవ్యాంధ్రలో 8 మెడికల్ కాలేజీలు స్థాపించారు.
- ఎన్‌టిఆర్, చంద్రబాబు పాలనలో 6 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు స్థాపించారు.
- నిమ్స్, స్విమ్స్, ఎయిమ్స్, బర్డ్, టాటా క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, అరవింద్ ఐ హాస్పటల్, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ లాంటి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ స్థాపించారు.
- మంగళగిరి ఎయిమ్స్‌ను రూ.1618 కోట్లతో నిర్మించారు. ఐదేళ్ల జగన్ పాలనలో ఎయిమ్స్‌కు వాటర్ పైప్‌లైన్ కూడా వేయలేదు.

- కేంద్ర ప్రభుత్వ నిధులతోనే 5 మెడికల్ కాలేజీలు ప్రారంభం.
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 50శాతం ఎంబీబీఎస్ సీట్లను ప్రైవేటీకరించిన జగన్.
- 28 మెడికల్ కాలేజీలు స్థాపించిన చంద్రన్న... ఎన్టీఆర్.
- నిమ్స్, స్విమ్స్, ఎయిమ్స్, బర్డ్, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ, జినోమ్ వ్యాలీ, మెడ్‌టెక్ సిటీ స్థాపించింది టీడీపీనే
- కేంద్ర సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ రిపోర్టు ప్రకారం 2021 కరోనాలో ఏపీలో లక్ష మరణాలు
- జె బ్రాండ్ మద్యంతో కిడ్నీ, లివర్‌లాంటి జబ్బులతో 35 లక్షలమంది ఆరోగ్యాలు గుల్ల
- హెల్దీ, వెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే చంద్రన్న సంకల్పం



- ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ ద్వారా లక్షలాదిమందికి ప్రాణదానం చేశారు.
- చంద్రబాబు పాలనలో 1150 పీహెచ్‌సీలను ఆధునీకరించారు.
- ట్రైబల్ ఏరియాల్లో 24 గంటలు పనిచేసే 153 పీహెచ్‌సీల ఏర్పాటుతోపాటు ఫీడర్ అంబులెన్స్‌లను ఏర్పాటు చేశారు.
- చంద్రబాబు స్థాపించిన జినోమ్ వ్యాలీలో కరోనా వ్యాక్సిన్ తయారైంది. విశాఖలో మెడిసిటీ స్థాపించడమైంది.
- రాష్ట్రంలోని మొత్తం 1.63 కోట్ల కుటుంబాల్లోని 5.02 కోట్లమందికి రూ.25లక్షల వరకూ హెల్త్ ఇన్సూరెన్స్ పథకం ప్రవేశపెట్టడమైంది.
- హెల్దీ, వెల్దీ, హ్యాపీ ఏపీ కోసం చంద్రబాబు ఈ ఏడాది బడ్జెట్‌లో 19 వేల కోట్లు కేటాయించారు- ఇది ఒక రికార్డు కేటాయింపు.
- చంద్రబాబు ఒక్క మెడికల్ కాలేజ్ కూడా స్థాపించలేదని జగన్ ముఠా చేసే ప్రచారం పచ్చి అబద్ధం.

### 4. అరకొర వసతులతోనే 5 కాలేజీలు ప్రారంభించిన జగన్

- 2023-24లో ప్రారంభించిన 5 మెడికల్ కాలేజీల పూర్తిస్థాయి సౌకర్యాల ఏర్పాటుకు అవసరమైన నిధులు రూ2,523కోట్లు.
- ఇందుకు జగన్ ఖర్చు చేసిన రూ631 కోట్లు కూడా కేంద్ర నిధులే. ఈ 5 కాలేజీలు పూర్తికావాలంటే కూటమి ప్రభుత్వం ఇంకా రూ1,935 కోట్లు ఖర్చు చేయాల్సివున్నది.
- అరకొర వసతులతో 5 కాలేజీలు ప్రారంభించి 17 కాలేజీలు స్థాపించానని జగన్ డబ్బాకొట్టుకోవడం ప్రజల్ని మోసం చేయడమే.

### 5. ప్రజల ఆరోగ్యాల్ని విధ్వంసం చేసిన జగన్

- పారాసిటమాల్, బ్లీచింగ్ పౌడర్‌తో కోవిడ్ కట్టడి చేయవచ్చునంటూ వైద్యసేవల్ని నిర్లక్ష్యం చేశారు.
- కోవిడ్‌లోనూ మద్యం షాపులు తెరచి నడిపాడు. ఇది కరోనా అతిగా ప్రబలడానికి దారితీసింది.
- కరోనాలో 50 వేలమందే చనిపోయారని జగన్ అబద్ధపు లెక్కలు చెప్పారు.
- కేంద్ర ప్రభుత్వ సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సీఆర్ఎస్) ప్రకారం 2021లో ఏపీలో కరోనావల్ల లక్షమంది చనిపోయారని ప్రకటించింది.
- జగన్ నిర్లక్ష్య పాలన వలన ఆక్సిజన్ సకాలంలో సరఫరా చేయనందున తిరుపతి రుయా హాస్పిటల్‌తోపాటు ఎందరో కరోనాకు బలయ్యారు.
- కమీషన్ల కోసం విషపూరిత మద్యం అమ్మకాలవల్ల 30 వేలమంది చనిపోయి వారి భార్యల మాంగళ్యాలు మంట కలిశాయి.
- అలాగే విషపూరిత మద్యం తాగిన వారిలో 35 లక్షలమంది కిడ్నీలు, లివర్ వగైరాలు పాడైపోయాయి.

### 6. నేషనల్ మెడికల్ కౌన్సిల్ రిపోర్ట్‌లో వెల్లడైన వైఫల్యాలు

- నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) 2022నాటికి ఉన్న గైడ్ లైన్స్ ప్రకారం మెడికల్ కాలేజీలు ప్రారంభించాలంటే మొదటి ఏడాది ఎంబిబిఎస్ తరగతి గదుల నిర్మాణాలులాంటివి ఉంటే అనుమతిచేవారు.
- ఈ 2022 గైడ్ లైన్స్ ప్రకారం 5 మెడికల్ కాలేజీల్లో నిర్మాణాలు 33 శాతమే పూర్తయినా కూడా ఎన్ఎంసీ 2023-24లో కాలేజీల ప్రారంభానికి అనుమతించింది.
- 2023లో ఎన్ఎంసీ గైడ్‌లైన్స్ మార్చారు. దాని ప్రకారం నిర్మాణాలన్నీ పూర్తి కావాలి. టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది అంతా నియమించాలి. ఈ నిబంధనలకు అనుగుణంగా లేదని 2024లో ఎన్ఎంసీ రిపోర్టు స్పష్టం చేసింది. అందువల్ల పులివెందల మెడికల్ కాలేజీతోపాటు, ఇతర కాలేజీలకు అనుమతి ఇవ్వలేదు.
- పాడేరు కాలేజీకి నిధులు పూర్తిగా కేంద్రం ఇస్తున్నందున్న కూటమి ప్రభుత్వ అండర్ టేకింగ్‌తో దానికి అనుమతించారు. దీనికి 150 సీట్లకు బదులుగా 50 సీట్లకే అనుమతించారు.
- జూన్ 2024లో ఎన్ఎంసీ ఇన్‌స్పెక్షన్ రిపోర్ట్ ప్రకారం పులివెందల కాలేజీకి హాస్పటల్ నిర్మాణం పూర్తికాలేదు. సిబ్బంది నియామకం కూడా 50 శాతంలోపే జరిగింది.

### 7. రెండేళ్లల్లో 1750 ఎంబిబిఎస్ సీట్లు పొందాలంటే పీపీపీ ఒక్కటే మార్గం

- 5 ఏళ్లపాలన 5 మెడికల్ కాలేజీలకు రాష్ట్ర బడ్జెట్ నుండి జగన్ ఒక్కపైసా కూడా ఖర్చు చేయలేదు. కేవలం కేంద్ర నిధులతోనే 5 కాలేజీలు ప్రారంభించారు. కనుక కాలేజ్ ప్రారంభానికి అనుమతించలేదు.
- మెడికల్ కాలేజీలకు రాష్ట్రనిధులు ఖర్చు చేస్తే సంక్షేమ పథకాలకు, జీతాలకు కోతలు పెట్టాల్సివస్తుందని జగన్ భావించారు.
- అందుకే 50 శాతం ఎం.బీ.బీ.ఎస్. సీట్లను జగన్ ప్రయివేటీకరించారు. (సెల్ఫ్ ఫైనాన్స్, ఎన్ఆర్ఐ విధానం పెట్టారు.)
- 17 మెడికల్ కాలేజీలకు ఇప్పటికే పెట్టిన ఖర్చు రూ.1451 కోట్లు పోగా.. ఇంకా 7 వేల కోట్లకు పైగా 2 ఏళ్లలో ఖర్చు చేస్తేనే 1750 ఎం.బీ.బీ.ఎస్. సీట్లు పొందడం సాధ్యం.
- ప్రభుత్వ నిధులతో కాలేజీలు నిర్మించాలంటే 10 ఏళ్లకు పైగా పడుతుంది.
- కర్నాటకలో 12 కాలేజీలు, ఉత్తరప్రదేశ్‌లో 12 కాలేజీలు పీపీపీ మోడల్లో నిర్మిస్తున్నారు. ఏపీలో 10 నిర్మిస్తారు.
- 33 లేదా 66 సం.రాల్లో ఈ కాలేజీలన్నీ తిరిగి ప్రభుత్వ పరమౌతాయి.
- జగన్ ప్రారంభించిన 5 కాలేజీల్లో అమలవుతున్న విధానమే పీపీపీ మోడల్లో నిర్మించే కాలేజీల్లో వుంటుంది.
- గంగవరం పోర్టును, కోఆపరేటివ్ మిల్క్ ఫ్యాక్టరీల్నీ ప్రయివేటీకరించింది జగన్ రెడ్డే.

### 8. నాడు జిల్లాకొక మెడికల్ కాలేజీ, రెవెన్యూ డివిజన్‌కొక ఇంజనీరింగ్ కాలేజ్ స్థాపించకుంటే?

- నేడు ప్రతి నలుగురు ఎన్నారైలలో ఒకరు తెలుగువారు వుండేవారుకాదు
- సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో 40శాతం మహిళలు వుండేవారు కాదు
- మన డాక్టర్లు, ఫార్మాసిస్టులు, నర్సులు ప్రపంచవ్యాప్తంగా పెద్ద సంపాదన పొందేవారుకాదు
- ఆరోజు చంద్రబాబు హైబ్రిడ్ విధానంలో ప్రభుత్వ, ప్రయివేట్ కాలేజీలు పెద్దసంఖ్యలో నిర్మించడంవల్లే నేడు డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది సంఖ్య పెరిగి ప్రజలకు వైద్య సేవలు పెరిగాయి.
- చైనా, వియత్నాం నేతలు పిడివాదానికి పోకుండా హైబ్రిడ్ విధానాలు అమలుపర్చారు. అందువల్ల ఈ దేశాలు విశేష ప్రగతి సాధించాయి
- క్యూబా, ఉత్తరకొరియా హైబ్రిడ్ విధానం అనుసరించలేదు. అందుకే అవి వెనకపడ్డాయి.
- రాజకీయ ప్రయోజనాల కోసం జగన్ ముఠా రాష్ట్ర ప్రగతిని అడ్డుకోవడం సరికాదు. అబద్ధపు ప్రచారాలు మంచిది కాదు.
- అబద్ధపు ప్రచారాలు నమ్మే అమాయకులు కాదు ఆంధ్రులు.
- ప్రగతిశీల విధానాలకు మద్దతుగా నిలుద్దాం-
- స్వర్ణాంధ్రప్రదేశ్-2047 సాధించుకుందాం

- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్



# జీఎస్టీ సంస్కరణలు మధ్యతరగతికి ఉపశమనం

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్




విశాఖపట్నం(చైతన్యరథం): దేశంలోని 140 కోట్లమందికి వర్తించే జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌నిర్ణయాలు ఈనెల 22నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విశాఖ పట్నంలోని మధురవాడలో జీఎస్టీ సంస్కర ణలపై నిర్వహించిన సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. "ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టీ ప్రయోజనాలు చేకూరా యి. నాలుగు శ్లాబ్‌లనుంచి రెండుశ్లాబ్ లకు తగ్గించాం. 12శాతంలో ఉండే వస్తు వులుదాదాపు 99శాతం 5శాతం శ్లాబ్ పరిధిలోకి తెచ్చాం. 28 శాతం శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులు 18శాతం శ్లాబ్ పరిధిలోకి తెచ్చాం. 2017 కు ముందు 17 రకాల పన్నులుండేవి. వాటిపై 8సెస్సులు కూడా ఉండేవి. ఉదా హరణ కు 2017కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేది. అన్నిం టినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను.. నాలుగు శ్లాబ్ల రూపంలో తీసుకొచ్చిందే జీఎస్టీ. 2017-18 ఆర్థిక సంవత్సరం లో జీఎస్టీ ద్వారా రూ.7.19లక్షల కోట్ల ఆదా యం వచ్చింది. 2024-25 ఆర్థిక సంవ త్సరంలో రూ.22.08 లక్షల కోట్ల ఆదా యం లభించింది.ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చాం. పాలు, పెరుగుసహా పలు నిత్యావసరా లను 5శాతం శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసు కున్నాం. కారు, ఫ్రిజ్, ఏసీని 28శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చాం. ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతం. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్కిన్లపై పన్నును సున్నా చేశాం. యూపీఏ ప్రభుత్వంలో 30శాతం ఉన్న వస్తువు లను ఇప్పుడు 5 శాతానికి తెచ్చాం. సరళతరమైన పన్ను విధానాన్ని తీసు కురాలేని వాళ్లు ఇప్పుడు విమర్శలు చేస్తారా? గతంలో 65 లక్షలమంది పన్ను చెల్లింపుదారులు ఉండేవాళ్లు. ఈ 8 ఏళ్లలో ఆ సంఖ్య 1.51 కోట్లకు చేరింది" అని నిర్మలా సీతారామన్ వివరించారు.

# ఫ్రాన్స్, నెదర్లాండ్స్ బృందాలతో సీఎం చంద్రబాబు భేటీ

## కీలక రంగాలలో ఆశాజనకమైన వృద్ధి అవకాశాలపై చర్చ




అమరావతి (చైతన్య రథం): ఏపీలోని కీలక రంగాలలో ఆశాజనకమైన వృద్ధి అవకాశాలపై కాన్సుల్ జనరల్ మిస్టర్ మార్క్ లామీ నేతృత్వంలోని ఫ్రాన్స్ ప్రతినిధి బృందంతో చర్చించినట్టు సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. బుధవారం ఫ్రాన్స్ ప్రతినిధి బృందంతో సమావేశమైన అనంతరం ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'ఆంధ్రప్రదేశ్‌లో ఏరోస్పేస్, రక్షణ, క్లీన్ పునరుత్పాదక ఇంధనం, ఓడరేవులు, సముద్ర లాజిస్టిక్స్, ఉన్నత విద్య, పరిశోధన, వ్యవసాయ-ఆహార ప్రాసెసింగ్, కోల్డ్ చైన్, లైఫ్ సైన్సెస్, మెడ్-టెక్, అలాగే స్టార్టప్‌లు, ఆవిష్కరణలతో సహా కీలక రంగాలలో ఆశాజనకమైన వృద్ధి అవకాశాల గురించి మేము చర్చించాము' అని చంద్రబాబు పేర్కొన్నారు.



నెదర్లాండ్స్ ప్రతినిధి బృందంతో మరో సమావేశం నిర్వహించిన చంద్రబాబు మరో ట్వీట్ చేస్తూ.. 'నెదర్లాండ్స్ నుండి రాయబారి మారిసా గెరార్డ్స్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని కలవడం ఆనందంగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో పోర్టులు, సముద్రయానం, స్వచ్ఛమైన శక్తి, అధునాతన సాంకేతికత, విద్య, స్టార్టప్‌లు, వాణిజ్యం మరియు వ్యవసాయం, పట్టణ స్థిరత్వం, నీటి నిర్వహణ, పర్యాటకవంటి రంగాలలో వృద్ధికి ఉన్న అవకాశాలను మేము చర్చించాము' అని పేర్కొన్నారు.

# ఆచరణలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్'

- ముఖ్యమంత్రివల్లే 15 నెలల్లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు
- క్వాంటమ్ వ్యాలీ, డాటా సిటీలతో మారనున్న ఏపీ రూపురేఖలు
- ఏఐ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ప్రత్యేక పాఠ్యాంశాలు
- పరిశ్రమల స్థాపనకు ప్రతిబంధకంగా ఉన్న నిబంధనల సవరణ
- ఆంధ్రప్రదేశ్ -యుకె బిజినెస్ ఫోరం రోడ్ షోలో మంత్రి లోకేష్




లండన్ (చైతన్య రథం): స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మాటల్లో కాదు, చేతల్లో చూపుతున్నాం. గత 15నెలల్లో రాష్ట్రానికి 10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగాం. విజనరీ లీడర్ చంద్రబాబు సమర్థ నాయకత్వంవల్లే ఇది సాధ్యమైందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ అన్నారు. నవంబర్ 14, 15తేదీల్లో విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పార్టనర్ షిప్ సమ్మిట్ -2025కు గ్లోబల్ పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలికేందుకు లండన్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరక్టర్స్, పాల్ మాల్ కన్వెన్షన్ వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం -యుకె బిజినెస్ ఫోరం నిర్వహించిన రోడ్ షోలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. కార్యక్రమానికి టెక్ మహీంద్ర యూరప్ బిజినెస్ హెడ్ హర్షుల్ అస్నానీ సంధానకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి సాధించడానికి మూడు ప్రధాన కారణాలు ఉన్నాయి. అందులో మొదటిది లీడర్ షిప్ ట్రాక్ రికార్డ్. మాకు సుస్థిరమైన నాయకత్వం ఉంది. మా ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరమే లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ఆయన అద్భుతంగా అభివృద్ధి చేశారు. ఇప్పుడు కొత్త రాష్ట్రాన్నీ అదేవిధంగా అభివృద్ధి చేస్తున్నారు.

ఇక -స్పీడ్ ఆఫ్ డూయింగ్‌కు ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రాజెక్టు ఆరునెలలు ఆలస్యమైతే మొత్తం బిజినెస్ ప్లాన్ దెబ్బతింటుంది. భారతదేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఆర్సెలర్ మిట్టల్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయబోతోంది. గత ఏడాది జూన్‌లో వారితో చర్చలు జరిపినపుడు, వారు మూడు ప్రత్యేక అభ్యర్థనలు చేయగా, కేవలం 12గంటల్లోనే పరిష్కరించాం. నవంబర్‌లో ఆర్సెలర్ స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. దేశంలో అతిపెద్ద డాటా సెంటర్ త్వరలో విశాఖపట్నానికి రాబోతోంది. టీసీఎస్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకే మేం ఎకరా 99 పైసలకే భూములిచ్చాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తున్నాం. అలాగే -మావద్ద ఉత్సాహవంతంగా పనిచేసే కొత్తతరం యువనాయకత్వం ఉంది. మొత్తం శాసనసభలో 50శాతం తొలిసారి గెలిచినవారు. మంత్రివర్గంలోని 25మందిలో 17మంది కొత్తవారే. వారందరికీ స్టార్టప్ మైండ్ సెట్ ఉంది. ఆంధ్రప్రదేశ్ ఒక స్టార్టప్ స్టేట్. మేమంతా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయలన్న తపన, పట్టుదలతో పనిచేస్తున్నాం. విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వాన గత 15నెలల్లో రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగాం. ఎంఓయులతో సరిపెట్టకుండా ప్రాజెక్టులను గ్రౌండింగ్ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. రాబోయే ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నది మా లక్ష్యం. ఇటువంటి సాహసోపేతమైన హామీని దేశంలో మేం మాత్రమే ఇచ్చాం. రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులను తెచ్చి, యువతకు ఉద్యోగాలు కల్పించడమే మా ప్రధాన ధ్యేయం అని వివరించారు.

"దక్షిణ ఆసియాలో తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రాబోతోంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీనిద్వారా అమరావతిలో అద్భుతమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు కాబోతోంది. విశాఖలో డాటా సిటీ నిర్మాణంవల్ల అక్కడ కేబుల్ ల్యాండ్ అవుతాయి. ముంబయికన్నా రెట్టింపు సామర్థ్యంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్స్ విశాఖకు రానున్నాయి. రాబోయే మూడేళ్లలో అవి పూర్తవుతాయి. ఇది ఆరంభం మాత్రమే. ఇంకా ఎన్నో ప్రతిష్టాత్మక సంస్థలతో చర్చలు జరుపుతున్నాం. క్వాంటమ్ వ్యాలీ, డాటా సిటీలతో దేశంలోనే ఏపీ ప్రత్యేక స్థానాన్ని సాధించబోతోంది. క్వాంటమ్ వ్యాలీ, డాటా సిటీలతో ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారబోతున్నాయి. ఐటి విప్లవం వల్ల భారతదేశం లబ్ధి పొందింది. ఇప్పుడు ఏఐ సాంకేతికత శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ఏఐ ద్వారా వచ్చే అవకాశాలను అందిపుచ్చుకునేందుకు మేం స్కిల్ అప్ గ్రేడేషన్‌కు ప్రాధాన్యత నిస్తున్నాం. కళాశాలలు, యూనివర్సిటీల్లో ఏఐ పాఠ్యాంశాలను ప్రవేశపెడుతున్నాం. రాబోయే రోజుల్లో ఏఐ గేమ్‌చేంజర్ కాబోతోంది. వివిధ పరిశ్రమలకు అవసరమైన వర్క్ ఫోర్స్‌ను సిద్ధం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున స్కిల్ ఇంటర్వెన్షన్‌ను అమలు చేస్తున్నాం. యువతలో నైపుణ్యాలను పెంపొందించి, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు అక్టోబర్‌లో నైపుణ్యం పోర్టల్‌ను ప్రారంభించబోతున్నాం" అని వివరించారు.

"విజన్ -2047 లక్ష్యంలో ప్రధానమైన 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకోవడానికి ప్రతిఏటా సగటున 15శాతం వృద్ధి రేటు సాధించాల్సి ఉంది. ఇందుకు అనుగుణంగా మేం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో 5వేల ఎకరాల్లో మేం స్పేస్ సిటీని నిర్మించబోతున్నాం. భారత్‌లో స్పేస్ ఎక్స్‌కు సమానమైన స్కైరూట్ అనే సంస్థకు 300 ఎకరాలు కేటాయించాం. భూమి ధరకు సంబంధించి ఆ సంస్థ విజ్ఞాపనను పరిశీలించి, కేబినెట్‌లో చర్చించి కేవలం వారంరోజుల్లో ఆ సంస్థకు భూకేటాయింపులు పూర్తిచేశాం. యుఎస్ అదనపు సుంకాల నేపథ్యంలో సవాళ్లను అవకాశాలుగా మలుచుకుని ముందుకు సాగుతాం. యుకె, రష్యా, యూరప్‌లలో కొత్త మార్కెట్లను వెదుక్కుంటాం. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే పెట్టుబడిదారులకు సహకరించేందుకు మేం వందరోజుల ప్రణాళికను అమలు చేస్తున్నాం. ఐదుగురు ప్రఖ్యాత పారిశ్రామికవేత్తలతో సలహామండలిని ఏర్పాటుచేశాం. పరిశ్రమల స్థాపనలో ప్రతిబంధకంగా ఉన్న కొన్ని నిబంధనలను సవరిస్తున్నాం. ఏపీలో కార్మిక సంస్కరణలు, ల్యాండ్ కన్వర్షన్, నాలా టాక్స్‌వంటివి సవరించాలని కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ సూచించగా, కేవలం 45రోజుల్లో ఆ సవరణలు పూర్తిచేశామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఈ రోడ్ షోలో యుకె డిప్యూటీ హై కమిషనర్ సుజిత్ ఘోష్, టెక్ మహీంద్రా యూరప్ విభాగం ప్రెసిడెంట్ హర్షుల్ అస్నానీ, ఐసిఐసిఐ బ్యాంకు యుకె విభాగం సిఇఓ రాఘవ్ సింఘాల్, ఏపీఈబిసి వైస్ చైర్మన్, ఎండి అభిషిక్త్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్లోబల్ ఫండ్, మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలు, సర్వీస్ ప్రొవైడర్ కంపెనీలకు చెందిన 150మంది సిఇఓలు, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు పాల్గొన్నారు.

# 'ఆపరేషన్ నేపాల్' సక్సెస్!

- మంత్రి లోకేష్ కృషితో రాష్ట్రానికి చేరిన తెలుగువారు
- మొత్తం 361మందిని సురక్షితంగా రాష్ట్రానికి చేర్చిన లోకేష్
- నేడు హైదరాబాద్‌కు చేరనున్న చివరి 86మంది సభ్యుల బృందం
- లోకేష్ కృషికి ధన్యవాదాలు తెలుపుతున్న తెలుగు ప్రజలు



అమరావతి (చైతన్య రథం): తెలుగువారికి ఎప్పుడు ఏ ఆపద వచ్చినా తాము అండగా నిలబడతామని మరోసారి నిరూపించారు విద్య, ఐటీ, ఆర్టీజీఎస్ మంత్రి నారా లోకేష్. గతంలో ఉత్తరాఖండ్ వరదల సమయంలో అక్కడ చిక్కుకున్న తెలుగువారిని నారా చంద్రబాబునాయుడు క్షేమంగా స్వరాష్ట్రానికి చేర్చారు. నేడు కూటమి ప్రభుత్వంలో నేపాల్‌లో చిక్కుకున్న చివరి తెలుగు వ్యక్తిని రాష్ట్రానికి చేర్చి విజయవంతంగా ఆపరేషన్ నేపాల్ రెస్క్యూను మంత్రి నారా లోకేష్ పూర్తిచేశారు. నేపాల్‌లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అక్కడ పలు ప్రాంతాల్లో బృందాలుగా ఏపీ యాత్రికులు చిక్కుకుపోయారు. వారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు ఈనెల 10, 11 తేదీల్లో రెండు రోజులపాటు సచివాలయంలోని రియల్ టైం గవర్నెన్స్‌లోని ప్రత్యేక వార్‌రూమ్ ద్వారా పరిస్థితులను ఎప్పటికప్పుడు మంత్రి నారా లోకేష్ సమీక్షించారు. ఇందుకోసం తన అనంతపురం పర్యటనను రద్దు చేసుకున్నారు. వార్ రూమ్‌నుంచి ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులు, కేంద్ర ప్రభుత్వం, నేపాల్ రాయబార కార్యాలయం, రాష్ట్రానికి చెందిన మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ నిరంతరం సమన్వయం చేశారు. ఫలితంగా నేపాల్‌లో చిక్కుకున్న చిట్టచివరి వ్యక్తి వరకూ రాష్ట్రానికి చేరుకున్నారు.

**నేపాల్ నుంచి ఏపీకి 361మంది..**

నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో చిక్కుకుపోయిన మొత్తం 361మంది ఏపీవాసులను రక్షించి ప్రత్యేక విమానాల ద్వారా వారందరినీ సురక్షితంగా మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి చేర్చారు. మంత్రి చొరవతో ఇప్పటికే 275మందిని రాష్ట్రానికి రప్పించి వారందరినీ వారి వారి గమ్యస్థానాలైన విశాఖపట్నం, కర్నూలు, నంద్యాల, తిరుపతికి చేర్చారు. నేడు మానససరోవర్ యాత్రకు వెళ్లి అక్కడ చిక్కుకుపోయిన చివరి 86మంది సభ్యుల బృందం కూడా ఖాట్మండూ విమానాశ్రయంనుంచి బయలుదేరారు. వీరంతా ఢిల్లీ మీదుగా హైదరాబాద్ చేరుకోనున్నారు. దీంతో మొత్తం 361మంది ఏపీ వాసులను రక్షించి వారివారి స్వస్థలాలకు చేర్చినట్లు అయింది. నేపాల్‌లో ఇక ఎవరూ ఏపీ వాసులు లేకపోవడంతో ఢిల్లీలోని ఏపీ భవన్‌లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్‌ను అధికారులు మూసివేస్తున్నారు.

**తెలుగువారి భద్రతే లోకేష్ అజెండా..**

నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు మంత్రి నారా లోకేష్ యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేశారు. హెల్ప్ లైన్ నెంబర్లు ఏర్పాటుచేసి అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ప్రతి రెండు గంటలకోసారి తెలుగువారి క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. వీడియో కాల్ ద్వారా బాధితులతో మాట్లాడి వారిలో ధైర్యం నింపారు. ఉంటున్న ప్రదేశం నుంచి ఎవరూ బయటకు రావొద్దని పదేపదే విజ్ఞప్తి చేశారు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా వెనక్కి తీసుకురావడమే ఏకైక అజెండాగా పనిచేశారు. వారిని క్షేమంగా ఇంటికి చేర్చే బాధ్యత ప్రభుత్వానిదంటూ భరోసా ఇచ్చారు. ప్రత్యేక విమానాల ద్వారా విశాఖ, తిరుపతి విమనాశ్రయాలకు చేరుకున్న రాష్ట్రవాసులను వారి స్వస్థలాలకు చేర్చే బాధ్యతను కూటమి ఎమ్మెల్యేలకు అప్పగించారు. దీంతో రాష్ట్రానికి చేరుకున్న తెలుగువారిని ఆయా విమానాశ్రయాలకు వెళ్లి కూటమి ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. వారికి కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటుచేశారు. వాహనాల ద్వారా వారిని స్వస్థలాలకు చేర్చారు. చివరి తెలుగు వ్యక్తిని రాష్ట్రానికి తీసుకువచ్చేంత వరకు కంట్రోల్ రూమ్ కొనసాగుతుందని హామీ ఇచ్చారు. హామీని నిలబెట్టుకుంటూ నేపాల్‌నుంచి మొత్తం 361 మంది ఏపీ వాసులను రక్షించి రాష్ట్రానికి చేర్చారు. తెలుగువారిని కాపాడేందుకు మంత్రి నారా లోకేష్ చేసిన కృషిపట్ల నేపాల్ నుంచి రాష్ట్రానికి తిరిగొచ్చిన ఏపీవాసులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# తుది రూపానికి బీసీ రక్షణ చట్టం



- రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత వెల్లడి
- సచివాలయంలో బీసీ మంత్రుల సమావేశం
- స్థానిక సంస్థల్లో 34శాతం రిజర్వేషన్ల కల్పనపైనా చర్చ
- సమావేశానికి హోంమంత్రి అనిత, న్యాయ మంత్రి ఫరూక్ హాజరు

అమరావతి(చైతన్యరథం): వెనుకబడిన తరగతుల ఆత్మాభిమానం నిలిపే విధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు త్వరలో బీసీ రక్షణ చట్టానికి తుదిరూపం తీసుకురానున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి ఎస్ సవిత వెల్లడించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్ల పునరుద్ధరణకు చర్యలుతీసుకుంటున్నట్లు వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత నేతృత్వంలో బీసీ మంత్రులు, హెూంమంత్రి సవిత, రాష్ట్ర న్యాయ మంత్రి ఎన్ఎండి ఫరూక్ బుధవారం కీలక సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి మంత్రి సవిత విలేకరులతో మాట్లాడారు. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీల అభ్యున్నతికి పాటుపడుతోందన్నారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు బీసీలను అన్ని రంగాల్లో ముందంజలో నిలపడానికి రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనంతగా 2025-26 బడ్జెట్‌లో రూ.47 వేల కోట్లకుపైగా కేటాయించారన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు బీసీ రక్షణ చట్టం రూపకల్పనకు నిర్ణయించామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 34శాతంమేర బీసీ రిజర్వేషన్ల అమలుకు చర్యలు తీసుకుంటున్నారు. బీసీలు ఆత్మగౌరవంతో జీవనం సాగించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం బీసీ మంత్రులు రెండు పర్యాయాలు సమావేశమయ్యామని, త్వరలో మరో సమావేశం నిర్వహించనున్నామని తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బీసీలు తీవ్ర ఇబ్బందులు పాలయ్యారన్నారు. తప్పుడు కేసులు పెట్టి టీడీపీలోని బీసీ నాయకులను అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారన్నారు. బీసీలు గౌరవ ప్రదమైన జీవనం సాగించడమే లక్ష్యంగా బీసీ రక్షణ చట్టం తెస్తున్నామన్నారు.

**సుదీర్ఘంగా సాగిన సమావేశం**

అంతకుముందు రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత ఆధ్వర్యంలో చేపట్టిన బీసీ మంత్రుల సమావేశం సుదీర్ఘంగా సాగింది. గత ఎన్నికల ముందు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీ మేరకు బీసీ రక్షణ చట్టం రూపకల్పన, స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనపై సమావేశంలో చర్చించారు. చట్టపరంగా, న్యాయపరంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా బీసీ రక్షణ చట్టం రూపకల్పన చేయాలని నిర్ణయించారు. సమావేశంలో బీసీ మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, వాసంశెట్టి సుభాష్ సహా హెూంమంత్రి అనిత, న్యాయ మంత్రి ఎన్ఎండి ఫరూక్, బీసీ సంక్షేమ శాఖాధికారులు పాల్గొన్నారు.

# తిరుపతి వెంకన్నపై రాజకీయాలా?

- వైసీపీ నేతలకు పుట్టగతులుండవ్
- భూమన చేసిన తప్పులకు
- వెంకన్న కాళ్లు పట్టుకుని క్షమాపణ కోరాలి
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



అమరావతి(చైతన్యరథం): పవిత్రమైన తిరుమల వెంకటేశ్వర స్వామిపై రాజకీయాలు మంచిది కాదని మంత్రిడోలా బాల వీరాంజనేయస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ విష్ణువు విగ్ర హానికి, శనేశ్వరస్వామి విగ్రహానికి తేడా తెలియని భూమన కరు ణాకర్‌రెడ్డి నాడు టీటీడీ ఛైర్మన్‌గా వ్యవహరించడం దౌర్భాగ్యం. వైసీపీ నేతలు కావాలనే తిరుమలపై నిత్యం విషం చిమ్ముతున్నారు. వెంకటేశ్వర స్వామిని నల్లరాయితో పోల్చిన భూమనకు కనీసం తిరుపతి నేలపై నడిచే అర్హత కూడా లేదు. భూమన కరుణాకర్ రెడ్డి చేసిన తప్పులకు వెంకన్న పాదాలు పట్టుకుని క్షమాపణలు కోరాలి. రాజకీయ స్వార్థంతో తప్పుడు ప్రచారాలు చేసి హిందువుల మనోభావాలు దెబ్బ తీయొద్దు. వైసీపీ హయాంలోనే టీటీడీ ప్రతిష్ట దిగజార్చారు. తిరుమలపై వైసీపీ నేతలు విష ప్రచారం ఆపాలని హితవుపలికారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామితో పెట్టుకుంటే వైసీపీకి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.

## రెరా ఛైర్మన్‌గా బాధ్యతలు
# స్వీకరించిన శివారెడ్డి



విజయవాడ (చైతన్య రథం): ఏపీ స్థిరాస్తి వ్యాపార ప్రాధికార సంస్థ (రెరా) ఛైర్మన్ ఎ శివారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని రెరా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శివారెడ్డితో జస్టిస్ గంగారం ప్రమాణం చేయించారు. రెరా సభ్యులుగా నియమితులైన మంత్రిరావు వెంకటరత్నం, దామచర్ల శ్రీనివాసరావు, మేరువ వెంకటేశ్వర్లు, జజ్జవరవు కులదీప్‌లతో ఛైర్మన్ శివారెడ్డి ప్రమాణం చేయించారు. ఛైర్మన్, రెరా సభ్యులను పలువురు సత్కరించారు. రెగ్యులేటరీ అథారిటీకి పూర్తి బోర్డు నియామకం జరిగిందని, భవన నిర్మాణ రంగానికి సంబంధించి కేవలం పర్యవేక్షణ ఒక్కటే కాకుండా ఈ రంగం అభివృద్ధికి పనిచేస్తామని శివారెడ్డి తెలిపారు. త్వరలో మొత్తం సభ్యులందరితో చర్చించి సమగ్ర కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు.

# బీసీలకు రక్షణ చట్టంతో న్యాయం

- కార్పొరేషన్ల రుణాలతో ఆర్థిక పురోగతి
- మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి(చైతన్యరథం): ఏపీ సచివాలయంలో బీసీ రక్షణ చట్టం రూపకల్పనపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. రాష్ట్రంలోని బీసీల రక్షణకు చట్టం చేస్తామని 2024 ఎన్నికల సమయంలో హామీ ఇచ్చాం. 2019-24 మధ్య కాలంలో రాష్ట్రంలో బీసీలపై దాడులు, దౌర్జన్యాలు, అణచివేత తీవ్రంగా జరిగింది. తోట చంద్రయ్య, అమర్నాథ్ గౌడ్ లాంటి అనేక మందిని అత్యంత ఘోరంగా హత్యలు చేశారు. వేలాది మందిపై తప్పుడు కేసులు, దాడులు, ఆస్తుల ధ్వంసం లాంటి అనేక ఘటనలు చోటు చేసుకున్నాయి. అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు లాంటి సీనియర్ నాయకులు సహా రాష్ట్రంలోని టీడీపీ బీసీ నేతలపై తప్పుడు కేసులు పెట్టి వేధించారు. బీసీలు దశాబ్దాలుగా అనుభవిస్తున్న 34 శాతం రిజర్వేషన్లను కుట్రపూరితంగా 24 శాతానికి కుదించారు. యువ గళం పాదయాత్రలో బీసీల రక్షణకు చట్టం చేస్తామని హామీ ఇచ్చాం. రిజర్వేషన్ల పునరుద్ధరణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. బీసీలకు రక్షణ కల్పించడంతో పాటుగా ఆర్థిక భరోసాకు తోడ్పాటు అందిస్తాం. 2019-24 మధ్య కార్పొరేషన్లు జగన్‌రెడ్డి ఉద్దేశపూర్వకంగా నాశనం చేశాడు. త్వరలోనే కార్పొరేషన్ల రుణాలను పునరుద్ధరించి బీసీలకు ఆర్థిక పురోగతి కల్పిస్తాం. బీసీలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి బాటలో నడిపిస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ నాయకత్వానికి అధిక ప్రాధాన్యం కల్పిస్తామని వెల్లడించారు.

చైతన్యరథం

# సంస్కరణల సాహసి.. మోదీ

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'సరైన సమయంలో సరైన నాయకుడు దొరకడం మా అదృష్టం. దేశాన్ని నరేంద్ర మోదీ స్పష్టత, దృఢ సంకల్పంతో నడిపిస్తున్నారు. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్.. ఆయన చేపట్టిన సాహసోపేతమైన సంస్కరణలలో ప్రతిబింబించే ప్రజలపట్ల, దేశ శ్రేయస్సుపట్ల ఆయన సంపూర్ణ నిబద్ధత లెక్కలేనన్ని జీవితాలను తాకింది. దేశవ్యాప్తంగా అర్థవంతమైన మార్పు తెచ్చింది. విక్షిత్ భారత్ -2047 కోసం తన రోడ్‌మ్యాప్‌తో ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ఎదగడానికి మనల్ని నడిపిస్తున్నారు. ఆయనకు మంచి ఆరోగ్యం, అపరిమిత శక్తి లభించాలని, భారత మాతృభూమికి మరిన్ని సంవత్సరాలు అంకితభావంతో సేవ చేయాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నా' అని పేర్కొన్నారు.

### మంత్రి లోకేష్ ప్రత్యేక పూజలు

ప్రధాని నరేంద్ర మోదీకి మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. బలమైన, స్వావలంబన కలిగిన, అభివృద్ధి చెందిన భారత్ కోసం మీ దార్శనికత ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తుంది. మన దేశాన్ని మరింత కీర్తివైపు నడిపించడానికి మీకు ఆరోగ్యం మరియు శక్తి ప్రసాదించాలని ఆశిస్తున్నా' అంటూ వినయపూర్వక శుభాకాంక్షలు ప్రకటించారు. ఈ సందర్భంగా లండన్‌లోని ఇస్కాన్ దేవాలయంలో మంత్రి లోకేష్.. ప్రధాని మోదీ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోదీకి దీర్ఘాయుష్షు ప్రసాదించాలని భగవంతుడిని కోరుకున్నారు. దేశానికి దిశానిర్దేశం చేసే దూరదృష్టి నాయకత్వం కోసం ఆశీర్వాదాలు కోరుకున్నానని, మోదీ మార్గదర్శకత్వంలో వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధిస్తామనే నమ్మకం తనకుందని ఈ సందర్భంగా లోకేష్ వ్యాఖ్యానించారు.



# నెల్లూరులో ఘోర రోడ్డు ప్రమాదం

- చిన్నారి సహా ఏడుగురు దుర్మరణం
- సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి..
- బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని ఆదేశం

సంగం (చైతన్య రథం): శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై కారును టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఏడుగురు మృతిచెందారు. రాంగ్ రూట్లో టిప్పర్ వేగంగా వచ్చి కారును ఢీకొట్టి కొద్దిదూరం లాక్కెళ్లింది. టిప్పర్ కిందకు కారు వెళ్లడంతో అందులోని మృతదేహాలు నుజ్జునుజ్జయ్యాయి. కారు నెల్లూరునుంచి కడపవైపు వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. నెల్లూరు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, మండిపల్లి రాంప్రసాదొడ్డి మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు.




### లోకేష్ ప్రగాఢ సానుభూతి

సంగం మండలం పెరమన జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు వ్యక్తులు మృతిచెందడం తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి నారా లోకేష్ విచారం వ్యక్తం చేశారు. నెల్లూరునుంచి కడపకు వెళ్తుండగా జరిగిన ప్రమాదంలో చిన్నారి సహా పలువురు దుర్మరణం పాలవడం బాధాకరమన్నారు.

క్షతగాత్రులకు అవసరమైన వైద్యం అందించాల్సిందిగా అధికారులను ఆదేశిస్తూ.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని, మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

# జగన్‌వన్నీ అబద్ధాలు..

- మెడికల్ కాలేజీలపై అసత్య ప్రచారాలు చేస్తున్నారు
- సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమితోనే రాష్ట్రాభివృద్ధి
- 15 నెలల్లోనే సూపర్ 6 సూపర్ హిట్
- త్వరలోనే విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీ
- ఒక్కసారి ఓటేస్తే.. వైసీపీ 20ఏళ్లు వెనక్కి తీసుకెళ్లింది
- ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ విసుర్లు



పల్నాడు (చైతన్య రథం): మెడికల్ కళాశాలల విషయంలో జగన్మోహన్‌రెడ్డి అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం లేదని, ప్రజలు, ప్రభుత్వంతోపాటు ఆర్థికంగా నిలదొక్కుకున్న వారి సహకారంతో మంచి కాలేజీల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో మంత్రి గొట్టిపాటి బుధవారం పర్యటించారు. ముందుగా శ్రీలీలావతి ఫౌండేషన్ సహకారంతో నిర్మించిన బస్‌స్టాప్‌ను ప్రారంభించారు. అనంతరం స్త్రీశక్తి విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. తరువాత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. సామూహిక సీమంతాల కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం బహిరంగ సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్‌ను ప్రారంభించి, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను, డ్వాక్రా మహిళలను మంత్రి అభినందించారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలోనే సూపర్ 6ను సూపర్ హిట్ చేసిందన్నారు. ఒక్క ఓటు అంటూ అధికారం చేపట్టిన జగన్మోహన్‌రెడ్డి అన్ని వ్యవస్థల్నీ సర్వ నాశనం చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

దేశంలో ఎక్కడాలేని విధంగా 63 లక్షల లబ్ధిదారులకు ఏటా రూ.33వేల కోట్లతో పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. సంక్షేమానికి కేరాఫ్ నేనే అంటూ గోబెల్స్ ప్రచారం చేసుకునే జగన్‌కు.. పేదలకు పింఛను వెయ్యి రూపాయిలు పెంచడానికి ఏడాది పట్టిందని ఎద్దేవా చేశారు. ఒకే ఒక్క సంతకంతో.. పేదల సంక్షేమ పెన్షన్లను రూ.2 వేలనుంచి రూ.3 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో భర్తలు చనిపోయిన లక్షమందికిపైగా బాధితులకు పెన్షన్ ఎగ్గొట్టి తీవ్ర అన్యాయం చేశారని మంత్రి గొట్టిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో ఇద్దరు పిల్లలకు తల్లికి వందనం ఇస్తానని చెప్పి ఒక్కరికే జగన్మోహన్ రెడ్డి సహాయం చేశాడన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 1.10 లక్షలమంది మహిళలకు వితంతు పింఛన్లను అందించామన్నారు. ఇంట్లో ఉన్న పాఠశాల విద్యార్థులందరికీ తల్లికి వందనం అందిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. అదేవిధంగా ఉచిత బస్, ఉచిత గ్యాస్‌తోపాటు ఉద్యోగాల కల్పన చేశామన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రైతులకూ రూ.20,000 ఆర్థిక సహాయం చేయడానికి సంబంధించి మొదటి విడత భరోసా నిధులను ఇప్పటికే అన్నదాత ఖాతాల్లో జమ చేశామని చెప్పారు.

టీడీపీ ప్రభుత్వ హయాంలో 70 శాతం పూర్తయిన పోలవరాన్ని జగన్మోహన్ రెడ్డి పూర్తి చేయలేదని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. దీనివల్ల వెయ్యి కోట్లకు పైగా నష్టం వచ్చిందన్నారు. పోలవరం ప్రాజెక్టుపై ఉన్న 960 మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టును పూర్తి చేయకపోగా ప్రజలపై 9సార్లు విద్యుత్ బిల్లుల భారం మోపారని ఆరోపించారు. జగన్ అనాలోచిత నిర్ణయాల వలన ఒకప్పుడు మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రంలోని ప్రజలు నేడు విద్యుత్ భారాన్ని మోస్తున్నారని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. రాజధాని విషయంలోనూ జగన్ తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపాయన్నారు. రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చినా... మూడు రాజధానులంటూ అసలు రాజధానే లేకుండా చేశాడని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కసారి ఓటు అంటూ అధికారం చేపట్టిన జగన్ రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లాడన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క కిలోమీటర్ రోడ్డు కూడా వేయలేదని, కనీసం గుంతల రోడ్లపై తట్టమట్టి కూడా వేయలేదని మంత్రి ఎద్దేవా చేశారు.

వ్యాపారాలు చేసి, పెట్టుబడులు పెట్టి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే వారిని రాష్ట్రంనుంచి వెళ్లగొట్టిన ఘనత జగన్‌కే దక్కుతుందని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎం చంద్రబాబు మరలా పెట్టుబడిదారులను పిలిపించి వారికి నమ్మకం కలిగించి రాష్ట్రంలో ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాలతోపాటు రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో రిలయన్స్ సహకారంతో సీబీజీ ప్లాంట్లు పెట్టిస్తున్నట్లు తెలిపారు. కనిగిరి, మార్కాపురం ప్రాంతాల్లో ఇప్పటికే సీబీజీ ప్లాంట్ల పనులు ప్రారంభమయ్యాయని స్పష్టం చేశారు. వ్యవసాయానికి పనికిరాని భూములను వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. సీబీజీ ప్లాంట్ల నిర్మాణంతో ఎకరాకు రైతుకు రూ.30 వేలు కౌలు లభిస్తుందని చెప్పారు. ప్రభుత్వ భూమికి అయితే రూ.15 వేలు ఇస్తారని వెల్లడించారు. సీబీజీ ప్లాంట్ల నిర్మాణంతో నిరుపయోగంగా ఉన్న భూములవల్ల రైతులకు ఆర్థిక భరోసాతోపాటు స్థానిక యువతకు ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి వివరించారు.

లోకేష్ పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మెగా డిఎస్సీ ద్వారా 16,300 మందికి టీచర్ ఉద్యోగాలు కల్పించామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. వీటితోపాటు మరో 6 వేల పోలీస్ ఉద్యోగాలను ఇప్పటికే భర్తీ చేసినట్లు చెప్పారు. మొత్తం మీద సుమారు 22,300 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని వివరించారు. అదేవిధంగా విద్యుత్ శాఖలో సిబ్బంది కొరత విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. విద్యుత్ శాఖలోనూ త్వరలోనే ఖాళీ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. సీఎం చంద్రబాబు, డీసీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి పార్టీలతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని మంత్రి తేల్చి చెప్పారు. ప్రజలు కూడా ఎవరు ఉంటే రాష్ట్రానికి లాభమో ఆలోచించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం అభివృద్ధిలో సాగాలంటే ఇంకోసారి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకూడదని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, శ్రీలీలావతి ఫౌండేషన్ లీలావతి, కూటమి నేతలు శైలజ, రాజకుమారి, మల్లికార్జున, శ్రీధర్, పలువురు పాల్గొన్నారు.

# 246 మందికి మెగా డీఎస్సీలో ఉద్యోగాలు

- బీసీ స్టడీ సర్కిల్ శిక్షణతో ఎంపిక
- ఉచిత కోచింగ్‌కు స్కోచ్ అవార్డు
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత




అమరావతి(చైతన్యరథం): బీసీ స్టడీ సర్కిళ్లలో శిక్షణ పొందిన 246 మంది మెగా డీఎస్సీలో ఎంపిక కావడం హర్షణీయమని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. కార్పొరేట్ సంస్థలకు ధీటుగా బీసీ స్టడీ సర్కిల్‌లో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఫలితం గా స్కోచ్ అవార్డు వచ్చిందని, ఈ నెల 20న అందుకుంటున్నామని వివరించారు. బుధవారం సచివాలయం పబ్లిసిటీ సెల్‌లో మీడియాతో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ చివరి అంకానికి చేరుకుంది.. ఎన్ని అడ్డంకులు ఎదురైనా మంత్రి నారా లోకేష్ వాటిని పరిష్కరించుకుంటూ విజయవంతంగా ప్రక్రియ పూర్తిచేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని బీసీ యువత పెద్ద సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలనే లక్ష్యంతో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానంలో ఉచిత శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మెగా డీఎస్సీకి 6,470 మందికి ఆఫ్ లైన్, ఆన్ లైన్ శిక్షణ ఇవ్వగా వారిలో 246 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు గా ఎంపిక కావడం గర్వకారణమన్నారు.

### ఉచిత శిక్షణతో బీసీ విద్యార్థులకు ఉద్యోగాలు

గత ప్రభుత్వం బీసీ స్టడీ సర్కిళ్లను పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం బీసీ యువతకు పట్టం కట్టిందన్నారు. సివిల్ సర్వీసెస్‌కు కూడా 83 బీసీ అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం ఉచిత శిక్షణ అందించిందని తెలిపారు. అలాగే గ్రూప్ 2, ఆర్ఆర్‌బీ, పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు కూడా శిక్షణ తరగతులు నిర్వహించిందని వివరించారు. 2014-19 మధ్య కాలంలో బీసీల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు పెద్దపీట వేశారని గుర్తుచేశారు. కూటమి ప్రభు త్వం అధికారం చేపట్టగానే బీసీ స్టడీ సర్కిళ్లకు పూర్వ వైభవం తీసుకువచ్చామని తెలిపారు. ఈ స్టడీ సర్కిల్ ద్వారా కోచింగ్ పొందిన వారిలో గ్రూప్ 2 మెయిన్స్ కు 12 మంది, ఆర్ఆర్‌బీ లెవల్ 1కు 10 మంది, ఎస్ఐ ప్రిలిమ్స్‌కు ఇద్దరు, మెయిన్స్‌కు ఒకరు అర్హత సాధించారని, ఆరుగురు అభ్యర్థులు పోలీసు కానిస్టే బుల్ ఉద్యోగాలు సాధించారని, ఆర్ఆర్‌బీ లోకో పైలెట్‌గా మరొక రు ఎంపికైనట్లు తెలిపారు. అదేవిధంగా బెల్, గేట్‌లో ఒక్కొక్కరు అర్హత సాధించారని, ఎస్ఐ ప్రిలిమ్స్ ఎగ్జామ్‌లో మరో అభ్యర్థి విజ యం సాధించడం జరిగిందని, ఇలా సివిల్ సర్వీసెస్ ఉచిత కోచిం గ్‌ను బీసీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా బీసీ వసతిగృహాలు, బీసీ గురుకులాల భవనాల రెనో వేషన్ పనులు వేగంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నాణ్యమైన బియ్యంతో కూడిన మెనూ అందిస్తున్నామని తెలిపారు. నాణ్యమైన భోజనంతో పాటు నాణ్యమైన విద్యను అందించే విద్యాలయాలుగా వాటిని తీర్చిదిద్దుతున్నామన్నారు. రాష్ట్రంలోని 11 మెడికల్ కాలేజీ లను పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేయనున్నామన్నారు. గత ప్రభు త్వం జీవో 107 ప్రకారం కన్వీనర్ కోటా 42 శాతంగా ఉంటే కూటమి ప్రభుత్వం కన్వీనర్ కోటాను 50 శాతానికి పెంచడం జరిగిందన్నారు. యూనివర్సల్ హెల్త్ పాలసీని అమలు చేస్తామ న్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## ఖేలో ఫుట్‌బాల్‌తో ఏపీటీడీసీ ఒప్పందం

- క్రీడలతో ఏపీ పర్యాటకానికి ప్రచారం
- రాష్ట్ర సంస్కృతి చాటేందుకు ఇదో మైలురాయి
- టైగర్ ఐకేఎఫ్ స్కాట్ ఆన్ వీల్స్‌కు శ్రీకారం
- 45 రోజుల పాటు సాగనున్న రోడ్ షో
- ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట
- ఫుట్‌బాల్‌లో ఏపీని తీర్చిదిద్దుతాం: ఐకేఎఫ్



విజయవాడ(చైతన్యరథం): క్రీడలతో రాష్ట్ర సంస్కృతిని ప్రపం చానికి చాటి చెప్పేందుకు ఇండియా ఖేలో ఫుట్‌బాల్‌తో ఏపీ పర్యా టక శాఖ భాగస్వామ్యం కుదుర్చుకుందని, ఇదొక మైలురాయిగా ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట పేర్కొన్నారు. రాష్ట్రంలో క్షేత్రస్థాయి యువ ప్రతిభను వెలికితీయడం, సాధికారత కల్పించేందుకు ఏపీ పర్యాటక శాఖ, ఇండియా ఖేలో ఫుట్‌బాల్‌తో కలిసి "టైగర్ ఐకేఎఫ్ స్కాట్ ఆన్ వీల్స్" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించుచున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట పర్యవేక్షణలో 45 రోజుల పాటు ఫుట్‌బాల్ రోడ్ షో జరుగనుందని తెలిపారు. విశాఖపట్నం, రాజమండ్రి, సత్తెనపల్లి, విజయవాడ, కర్నూలు, అనంతపురం, తిరుపతి వంటి ఏడు ప్రధాన నగరాలకు చేరుకోనున్న రోడ్ షోలో పదికి పైగా చిన్న పట్టణాల్లో ఫుట్‌బాల్ ట్రయల్స్, క్లినిక్స్, పేరెంట్ వర్క్‌షాప్‌లు, బాలికలకు సాధికారత కల్పించే సెషన్స్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతానికి పర్యాటక శాఖ సహకారం అందిస్తుందని, తద్వారా పర్యాటక రంగానికి ప్రచారం కూడా లభిస్తుందని తాము భావిస్తున్నామన్నారు. పర్యాటకం అంటే కేవలం ప్రదేశాలు చూడటమే కాదు..ప్రజల కథలను..వారి సంస్కృతిని గొప్పగా చాటి చెప్పడమన్నారు. 'స్కాట్ ఆన్ వీల్స్'కు మద్దతు ఇవ్వడం ద్వారా తాము ఫుట్‌బాల్‌తో పాటు యువ సాధికారతను, ఆత్మగౌరవాన్ని ఏపీ నలుమూలలకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. 'ఫుట్‌బాల్ ద్వారా ఆంధ్రాను కనుగొ నండి' అనే నినాదంతో రాష్ట్రానికి ఉన్న పర్యాటక అవకాశాలకు, సంస్కృతికి, యువశక్తికి కేంద్రంగా నిలుపుదాం అని పిలుపు నిచ్చారు.

### టైటిల్ పార్టనర్‌గా ఉండటం గర్వకారణం

టైగర్ క్యాపిటల్ వ్యవస్థాపకుడు, ఎండీ, సీఈఓ గౌరవ్ గుప్తా మాట్లాడుతూ స్కాట్ ఆన్ వీల్స్‌కు టైటిల్ పార్టనర్‌గా ఉండటం తమకు గర్వకారణం అన్నారు. ఒక ఎన్‌బీఎఫ్‌సీగా ఆర్థిక స్వేచ్ఛతో కమ్యూనిటీలకు సాధికారత కల్పించడమే తమ లక్ష్యమని తెలిపా రు. ఈ కార్యక్రమం ద్వారా తమ 27 బ్రాంచ్‌ల వాలంటీర్లు తల్లి దండ్రులు, క్రీడాకారులతో నేరుగా కలిసి వారికి ఆర్థిక అక్షరాస్యతను, యువతకు అప్రెంటిస్ షిప్‌లను, కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నారని పేర్కొన్నారు. ఇది కేవలం రుణా లు ఇవ్వడం కాదు, కుటుంబాలకు కలలు కనే స్వేచ్ఛను ఇవ్వడం కూడా అని వెల్లడించారు.

### ఫుట్‌బాల్‌లో తీర్చిదిద్దుతాం

ఐకేఎఫ్ వ్యవస్థాపకుడు ఫణి భూషణ్ మాట్లాడుతూ ఫుట్‌బాల్ భారతదేశంలోని ప్రతి ఇంటికీ చెందాలని తాము నమ్ముతామన్నా రు. స్కాట్ ఆన్ వీల్స్‌ను ఏపీకి తీసుకురావడం ద్వారా ఫుట్‌బాల్ అవకాశాలు కొన్ని రాష్ట్రాలకే పరిమితం కాదని మేము నిరూపి స్తున్నామన్నారు. ఇది క్రీడాకారులను గుర్తించడం, అమ్మాయిలకు సాధికారత కల్పించడం, తల్లి దండ్రులను భాగస్వాములను చేయడం, అన్నింటికీ మించి ఏపీని ఫుట్‌బాల్ ఆడే రాష్ట్రంగా తీర్చిదిద్ద డంలో భాగమన్నారు. ఈ ప్రయాణంలో తమతో కలిసినందుకు టైగర్ క్యాపిటల్, ఏపీ పర్యాటకశాఖకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఎటువంటి లాభాపేక్ష లేని ఇండియా ఖేలో ఫుట్‌బాల్ నిర్వహించే కార్యక్రమం ద్వారా 1,000కి పైగా క్రీడా కారులకు వృత్తిపరమైన అవకాశాలు లభించేందుకు అవకాశముంది. అంతేకాక 2,000కు పైగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించే సెషన్లు నిర్వహించ నున్నారు. 300కు పైగా బాలికలకు ఆరో గ్యం, పోషకాహారం, క్రీడలపై వర్క్‌షాప్‌ల ద్వారా సాధికారత కల్పించనున్నారు. ఇప్పటికే ఈసంస్థ కెరీర్ 360 కార్యక్రమం ద్వారా యువ ప్రతిభను గుర్తించి వారికి భద్రతతో కూడిన భవిష్యత్‌ను అందించింది. త్వరలోనే అన్ని నగరాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు ఐకేఎఫ్ వెబ్‌సైట్‌లో అందుబాటులోకి రానున్నాయి. అదేవిధంగా టూరిజం సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో సంబంధిత వివరాలు అందుబాటులో ఉండనున్నాయి. 11 నుంచి 17 సంవ త్సరాలు గల క్రీడాకారులు ఈ ఈవెంట్‌లో పాల్గొనేందుకు అవకా శముంది.

## సీఎస్‌ను కలిసిన ఎన్‌హెచ్ఆర్‌సీ సభ్యురాలు

**పోలవరం నిర్వాసితుల సమస్యలపై సమీక్ష**



విజయవాడ(చైతన్యరథం): జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు సయాని విజయభారతి బుధవారం సీఎస్ కె.విజయానంద్‌ను విజయవాడలోని సీఎస్ క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా పోలవరం నిర్వాసితుల సమస్యలతో పాటు గుండ్లకమ్మ ప్రాజెక్టు తదితర అంశాలపై సీఎస్‌తో సమీక్షించారు. పోలవరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేపట్టిన చర్యలు.. భవిష్యత్తులో వారి కోసం తీసుకునే చర్యలు తదితర అంశాలపై ఒక రోడ్ మ్యాప్ తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని, ఇదే విషయాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు కూడా అందించాలని సీఎస్ సంబంధిత అధికారుల ను ఆదేశించారు. ఈ సమావేశంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ డిప్యూటీ రిజిస్ట్రార్ (న్యాయ విభాగం) ఇంద్రజిత్ కుమా ర్, నీటి పారుదల శాఖ ప్రభుత్వ సలహాదారు వెంకటేశ్వర రావు, పోలవరం ప్రాజెక్ట్ పరిపాలన అధికారి అభిషేక్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.స్మరణ్‌రాజ్, నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంపై మంత్రి మండిపల్లి ఆరా

- మృతుల కుటుంబాలకు సానుభూతి
- క్షతగాత్రులకు అత్యవసర వైద్యానికి ఆదేశం

అమరావతి(చైతన్యరథం): నెల్లూరు జిల్లా సంగం మండలం పెరమన వద్ద ఘోర రోడ్డు ప్రమాదంపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరాతీశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందిం చాలని ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాలపై భద్రతా చర్య లు చేపట్టాలని రవాణా అధికారులకు సూచనలు చేశారు. నిర్ల క్ష్యంగా ఉంటే సహించమని హెచ్చరించారు. సహాయక చర్యలు చేపట్టాలని ఫోన్‌లో అధికారులకు సూచించారు. రహదారులపై నియమాల అమలు తప్పనిసరి చేయాలని దిశానిర్దేశం చేశారు. జాతీయ రహదారిపై టిప్పర్-లారీ ఢీకొని పలువురు మరణించిన ఘటన తీవ్రంగా కలచివేసిందని ఆవేదన చెందారు.

## 24 నుంచి పాఠశాలలకు దసరా సెలవులు

అమరావతి(చైతన్యరథం): ఏపీ ప్రభుత్వం పాఠశాలలకు దసరా సెలవులపై అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ఈ నెల 24 నుంచి వచ్చే నెల అక్టోబర్ 2 వరకు దసరా సెలవులను ప్రకటించింది. మొత్తం 9 రోజుల పాటు స్కూల్ విద్యార్థులకు దసరా సెలవులు ఇచ్చారు. అటు తెలంగాణలోనూ ఈ నెల 21 నుంచి అక్టోబరు 3 వరకు దసరా సెలవులు ప్రకటించారు. అధికారికంగా మొత్తం 13 రోజుల పాటు పండగ సెలవులిచ్చారు. వచ్చే నెల 4న పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్నాయి.

# బందరు బఫూన్ పేర్నికి బుద్ధి చెబుతాం

- ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచనే లేదు
- సంక్షేమం, అభివృద్ధి చూడలేక కుట్రలు
- పేదల బియ్యం బొక్కేసినోడూ నీతులు
- అబద్ధాలతో ప్రజలను మభ్యపెడుతున్నాడు
- జగన్, నానికి భాస్కర్ అవార్డు ఇవ్వాల్సిందే
- దిగజారుడు రాజకీయాలకు కేరాఫ్ వైసీపీ
- విద్వేషాలు సృష్టిస్తామంటే చూస్తూ ఊరుకోం
- ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్

మంగళగిరి(చైతన్యరథం): తప్పుడు ప్రచారాలు చేయడం, ప్రజలను తప్పుదోవ పట్టించడమే వైసీపీ రాజకీయ అజెండా అని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ వైసీపీ సిద్ధాంతమే అబద్ధాలు, అభూత కల్పనలు, విష ప్రచారం అని మరోసారి నిరూపించారు.

ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను కోర్టులు తప్పుబ డితే జడ్జీలను కూడా దూషించారు. సోషల్ మీడియా వేదికగా వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. సొంత బాబాయిని చంపేసి.. నారాసుర రక్త చరిత్ర అంటూ విష ప్రచారం చేశారు. హత్యను బట్టబయలు చేశారన్న కక్షతో సొంత చెల్లెళ్లపైనా తప్పుడు ప్రచారం చేశారు. వారిపై బూతులతో దాడులు చేయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమం, అభివృద్ధితో జగన్ పాలనలో దగాపడిన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక సాక్షి పత్రికను, సోషల్ మీడి యాను అడ్డగోలుగా వాడుతూ వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డి విధ్వంసం నుంచి బయట పడి.. అమరావతి, పోలవరం పనులు ప్రారంభమయ్యాయి. రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకెళుతుంటే విషప్రచారంతో ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు.

### తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మేస్థితిలో లేరు

పాస్టర్ ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో మరణిస్తే.. దాన్ని మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నించారు. తిరుమల గోశాలలో ఆవులు చనిపోతున్నాయంటూ విషం చిమ్మాలని ప్రయత్నించారు. అంతకు ముందు పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిపోతున్నాయంటూ ఎక్కడో బీహార్, యూపీలోని వీడియోలతో ఫేక్ ప్రచారం చేశారు. గతేడాది విజయవాడ వరదల సమయంలో రూ.23 లక్షలు ఖర్చుచేసు.. రూ.23 కోట్లు అంటూ ప్రచారం చేశారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను రద్దు చేసి నోటికాడ కూడును దూరం చేసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. కూటమి అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు తెరిచి ఆకలి తీరుస్తుంటే వాటిపైనా తప్పుడు ప్రచారానికి శ్రీకారం చుట్టారని ధ్వజమెత్తారు. మామిడి, పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు లేవంటూ రాద్ధాం తం చేస్తున్నాడు. యూరియాపై అనవసర రాద్ధాంతం చేయాలని ప్రయత్నించి బొక్కబోర్లా పడ్డాడు. రాష్ట్రంలో రైతాంగానికి అవస రమైన స్థాయిలో యూరియా అందుబాటులో ఉన్నప్పటికీ.. తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

### అభివృద్ధిని చూసి ఓర్వలేని సైకోలు

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. పెన్షన్లు, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత బస్సు, మత్స్యకార నేస్తం, చేనేతలకు విద్యుత్ సబ్సిడీలతో పేదలకు అండగా నిలుస్తున్నాం. కూటమి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి మంత్రంతో రాష్ట్రంలోని ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. కూటమి పాలనలో జరుగుతున్న మంచిని చూసి సంతోషంగా లేని ఒకే ఒక వ్యక్తి జగన్‌రెడ్డి. రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నేతలు సైకోల్లా మారుతున్నారు. ఒకడు రప్పా రప్పా అంటాడు.. ఒకడేమో నరుకుతామంటున్నాడు. చీకట్లో కన్ను కొడితే లేపేయాలని అనడం వారి అరాచకానికి నిదర్శనం. ఇలాంటి వారికి ప్రజాస్వామ్యంలో ఉండే అర్హత కూడా



లేదు. అబద్ధానికి పుట్టిన బిడ్డ జగన్‌రెడ్డి అయితే.. ఆ తానులో ముక్క పేర్ని నాని. గతంలో జెడ్పీ చైర్మన్‌ను అడ్డం పెట్టుకుని గుడివాడలో రాజకీయ అలజడి సృష్టించాలనుకున్నారు. వైసీపీ నేతల సమావేశంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి గురించి అడ్డగోలుగా మాట్లాడించారు. వారిపై కూటమి నేతలు తిరగబడి క్షమాపణలు చెప్పిస్తే కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్రలు చేస్తున్నాడు. తప్పు చేసిన వ్యక్తిని క్షమాపణలు చెప్పమంటే.. కులం పేరుతో కుంపట్లు రాజేయాలనుకున్న పేర్ని నానిని, జగన్‌రెడ్డిని ప్రజలు క్షమించరని హితవుపలికారు.

### బందరు బఫూన్ పేర్ని నాని

ప్రజల్ని తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్న బందరు బఫూన్ కు ప్రజలు బుద్ధి చెప్పడం తథ్యం. జగన్‌రెడ్డి, పేర్ని నాని యాక్టింగ్ స్కిల్స్‌కు భాస్కర్ అవార్డు ఇవ్వాల్సిందే. రాజకీయ విమర్శలు చేసు కోవడంలో తప్పు లేదు.. అబద్ధాలు, అభూత కల్పనలతో కులాల మధ్య కుంపట్లు పెట్టాలనుకుంటే పుట్టగతులు లేకుండా పోతాయి. మచిలీపట్నంలోని వెంకటేశ్వర స్వామికి విజయవాడలో ఉన్న భూములను ఉత్సవ్ కోసం వినియోగించుకునేందుకు అనుమతి కోరితే దానిపైనా రాద్ధాంతం చేస్తున్నారు. 2007లో మచిలీపట్నం లోని రంగనాయకస్వామి ఆలయానికి ధూపదీప నైవేద్యాలకు ఉపయోగకరంగా ఉన్న 5.30 ఎకాలను అవసరం లేకపోయినా.. వేలం వేయించి, తన బినామీలతో తక్కువ ధరకు కొనుగోలు చేయించడం వాస్తవం కాదా? వేలంలో పాల్గొనేందుకు ముందుకొచ్చిన వారిని బెదిరించి తక్కువ ధరకు కాజేశాడు.వాటిని తన భార్య పేరుతో, మామ పేరుతో 2023న రిజిస్ట్రేషన్ చేయించుకో వడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. దేవాలయ భూములను అడ్డగోలుగా దోచుకుని.. ఇప్పుడు శ్రీరంగ నీతులు చెబుతున్నాడు. తప్పుడు ప్రచారం చేసేవారికి ప్రజలే సమాధానం చెబుతారని హితవుపలికారు.

### బియ్యాన్ని బొక్కేసిన దుర్మార్గుడు

వైసీపీ నేతల తప్పుడు ఆరోపణలను క్షమించేది లేదు. పేదలకు చెందాల్సిన 8000 బస్తాల బియ్యాన్ని బొక్కేసి డబ్బులు కట్టేస్తానం టే దొంగతనం కాకుండా పోతుందా? పేదల బియ్యాన్ని అడ్డగో లుగా దోచేసిన దుర్మార్గుడు పేర్ని నాని. దొంగ పట్టాలతో పేదల ను రోడ్డున పడేశాడు. ప్రజల ఆస్తుల్ని అడ్డగోలుగా దోచేసి నీతు లు చెబుతామంటే ప్రజలు హర్షించరు. ఇప్పటికే ఫ్యాన్ తుప్పు పట్టేసింది. దాన్ని తుక్కు తుక్కు చేయడం తథ్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీల అభివృద్ధి చేస్తుంటే.. ప్రైవేటు పరం చేస్తున్నామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పేద పిల్లలకు వైద్య విద్యను చేరువ చేస్తుంటే విమర్శలా? రోడ్లపై నిలబడి ఆరోపణలు చేయడం కాదు.. వైసీపీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి రావాలి. అమరావతి, పోలవరం, మెడికల్ కాలేజీలు ఇలా మీరు చేసే ప్రతి ఆరోపణ పైనా అసెంబ్లీలో చర్చిద్దాం. పొరుగు రాష్ట్రాలు, పొరుగు దేశాల్లో కూర్చుని తెలుగు వారిపై తప్పుడు ప్రచారం చేస్తాం. ప్రజల మధ్య కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషాలు సృష్టిస్తామంటే చూస్తూ ఊరుకోం. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసే పేర్ని నాని లాంటి వారికి బుద్ధి చెబుతా మని హెచ్చరించారు.

# సూర్యలంక బీచ్ ఫెస్టివల్‌కు ఏర్పాట్లు

## 26 నుంచి 28 వరకు నిర్వహించాలి - అధికారులకు మంత్రుల బృందం ఆదేశం




అమరావతి(చైతన్యరథం): బాపట్ల జిల్లాలోని ఆహ్లాదకరమైన సూర్యలంక బీచ్‌లో ఈ నెల 26 నుంచి 28 వరకు మూడు రోజులపాటు బీచ్ ఫెస్టివల్‌ను అద్భుతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని మంత్రుల బృంధం అధికారులను ఆదేశించింది. బుధవారం సచివాలయంలో మంత్రులు కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్‌తో కూడిన మంత్రుల బృందం సూర్యలంక బీచ్ ఫెస్టివ ల్ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమా వేశమై ఆదేశాలు జారీచేశారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడు కల అనుసంధానంగా నిర్వహించబడుతున్న నేపథ్యంలో ఈ వేడు కలను ఎంతో విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ ఫెస్టివల్ నిర్వహణ ద్వారా సూర్యలంక బీచ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా మంచి గుర్తింపు వచ్చేలా పటిష్టమైన ఏర్పా ట్లను చేయాలని ఆదేశించారు. క్రీడలు, క్రీడా సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. సాహస క్రీడలు, ఎగ్జిబిషన్, లేజర్ షో, సాంస్కృతిక కార్యకలాపాలు నిర్వహణకు తగు ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సాంప్రదాయ ఆధునిక సాంస్కృతిక కార్యక్రమాలు, బీచ్ క్రీడలు, సంగీతం, నృత్య ప్రదర్శనలు, స్థానిక వంటకాలతో ప్రత్యేక ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిం చడం జరుగుతుందని, అందుకు తగ్గట్టుగా పటిష్టంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఏపీతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో సందర్శకులు ఈ బీచ్ ఫెస్టివల్‌కు హాజరయ్యే అవకాశం ఉన్నందున శాంతి భద్రతల విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సి ఉందన్నారు. ఈ నెల 27న ముఖ్యమంత్రి చంద్రబాబు సూర్యలంక బీచ్‌ను సందర్శించి రూ.97 కోట్ల విలు వైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని, అందుకు తగ్గట్టుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఈ బీచ్ ఫెస్టివల్‌కు విస్తృత ప్రచారన్ని కల్పించే విధంగా బాపట్ల జిల్లా కేంద్రంతో పాటు హైద రాబాదులో కూడా అవుట్ డోర్ పబ్లిసిటీ కోసం విస్తృత ఏర్పాట్లు చేయాలని, సోషల్ మీడియాను కూడా విస్తృతంగా వినియోగిం చుకోవాలని ఆదేశించారు. బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ మూడు రోజుల ఈ బీచ్ ఫెస్టివల్ కార్యక్రమాలను పవర్ పాయిం ట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రుల బృందానికి వివరించారు. అభివృద్ధి పనులతో పాటు అన్ని ఏర్పాట్లు పూర్తయిన తర్వాత సూర్యలంక జాతీయ, అంతర్జా తీయ పర్యాటక పటంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదిస్తుందనే ఆశా భావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పర్యాటక, సాంస్కృతిక శాఖలతో పాటు సంబంధిత అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు యూరియా అందాలి

## మంత్రి కొలుసు పార్థసారథి

అమరావతి(చైతన్యరథం): బాపట్ల జిల్లాలో పంటలు పం డిస్తున్న ప్రతి రైతుకు యూరియా అందాలని మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. బుధవా రం రాత్రి సచివాలయంలోని రెండో బ్లాక్ కాన్ఫరెన్స్ హాలులో బాపట్ల జిల్లాలో రైతులకు యూరి యా పంపిణీకి సంబంధించి బాపట్ల జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు జిల్లా మండలాల వారీగా యూరియా పంపిణీ కి సంబంధించి మంత్రులకు వివరించారు. రైతుల ఆధార్ అను సంధానంతో జిల్లాలో రైతులకు అవసరమైన యూరియా పంపిణీకి చేస్తున్నామని మంత్రులకు వివరించారు. మంత్రులు మాట్లాడుతూ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో సమానంగా యూరియాను పంపిణీ చేయాలని, పంట పెట్టి ప్రతి రైతుకు యూరియా పంపిణీ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, బాపట్ల, చీరాల, పర్చూరు ఎమ్మెల్యేలు నరేంద్ర వర్మ రాజు, కొండయ్య, సాంబశివ రావు, బాపట్ల జిల్లా వ్యవసాయ శాఖ ఏడీ అన్నపూర్ణ, మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.





## అసెంబ్లీకి ముఖం చాటేయడం మంచిది కాదు:

**- వైసీపీకి అయ్యన్న హితవు**

అమరావతి (చైతన్య రథం): ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈనెల 18నుంచి ప్రారంభం కానున్నాయి. భద్రతా చర్యలపై..సీఎస్, డీజీపీ, ఉన్నతాధికారులతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమావేశమయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో సభ్యులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లుచేయాలని సూచించారు. ప్రశ్నోత్తరాల్లో సభ్యులకు సమాధానాలు సకాలంలో చేరాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్పీకర్ మీడియాతో మాట్లాడారు. "ఎమ్మెల్యేలంతా అసెంబ్లీకి రావాలనికోరుతున్నా.తమ ప్రాంత సమస్యల పరిష్కారానికి ఇదో అవకాశం. అయ్యన్న పాత్రుడిగా నాకుగౌరవం ఇవ్వాలని అడగట్లేదు. సభాపతి స్థానానికి గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత వైకాపా ఎమ్మెల్యేలకు ఉంది. వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా తిరగటం మంచిది కాదు" అని స్పీకర్ హితవు పలికారు.

# మెడికల్ కాలేజీలపై జగన్‌రెడ్డి అబద్ధాలు

- **గత ప్రభుత్వంలో ఒక్క రూపాయి కేటాయించలేదు**
- **కేంద్ర నిధులతో ఐదింటిని అరకొరగా నిర్మించారు**
- **తాము ప్రైవేటుపరం చేస్తామనడం శుద్ధ అబద్ధం**
- **మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, వాసంశెట్టి సుభాష్**



అమరావతి(చైతన్యరథం): మెడికల్ కాలేజీలకు జగన్‌రెడ్డి చేసిందేమీ లేదని మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఏపీ సచివాలయంలోని పబ్లిసిటీ సెల్‌లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపవర్‌మెంట్, రిలేషన్స్ మం త్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 11 మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి జగన్ అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పీపీపీ మోడల్‌లో కాలేజీలను అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారని విమ ర్శించారు. హెల్త్, వెల్త్, హ్యాపీ అనే నినాదంతో సీఎం చంద్రబాబు ముందుకు వెళుతున్నారని తెలిపారు. గత పాలకుల హయాంలో మెడికల్ కాలేజీల నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయ లేదని, కేవలం కేంద్రం కేటాయించిన నిధులనే వినియోగించా రన్నారు. 5 కాలేజీలకు కేవలం గోడలు, స్లాబులు, రంగులు వేసి మెడికల్ కాలేజీ కట్టామని చెప్పుకుంటున్నారని, ఇందుకు కేవలం కేంద్ర నిధులు రూ.600 కోట్లు మాత్రమే ఖర్చుచేశారని వివరిం చారు. ఆయా కాలేజీల్లో రాష్ట్ర వాటాగా మౌలిక సదుపాయాలు, పరికరాల కొనుగోలుకు ఇంకా రూ.1900 కోట్లు అవసరమని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతి మెడికల్ కాలేజీలో మౌలిక సదుపాయాలు కల్పించనుందని వివరించారు. అయితే ఆ భారం సామాన్యుడిపై పడకుండా ఉండేందుకు పీపీపీ మోడల్‌లో ముందుకు వెళుతున్నామన్నారు. పీపీపీ మోడల్‌తో మెడికల్ కాలేజీలు నిర్మించినా ఫీజులు మాత్రం గతంలో వలే ఉంటాయని తెలిపారు. ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజీ ఉండాలనేది సీఎం చంద్ర బాబు ఆశయమని, అందుకు అనుగుణంగా 1995 నుంచి ఆయ న పాలనలో మన రాష్ట్రానికి అనేక మెడికల్ కాలేజీలు తీసుకు వచ్చారని తెలిపారు. అలాగే ఎయిమ్స్, బసవతారకం క్యాన్సర్ వైద్యశాల తదితర సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలు సీఎం చంద్ర బాబు మన రాష్ట్రంలో ఏర్పాటుకు కృషి చేశారని తెలిపారు. సీఎం చంద్రబాబు గతంలో మెడికల్ కాలేజీలు స్థాపించడంతోనే దేశ విదేశాల్లో మన రాష్ట్రానికి చెందిన వైద్యులు తమ సేవలను అందించగలుగుతున్నారని గుర్తుచేశారు.

### కూటమి ప్రభుత్వం-మంచి ప్రభుత్వం

కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాభివృద్ధికి కృషిచేస్తుందని మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలు నిర్మిం చిందని అంటున్నారని, కానీ వాస్తవంగా 5 మెడికల్ కాలేజీలు అరకొరగా నిర్మించారని, కేవలం కేంద్రం ఇచ్చిన నిధులతోనే ఆ భవనాలను నిర్మించారని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేయలేదని విమర్శించారు. దీంతో ఆ భారం కూటమి ప్రభుత్వంపై పడిందని తెలిపారు.

# జగనే మాయ, బతుకే మాయ!

అబద్దాలతో ప్రజల కళ్లు గప్పేందుకు ఎంత మాత్రమూ జగన్ సిగ్గు పడడని మరొక సారి రుజువైంది. ప్రజలను అమాయకులుగా జమకట్టి మెడికల్ కాలేజీలపై జగన్ ఆడుతున్న కపటనాటకానికి తెరదించాలి. ఆయనది నిలువెల్లా నీచ రాజకీయమే. ఆంధ్రప్రదేశ్ లో వైద్య, విద్యా రంగాన్ని వేగంగా విస్తరించడానికి కూటమి ప్రభుత్వం పీపీపీ-పబ్లిక్- ప్రైవేట్ పార్టనర్ మోడల్‌ను అవలంబి స్తోంది. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు వేగంగా నిర్మాణం చేయాలని నిర్ణయించింది. పీపీపీ విధానంలో కాలేజీల నిర్మాణం పై దుష్ప్రచారం చేసి రాజకీయం జుర్రుకోవాలని జగన్ అండ్ కో అర్రులు చాస్తుంది. ఎవరు అవునన్నా, కాదన్నా పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించాలనే దృఢమైన సంకల్పంతో మెడికల్ కాలేజీల ఏర్పాటుకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీనే అని చెప్పాలి. ఎక్కువ సంఖ్యలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు అయితేనే ఎక్కువ మంది డాక్టర్లను దేశానికి అందించగలం అనే ఉద్దేశంతో పీపీపీ విధానం లో మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. పీపీపీ అంటే కళాశాల మొత్తం ప్రైవేటుపరం చేయడం కాదు. భూమి ప్రభుత్వానిది..నిర్మాణ భారాన్ని మాత్రం ప్రైవేటు సంస్థలు భరిస్తాయి. నిర్మాణాలు వేగంగా జరుగుతాయి. రోగులకు ఉత్తమ వైద్యసేవలు అందుతాయి. కళాశాలలపై యాజమాన్య హక్కు ప్రభుత్వానికే ఉంటుంది. మెడికల్ కాలేజీ సీట్ల ధరలు నిర్ణయించేది ప్రభుత్వమే. ఓపీ సేవలు, వైద్య సీట్లు కూడా ఉచితంగానే అందు తాయి. ప్రైవేట్ సంస్థలు ఎక్కడా జోక్యం, ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకునే అవకాశమే లేదు. జీరో ప్రాఫిట్ సేవాభావంతో నిర్వ హించబడతాయి. యథావిధిగా ఎన్టీఆర్ ట్రస్ట్ వైద్యసేవలు కొనసాగుతాయి. గ్రామాల్లో పీపీపీ విధానంలో రహదారులు అభివృద్ధి చేసినంత మాత్రాన రోడ్లు ప్రైవేట్ వాళ్ల కంట్రోల్‌లో ఉంటున్నా యా? పీపీపీ విధానం తెలియని వాళ్లే ఈ విధానంపై విషం కక్కి రాజకీయ ప్రయోజనం పొందే ప్రయత్నం చేస్తున్నారు.

ఒక వైద్య కళాశాల ప్రారంభించాలంటే ల్యాబొరేటరీ, స్కిల్ డెవలప్‌మెంట్, రీసెర్చ్ ల్యాబ్స్, అడ్మినిస్ట్రేషన్ భవన్, లెక్చరర్ గ్యాలరీ, ఎగ్జామినేషన్స్ డిపార్ట్‌మెంట్, లెక్చరర్ హాల్స్, రీడింగ్ రూమ్స్, లైబ్రరీ, స్టాఫ్ రీడింగ్, జర్నల్స్.. ఇలా ఎన్నో వసతులు అవసరం. ఆధునిక పరికరాలు, సదుపాయాలతో వేగంగా మెడికల్ కాలేజీలు పూర్తి కావాలంటే పీపీపీ ద్వారానే సాధ్యం. ప్రైవేటీకరణ, పీపీపీ విధానానికి తేడా తెలియని వైసీపీ నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. జగన్‌రెడ్డి వీటిల్లో ఏవి పూర్తి చేయకుండా అంతా నేనే చేశానని గొప్పలు చెప్పుకోవడానికి సిగ్గు పడటం లేదు. జీవోలు ఇచ్చి.. భూములు ఇచ్చి..పునాదులు వేస్తే మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేసినట్లు కాదు. కళాశాల ప్రారంభమై యువతకు వైద్య సీట్లు అందినప్పుడే ఉపయోగం. ప్రచార ఆర్భాటానికి తప్ప జగన్‌రెడ్డి చెప్పుకునే 5 కాలేజీల్లో పురోగ తి మాత్రం అథోగతే అని చెప్పాలి.

మెడికల్ కాలేజీలపై సకల అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్లుగా వర్ధిల్లుతున్న జగన్ అండ్ కో దుష్ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తుంది. తాను ఏదో మెడికల్ కాలేజీలు నిర్మాణం చేసి వైద్య విద్యను అందుబాటులోకి తెచ్చి డాక్టర్లను తయారు చేసి వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు డప్పుకొడుతూ ప్రజలను బులిపిస్తూ బుట్టలో వేసుకోవా లని చూశారు. ప్రజలను మభ్యపెట్టి భ్రమల్లో ముంచి పబ్బం గడుపుకోవడంలో జగన్ ముఠా సిద్ద హస్తులు. వివేకానందరెడ్డిని హత్యచేసి నెత్తుటి మరకలు తుడిచేసి, సాక్ష్యాధారాలను చెరిపేసి, శవానికి కుట్లు వేసి ఆయన మరణానికి కారణం గుండెపోటు అని ప్రచారం చేసిన జగన్నాటక సూత్రధారులకు, మెడికల్ కాలేజీలు కట్టకుండానే కట్టినట్లు ప్రచారం చేసి ప్రజలను నమ్మించాలని చూడటంలో ఆశ్చర్యం ఏముంది? అలాగే కుప్పంలో కాలువనే ఏమార్చి కృష్ణా జలాలను పరవళ్లు తొక్కించినట్లు మాయ చేయాలని చూసిన మహా మాయగాడికి మెడికల్ కాలేజీలు నిర్మాణం చేసినట్లు ప్రజలను మభ్యపెట్టాలని చూడటంలో ఆశ్చర్యం ఏముంది? మెడికల్ కాలేజీలపై లేని గొప్పలు టముకేసుకుంటూ జనాన్ని ఏమార్చడం, తప్పుడు సమాచారంతో దగా చేయాలని చూస్తున్నారు.

కేంద్రం ఆమోదించిన 17 మెడికల్ కాలేజీలలో ఎటువంటి మౌలిక సదుపాయాలు లేకుండా 5 కాలేజీలను ప్రారంభించి నేను మెడికల్ కాలేజీలు నిర్మాణం చేశానంటూ ప్రజలను దగా చేయాల ని చూసిన జగన్‌రెడ్డి దగాపై ప్రజలకు వాస్తవాలు తెలియాలి. 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.8,480 కోట్లు అంచనా వేసింది. అందులో రూ.5,000 కోట్లు నాబార్డ్ రుణం 75 శాతం, మిగతా నిధులు 25 శాతం రాష్ట్రం ఖర్చు పెట్టాలి. కానీ జగన్ హయాంలో మెడికల్ కాలేజీల నిర్మాణానికి చేసిన ఖర్చు మాత్రం రూ.1,451 కోట్లు మాత్రమే. అందులో కేంద్ర ప్రభుత్వమే విడుదల చేసింది రూ.975 కోట్లు కాగా, జగన్ ప్రభు త్వం ఖర్చు చేసింది కేవలం రూ.465 కోట్లు మాత్రమే. ఈ నిధుల్లో 84 శాతం మొత్తాన్ని పులివెందుల కాలేజీకే మళ్లించి మిగతా కాలేజీలను పునాదుల్లోనే వదిలేశారు. ఒక్కో కాలేజీకి నిర్మాణానికి రూ.300 నుంచి రూ.350 కోట్లు అవసరం. కానీ పెట్టింది కేవలం రూ.150-170 కోట్లు మాత్రమే. మొత్తం మీద రూ.650 కోట్లు పెండింగ్ పెట్టి దిగిపోయారు. పాడేరు మెడికల్ కాలేజీకి రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. మెడికల్ కాలేజీల నిర్మాణానికి ఐదేళ్లలో 17 శాతం నిధులు కూడా ఖర్చు పెట్టని జగన్ 17 కాలేజీలు తెచ్చానని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. పులివెందులలో 47.51 శాతం, మార్కాపురంలో 41.51 శాతం, ఆదోనిలో 36.47 శాతం ఇలా అన్ని కాలేజీల్లో వైద్య బోధన సిబ్బంది కొరత ఉన్నట్లు నేషన ల్ మెడికల్ కమిషన్ చెప్పింది. ఎన్నికల ముందు ప్రజలను మాయ చేసేందుకు హడావుడిగా తన సొంత నియోజకవర్గం పులివెందు లలో నిర్మాణం కాకముందే మెడికల్ కాలేజీని 2024 మార్చిలో జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించాడు. కానీ ఎన్ఎంసీ పరిశీలించి పులివెందుల కాలేజీని రిజెక్ట్ చేసింది వాస్తవం. రూ.168 కోట్లు బిల్లులు పెండింగ్ పెట్టింది నిజం. అక్కడ అధ్యాపకులు లేరు, నర్సింగ్ పారా మెడికల్ సిబ్బందులు లేరు, వసతిగృహాలు, ల్యాబ్‌లు లేవు. పిచ్చి మొక్కలతో నిండిపోయాయి.

ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం హయాంలో మొత్తం 27 మెడికల్ కాలేజీలు, 27 ఫిజియో థెరపీ కాలేజీలు, 31 నర్సింగ్ కాలేజీలు, 31 ఫార్మసీ కాలేజీలు, 16 డెంటల్ కాలేజీలు, 4 హెూమియోపతి, 4 ఆయుర్వేద, ఒక నేచురోపతి కాలేజీలు ఏర్పాటు చేసిన చరిత్ర చంద్రబాబుది. ఎంబీబీఎస్ సీట్లు 5,015. కాగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2004 నుంచి 2013 వరకు మెడికల్ కాలేజీల నిర్మాణం చేసినవి మొత్తం 8. అందులో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు 3, ప్రైవేట్ మెడికల్ కాలేజీలు 5 కాగా ఎంబీబీఎస్ సీట్లు 1,245. ఇక వైసీపీ జగన్ రెడ్డి పాలనలో మెడికల్ కాలేజీల నిర్మాణం 5 కాగా అందులో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు 3, ప్రైవేటు మెడికల్ కాలేజీలు 2, ఎంబీబీఎస్ సీట్లు 950. దీనికి నేను 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం చేశాను.. సామాన్యులకు వైద్య వృత్తిని అందుబాటు లోకి తెచ్చాను.. కూటమి ప్రభుత్వం పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపట్టి వైద్య వృత్తిని సామాన్యులకు దూరం చేస్తోంది అంటూ జగన్‌రెడ్డి మొసలి కన్నీరు కారుస్తూ ప్రజలను తప్పు దారి పట్టిస్తున్నారు. కాలేజీల నిర్మాణానికి కేంద్రం ఇచ్చిన నిధులను జగన్ ప్రభుత్వం దారి మళ్లించడంతో 2,500 ఎంబీబీఎస్ సీట్లు విద్యార్థులకు దూరమైన విషయం ప్రజలు తెలుసుకోవాలి. జీవో నెం.108 తీసుకొచ్చి ఎన్ఎంసీ మంజూరు చేసిన సీట్లలో 50 శాతం కన్వీనర్ కోటా ఫ్రీగా ఉంటే, మిగిలిన బీ, సీ కేటగిరీ సీట్లను వ్యాపారం చేసుకున్నారు. 35 శాతం సీట్లు బీ కేటగిరి కింద ఒక్కో సీటుకు రూ.12 లక్షలు, 15 శాతం సీట్లు సీ కేటగిరి కింద ఒక్కో సీటుకు రూ.20 లక్షలు ఫీజు ఖరారు చేసి తల్లిదండ్రులపై భారం వేశారు. దీనిని బట్టి మెడికల్ కాలేజీల నిర్మాణంపై, సామాన్యులకు వైద్య విద్యను అందుబాటులోకి తేవడంపై ఎవరికి చిత్తశుద్ధి ఉందో ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలి. జగన్ ఎన్ని అబద్ధాలు చెప్పినా మరో సారి అయితే పంగనామాలు పెట్టించుకోవడానికి అయితే సిద్ధంగా లేరని తెలుసుకోవాలి.

**- నీరుకొండ ప్రసాద్**

# ప్రతిష్టాత్మకంగా దసరా శరన్నవరాత్రులు



- దుర్గగుడిలో ఏర్పాట్లపై మంత్రి ఆనం సమీక్ష
- ఆహ్వాన పత్రికను అందించిన అధికారులు

అమరావతి(చైతన్యరథం): దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థా నం ఆధ్వర్యంలో ప్రతి ఏటా వైభవంగా జరిగే కనకదుర్గమ్మ వారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది ప్రత్యేకంగా నిర్వహిం చేందుకు దాదాపు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈరోజు నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి దేవాదాయ శాఖ కమిషనర్ కే.రామ చంద్రమోహన్, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వి.కె.శీనా నాయక్, ఆలయ ప్రధాన అర్చకులు, అర్చక బృందం కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వేద ఆశీర్వచనంతో పాటు అమ్మ వారి ప్రసాదాలను మంత్రి ఆనంకు అందజేశారు. తరువాత మంత్రి నవరాత్రి ఉత్సవ ఏర్పాట్ల గురించి అధికారులు, అర్చక బృందం నుంచి సమగ్ర సమాచారం సేకరించారు. భక్తులు భారీగా విచ్చేసే దృష్ట్యా, వారి భద్రత, సౌకర్యాలు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారిని దర్శించుకునేలా ప్రత్యేక చర్య లు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మంత్రి ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరిజవహర్‌లాల్, కమిష నర్ రామచంద్ర మోహన్, ఈవో శీనానాయక్, ఇతర దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. గిరిప్రదక్షిణ మార్గం, క్యూలైన్ వ్యవస్థ, వైద్యశిబిరాలు, తాగునీరు, శానిటేషన్, రవాణా సౌకర్యాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి తగు మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ విజయవాడలో జరిగే దసరా శరన్నవరాత్రి ఉత్సవా లు దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిన మహోత్సవాలు.. భక్తులు సులభంగా దర్శనం పొందేలా ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. అలాగే మూల నక్షత్రం రోజున విజయ దశ మి నాడు ప్రతి భక్తుడికి ఉచిత ప్రసాదం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుంచి రవాణా ఏర్పాటు విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

# అధికారికంగా విశ్వకర్మ జయంతి

## సీఎం చంద్రబాబుకు అభినందనలు - 20 సూత్రాల అమలు చైర్మన్ లంకా దినకర్



అమరావతి(చైతన్యరథం): చేతి వృత్తుల వారందరికీ 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ విశ్వకర్మ జయంతి శుభా కాంక్షలు తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వారి సంకల్పం వికసిత్ భారత్ నెరవేరడానికి కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు ఆకాంక్షించారు. మోదీ స్ఫూర్తితో తాను లేఖ రాసిన వెంటనే విశ్వకర్మ జయంతి కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమంగా నిర్వహించాలని ఉత్తర్వులను జారీ చేసిన ముఖ్య మంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం సచివా లయంలోని తన చాంబర్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చడం జరిగిందని, ఏపీఎస్‌డీపీఎస్ ఈడీ అలపర్తి వెంకటేశ్వరరావు , ఎంఎస్ఎంఈ ఈడీ సుధాకర్, డిప్యూటీ డైరెక్టర్ రమణారెడ్డి, ప్లానింగ్ డిపార్టుమెంట్ డైరెక్టర్ విజయలక్ష్మి తదితరులు ఈ వేడు కల్లో పాల్గొన్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్రంలో పీఎం విశ్వకర్మ యోజన పథకం అమలుపై ఎంఎస్ఎంఈ అధికారులతో సమీక్షిం చడం జరిగిందని తెలిపారు. ఈ పథకం కింద రాష్ట్రంలో దాదాపు 31 వేల మందికి పలు బ్యాంకుల నుంచి రూ.237 కోట్లు రుణాన్ని పొందడం జరిగిందని, మరో 1.20 లక్షల మందికి రుణాలు అందేలా బ్యాంకర్లతో మాట్లాడాలని, నైపుణ్య శిక్షణ పూర్తి అయిన వెంటనే టూల్ కిట్లు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సం బంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఈ పథకం కింద 18 రకాల చేతి వృత్తుల వారికి నైపుణ్య శిక్షణ ఇచ్చి, మొదటి దశలో 5% వడ్డీకి గరిష్ఠంగా లక్ష 18 నెలల్లో తిరిగి చెల్లించే విధంగా, రెండవ దఫా 2 లక్షలు 30 నెలల్లో తిరిగి చెల్లించే విధం గా అమలు చేయడం జరుగుతుంద న్నారు. దేశ వ్యాప్తంగా 2028 నాటికి మొత్తం లక్షల లబ్ధిదారులకు మేలు జరిగే విధంగా 13 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 3 దశలలో లబ్ధిదారుల వడపోత అనంతరం 2.23 లక్షల మంది ఎంపిక అవ్వగా, ప్రాథమిక నైపుణ్య శిక్షణ పూర్తి చేసుకున్న వారు 1.66 లక్షల మంది ఉన్నారన్నారు. అందులో 1.36 లక్షల మందికి బ్యాంకు రుణాల కోసం దరఖాస్తులు పంపగా రూ.323 కోట్ల రుణాలకు సంబంధించిన 39.77 వేల మంది దరఖాస్తులకు బ్యాంకుల రుణ ఆమోదం లభించిందని తెలిపారు. ఇందులో 31 వేల మందికి బ్యాంకుల నుంచి రూ.237 కోట్లు రుణాన్ని పొం దారన్నారు. ఈ పథకం కింద మన రాష్ట్రంలో 30 వేల మందికి ఇప్పటివరకు రకాల చేతివృత్తుల వారికి నైపుణ్య శిక్షణ ఇచ్చి రూ.15 వేల విలువైన టూల్ కిట్ ఇవ్వడం జరిగిందన్నారు. పీఎం విశ్వకర్మ యోజన కింద రాష్ట్రంలో అత్యధికంగా కడప జిల్లాలో 8,325 రుణాలు, ఆ తరువాత స్థానంలో 6,811 రుణాలతో పశ్చిమగోదావరి నిలిచిందని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రణాళి క అధికారులతో సమావేశమై ఎస్‌డీజీ సెంటర్ (సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ సెంటర్ - దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాల కేంద్రం) ఏర్పాటుపై సమీక్షిం చారు. రాజస్థాన్ ప్రణాళికశాఖ అధి కారులు అక్టోబరులో రాష్ట్ర పర్యటనకు వస్తున్న సందర్భంగా ఆయా తేదీలను ఖరారు చేయాలని సూచించారు.

# జగన్ మెప్పు కోసం భూమన కుప్పిగంతులు

- అరెస్టు అయ్యేందుకు తహతహలాడుతున్నారు
- కుమారుడు అభినయ్‌రెడ్డి కుతూహలం
- సానుభూతి కోసం కుటుంబం నాటకాలు
- యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి.నర్సింహ,
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు




తిరుపతి(చైతన్యరథం): ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వైసీపీ నేతలైన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిల మాదిరిగానే అరెస్టు అయ్యి జగన్‌రెడ్డి మెప్పు పొందేందుకు మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి తపనపడుతున్నారని రాష్ట్ర యాదవ్ కార్పొ రేషన్ చైర్మన్ జి.నర్సింహ యాదవ్, శాప్ చైర్మన్ అనిమిని రవినా యుడు, తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్‌సి.మునికృష్ణ, టీడీపీ స్టేట్ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, ఏపీయూఐడీసీ డైరెక్టర్ ఊకా విజయ్‌కుమార్ వ్యాఖ్యానించారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం మీడియాతో భూమన అభినయ్‌రెడ్డి సోషల్ మీడియా వేదికగా చేస్తున్న రాద్ధాంతంపై మాట్లాడారు. తొలుత నర్సింహ యాదవ్ మాట్లాడుతూ తన తండ్రిని అరెస్టు చేయించేందుకు కుమారుడు అభినయ్‌రెడ్డి కూడా కుతూహలంగా ఉన్నారు. సానుభూతి కోసం నాటకాలు ఆడినంత మాత్రాన భూమన కుటుంబాన్ని ప్రజలు నమ్మే పరిస్థితులు లేవు అన్నారు. భూమన కుటుంబం అరెస్టు అవ్వాలని ఉద్దేశపూర్వకంగానే సోషల్ మీడియాలో రాద్ధాంతం చేస్తున్నారు. శనీశ్వరుని విగ్రహం వద్దకు వెళ్లి మహావిష్ణువు విగ్రహానికి అపచారం జరిగిందని, తిరుమల ప్రతిష్ఠతను దెబ్బ తీస్తున్నారని విషప్రచారం చేశారు. దీనికి సంబంధించి మంగళ వారం మధ్యాహ్నమే టీటీడీ పాలకమండలి క్షేత్రస్థాయి వివరణ ఇస్తుండగానే భూమన అక్రమ అరెస్టు అంటూ దొంగ నాటకాలకు తెరలేపారన్నారు. దానికి అనుగుణంగా మంగళవారం సాయం త్రం 7 గంటలకు ఎఫ్ఐఆర్ నమోదైందన్నారు. ఇదంతా కూడా కేవలం జగన్‌రెడ్డి మన్ననలు పొందేందుకే అని వివరించారు. శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ ప్రజల్లో సానుభూతి కోసమే భూమన అభినయ్‌రెడ్డి సోషల్ మీడియాలో విషప్రచారాలు చేస్తు న్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వారు చేసిన అక్ర మాలు, అన్యాయాలపై విజిలెన్స్ విచారణ పూర్తయిందనేది వాస్తవ మన్నారు. ఈ విషయంలో అన్ని పార్టీల నాయకులు కూడా భూమ నపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆరా తీస్తున్నారు. కక్షపూరితంగా కూటమి ప్రభుత్వం ఎవరినీ ఇబ్బంది పెట్టదని, ఈ విషయంలో చట్టపరంగా ఆయనపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. భక్తుల కానుకలు, టీటీడీ నిధులను కాజేసిన చేసిన వారి ని ఎందుకు వదిలిపెట్టాలి.. వారి అవినీతికి సంబంధించి అరెస్టు తప్పదన్నారు. ఇదిలా ఉంటే నిన్న శనీశ్వరుని విగ్రహం వద్ద జరి గిన విషయంపై ఎక్కడా కూడా ఎఫ్ఐఆర్ నమోదవ్వకపోయినా తన తండ్రిని అక్రమంగా అరెస్టు చేసేస్తున్నారంటూ భూమన అభినయ్‌రెడ్డి చేసిన ప్రచారం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల్లో సానుభూతి పొందేందుకు పోస్టర్లు కూడా సిద్ధం చేయడం విపరీత పోకడలకు నిదర్శనమన్నారు. తండ్రిని అరెస్టు చేయించేందుకు కుమారుడికి ఎందుకు అంత కంగారో తెలియడం లేదన్నారు. తండ్రిని అరెస్టు చేసేస్తే సానుభూతి వస్తుందని భ్రమలో ఉన్నార న్నారు. తిరుపతిలో అన్ని వ్యవస్థలను నాశనం చేసిన ఘనత భూమన కుటుంబానిదేనని మండిపడ్డారు. శనీశ్వరుని విగ్రహాన్ని మహావిష్ణువు విగ్రహం అని చూపడం, తిరుమలలో నెయ్యిని కల్తీకి పాల్పడటం, రూ.600 కోట్లతో పనులకు టెండర్లు పిలిచి మీకు నచ్చిన వారికిచ్చి కమీషన్లు తీసుకోవడం, స్మార్ట్ సిటీ నిధులు, టీడీఆర్ బాండ్ల కుంభకోణానికి పాల్పడటం వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. వీటన్నింటికీ మీరు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. అంతేకానీ అసత్య ప్రచారాలు, ఆరోపణలు చేస్తే ఊరుకోవడానికి గత టీడీపీ ప్రభుత్వం కాదని, అన్నింటికీ లెక్కలు తేలుస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ తాతయ్యగుం ట గంగమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఎస్.మహేష్ యాదవ్, కూట మి నాయకులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలకు జగన్ పీకిందేమీ లేదు

- తమ పాలనలో 15 నెలల్లోనే అధిక వ్యయం
- టీడీపీ హయాంలోనే 25 నిర్మించాం
- వైసీపీ నేతలు వాస్తవాలు తెలుసుకోవాలి
- సీట్లు అమ్ముకున్న ఘనత వారికే దక్కింది
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

మంగళగిరి(చైతన్యరథం): మెడికల్ కాలేజీలపై జగన్ ఐదేళ్లలో చేసిన దానికంటే.. కూటమి ప్రభుత్వం 15 నెలల్లోనే చేసిన వ్యయం ఎక్కువని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి పేర్కొన్నా రు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమా వేశంలో ఆయన జగన్‌రెడ్డిపై ప్రశ్నల వర్షం కురిపించారు. జగన్‌రెడ్డి పాలనలో 17 మెడికల్ కాలేజీలు నిర్మించామని చెప్పుకుం టున్న వారు అవి ఎక్కడ ఉన్నాయో చెప్పాలని సూటి ప్రశ్న వేశారు. 17 మెడికల్ కాలేజీలు కట్టాలంటే ఇప్పుడున్న అంచనా ప్రకారం రూ.8500 కోట్ల ఖర్చు చేయాలి. జగన్‌రెడ్డి పాలనలో కేవలం రూ.1451 కోట్లు మాత్రమే ఖర్చు చేసి 17మెడికల్ కాలేజీలు కట్టేశానంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని మండి పడ్డారు. జగన్ రెడ్డి ఖర్చు చేసిన రూ.1451 కోట్లలో కూడా కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది రూ.975 కోట్లు. అంటే రూ.476 కోట్లు మాత్రమే జగన్ రెడ్డి ప్రభుత్వం ఖర్చు చేసింది. ఈ రూ.476 కోట్లలో కూడా చాలా తప్పుడు లెక్కలు ఉన్నాయి. రాష్ట్రంలో ఉన్న పీజీ మెడికల్ సీట్లకు అవసరమైన వసతుల కోసమని కేంద్ర ప్రభుత్వం రూ.700 కోట్లు ఇస్తే.. జగన్‌రెడ్డి ప్రభుత్వం కనీసం 7 పైసలు కూడా ఖర్చు చేయ కుండా దారి మళ్లించారు. మెడికల్ కాలేజీలకు కేటాయించిన రూ.700 కోట్లు ఖర్చు చేయకుండా..మరో రూ.250 కోట్లను ఇతర అవసరాల కోసం అని చెప్పి మీరు వాడుకున్న విషయం వాస్తవమో కాదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.700 కోట్లు పీజీ మెడికల్ సీట్లకు కోసం ఖర్చు చేసి ఉంటే రాష్ట్రంలో సూపర్ సెష్పాలిటీ వైద్యం మరింత పెరిగేది. మరింతమంది సూపర్ స్పెషాలిటీ వైద్యులు అందుబాటులోకి వచ్చేవారు. అలా చేయకుండా అన్నింటినీ నాశనం చేసి.. ఈరోజు తాను కట్టిన 17 మెడికల్ కాలేజీలు ప్రైవేట్‌వారికి ధారా దాత్తం చేస్తున్నారని దొంగ ఏడుపు ఏడుస్తున్నారు..వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవుపలికారు.

### మెడికల్ కాలేజీలు వాస్తవాలు ఇవీ...

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 27 మెడికల్ కాలేజీల ను టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు.. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కట్టారు. ఏలూరు, విజయనగరం మెడికల్ కాలేజీలకు సంబంధించిన 2018-19 కాలంలో నిర్మించాలని భూమిని కూడా కేటాయించిన ఘనత టీడీపీది..ఆ రెండు కాకుండా 25 మెడికల్ కాలేజీలు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిర్మిం చడం జరిగింది. కావాలంటే మీ కార్యాలయానికి రికార్డులు పంపి స్తా.. ఇవన్నీ వాస్తవాలో కాదో తెలుసుకుని సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. జగన్‌రెడ్డి చెబుతున్న 17 మెడికల్ కాలేజీలు నిర్మించి ఉంటే ఇప్పటికీ మనకి ఉన్నవి 800 సిట్లే. మీరు గత ఐదేళ్ల కాలంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తామని చెప్పి.. కేవలం 5 మెడికల్ కాలేజీలు మాత్రమే ప్రారంభించడం వల్ల ఈ రాష్ట్ర విద్యార్థులకు రావాల్సిన 1700 సీట్లను జగన్‌రెడ్డి నిర్వాకం వల్ల నష్టపోవడం జరిగింది. అంతేకాకుండా 5 మెడికల్ కాలేజీల్లో నేషనల్ మెడికల్ కౌన్సిల్ వారు కూడా అనేక రకాల రిపోర్టులు విడుదల చేశారు. ఇందులో కనీస వసతులు లేవు, కనీస భవన నిర్మాణాలు లేవు, సరైన ఉపాధ్యాయులు లేవు, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సాయం చేస్తున్నప్పటికి కూడా మీరు చేయాల్సిన పనులు చేయట్లేదు. అని అప్పట్లోనే రిపోర్టు ఇచ్చింది వాస్తవమా కాదా అని ప్రశ్నించారు.

### వైద్య విద్యను అమ్మకానికి పెట్టింది జగన్‌రెడ్డే..

2019కి ముందు మెడికల్ కాలేజీల్లో పిల్లలు కట్టే ఫీజు రూ.15 వేలు మాత్రమే. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువా త వైద్య విద్యను ప్రైవేట్ పరం చేసి.. వైద్య విద్యను బజారులో అమ్మకానికి పెట్టిన ఘనత జగన్‌రెడ్డికే దక్కుతుంది. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి కాలేజీలో ఉండే సీట్లలో 50 శాతం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన పరీక్షల ద్వారా ఎంపిక అయ్యే వారు. మీరు వచ్చిన తరువాతే ప్రభుత్వ కాలేజీల సైతం 35 శాతం సెల్ఫ్ ఫైనాన్స్‌కు కేటాయించిన విషయం వాస్త వమా.. కాదా? జగన్‌రెడ్డి పాలనలోనే 15 శాతం సీట్ల ఎన్నారై కోటా కింద అమ్ముకోవచ్చు వెసులు కల్పించిన ఘనత మీదా.. కాదా? మీరా పీపీపీ గురించి మాట్లాడేది? ఈ 50 శాతం సీట్లను మీరు మీ ఇష్టం వచ్చిన ధరకు అమ్ముకోవచ్చని చెప్పిన విషయం వాస్తవమా...కాదా? అని సూటిగా ప్రశ్నించారు. ప్రతి కళాశాలలో 150 సీట్లలో 150 సీట్లు మెరిట్ ఆధారంగా మీరు ఇవ్వటం జరి గిందా? జీవోలు 107, 108, 133 ద్వారా ఈ 35 శాతం సెల్ఫ్ ఫైనాన్స్, 15 శాతం ఎన్నారైలకు చెప్పినది వాస్తవం కాదా? ఎన్నా రైలకు రూ.20 లక్షలు, సెల్ఫ్ ఫైనాన్స్ ద్వారా రూ.12 లక్షలు ఫీజు రాబట్టుకోవాలని వైద్య విద్య అమ్మకానికి పెట్టింది మీ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు. 2014-19 మధ్య కాలంలో ఈ ఎన్నారై కోటా గానీ, సెల్ఫ్ ఫైనాన్స్ సీట్లు ఈ రాష్ట్రంలో అమలులో ఉన్నా యా? అని ఒక ఆలోచన చేయాలని హితవుపలికారు.

### పీపీపీ మోడల్‌పై విషప్రచారమా?

దేశంలోని అనేక కాలేజీల్లో పీపీపీ మోడల్‌లో అనేక మెడికల్ కాలేజీలు నడుస్తున్నాయి. కర్ణాటకలో 12 మెడికల్ కాలేజీలు, యూపీలో 12 మెడికల్ కాలేజీలు



పీపీపీ మోడల్‌లో ఈ రోజు నిర్వహణ జరుగుతుంది. పీపీపీ మోడల్ అనేది ఈ దేశంలో ఇప్పు డు వస్తున్న పరిస్థితి. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం జగన్‌రెడ్డి చేసిన నిర్వాకం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఒకే ఒక్క ఏడాదిలోనో.. రెండు ఏళ్లలోనో రూ.7000 కోట్ల ఖర్చు పెట్టే ఆర్థిక పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర లేదు. ఈ రోజు కూడా పీపీపీ మోడల్‌లో 50 శాతం సీట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభ అధారంగా ఎంపికైన వారికి, మిగతా 50 శాతం సీట్లు ప్రభుత్వం నిర్ణయించే ఫీజుల ధరకు ఇవ్వటం జరుగుతుంది. ఇప్పుడు ఫేజ్ -1, 2 ద్వారా పీపీపీ మోడల్ ఇవ్వాలనుకుంటుందో రాష్ట్ర ప్రభుత్వం వాటి నిర్వహణ, వాటి అజామాయిషీ అంతా కూడా ప్రభుత్వం చేతి లోనే ఉంటుందని గుర్తు పెట్టుకోవాలి. రాష్ట్ర ప్రజలు వైద్యానికి దూరం అవుతారని అంటున్న వారు ఇప్పుడు రాష్ట్రంలో 95 శాతం నుంచి 96శాతం మంది ఎన్టీఆర్ వైద్యసేవలకు అర్హులుగా ఉన్నారనే విషయం గుర్తించుకోవాలి. ప్రభుత్వ, ప్రైవేట్ అసుపత్రుల్లో మొత్తం వైద్యం అంతా కూడా ఎన్టీఆర్ వైద్యసేవ కిందే అందుతున్నాయి. పీపీపీ మోడల్‌లో ఎటువంటి ఇబ్బందులు ఉండవు. ఇప్పటి కంటే మెరుగైన వైద్యం అందు తుందని స్పష్టం చేశారు.

### వైసీపీ పాలనలో వైద్యరంగం నాశనం

అలాగే వైసీపీ పాలనలో ఉన్న వైద్య విధానానికి.. కూటమి ప్రభుత్వంలో ఉన్న వైద్య విధానానికి తేడా గమనించాలి. కూటమి ప్రభుత్వంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు చేస్తూ.. ఇతర రాష్ట్రాల్లో వైద్య సదుపాయాలను సమీక్షించుకుని ఇక్కడ ఆరోగ్యరంగాన్ని బలోపేతం చేస్తున్నారు. వైసీపీ పాలనలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా విడదల రజినీ పనిచేశారు. ఆమె చేసిన అవినీతి లేదు.. ఆమె చేయని దుర్మార్గం లేదు.. మొత్తం కౌంటర్లు పెట్టు కుని కోట్లాది రూపాయలు దోచుకున్న విడదల రజిని చేసిన అరాచకానికి ఎంతోమంది బాధితులుగా మిగిలిపోయారు. వారు పెట్టిన ఆరోగ్యశ్రీ బకాయిలు, కరోనా సమయంలో చేసిన దోపిడీ అందరికీ తెలిసిందే. వారు పెట్టిన బకాయిలు తమ ప్రభుత్వం చెల్లిస్తూ వస్తుందని తెలిపారు.

### వైద్యకళాశాలల గురించి మీరా మాట్లాడేది?

మంగళగిరిలో ఎయిమ్స్‌ను ఏర్పాటు చేస్తే దానిని నిర్వీర్యం చేసిన మీరు ఈ రోజు వైద్య కళాశాల గురించి.. ప్రజారోగ్యం గురించి మాట్లాడుతున్నారంటే సిగ్గుతో తలదించుకోవాలి. 17 మెడికల్ కాలేజీలను పీపీపీ పరం చేస్తే నేను ధర్నాలు చేస్తా.. దీక్షలు చేస్తానంటూ జగన్‌రెడ్డి మాట్లాడున్నాడు. దీక్షలు చేయాల్సింది జగన్‌రెడ్డి కాదు.. మేము చేయాలి.. పులివెందుల మెడిక ల్ కళాశాల పూర్తి చేశా..ఎందుకు ప్రారంభించలేదని మాట్లాడు తున్నారు. పులివెందుల మెడికల్ కాలేజీకి జగన్ పాలనలో ఖర్చు చేసింది రూ.284 కోట్లు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.120 కోట్లు చెల్లించటం జరిగింది. పులి వెందులలో మెడికల్ కాలేజీ పూర్తి అయిందని అంటున్నారు.. జగన్‌రెడ్డి ఎప్పుడు వస్తాడో చెప్పాలి.. నేను కూడా వస్తా.. పులి వెందుల మెడికల్ కాలేజీ పనులు ఎంత చేశారో చూపించాలని సవాల్ చేశారు. పులివెందుల ప్రభుత్వ అసుపత్రిని కట్టి.. దీనినే మెడికల్ కాలేజీ అంటూ ప్రచారం చేసుకుంటున్నావ్. పులివెం దుల మెడికల్ కాలేజీకి ఒక్క స్లాబ్ వేసి అసంపూర్తిగా నిలిపేసిన ఘనత జగన్‌రెడ్డికే దక్కుతుంది. ముందుగా బుద్దనూరు రోడ్డు లో ఉన్న జేఎన్టీయూ పక్కన ప్రభుత్వ స్థలం ఉంది. గతంలో ఏపీఐఐసీ ఎకరం రూ.70 వేల నుంచి లక్ష రూపాయల మధ్య లో వాటిని సేకరించడం జరిగింది. అక్కడ ఏర్పాటు చేస్తామని చెప్పి అధికారులు ప్రయత్నిస్తే మీరు, మీ బంధువులందరూ కూర్చొని కుట్ర చేసి స్థలాన్ని మార్చాలనే నిర్ణయాన్ని మార్చింది నిజం కాదా? అని ప్రశ్నించారు. అక్కడ నుంచి మార్చి మీ అస్తులు, మీ భూములు ఉన్న చోటుకు వాటిని మార్చి మీ భూముల ధరను అమాతం కోట్లలో పెంచుకున్నది వాస్తవం కాదా? ఎకరా రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు విలువ చేసే మీ భూములను కేవలం రూ.50 లక్షలతోనే రైతుల నుంచి అధికారులను, పోలీసులను ఉపయోగించుకుని బలవంతంగా లాక్కున్న విషయం వాస్తవవా కాదా? ఇప్పుడు మెడికల్ కాలేజీల నుంచి ఎందుకు తీసుకువచ్చారంటే డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమే.. వివేకా హత్య కేసు గురించి చర్చించకూడదు. తల్లి, చెల్లితో ఉన్న కుటుంబ సమస్యలను ప్రజలు మర్చిపోవాలి. ఈ రాష్ట్రంలో సంచలనంగా మారిన లిక్కర్ కుంభకోణం గురించి ప్రజల దృష్టిని మళ్లించాలి. ఇటీవల పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఓటమిని చర్చించుకోకుండా సమస్యలను డైవర్ట్ చేయా లంటే ఏదో ఒక మార్గం కనుక్కోవాలి. అందుకు ప్రజలను మభ్యపెట్టడానికి బూచిగా చూపిస్తున్నారని పేర్కొన్నారు.

# అధికారం పోతేనే ప్రజలు గుర్తొస్తారా?

- అప్పులతో రాష్ట్రాన్ని దివాళా తీయించిపోయారు
- మళ్లీ వస్తామని జగన్‌రెడ్డి పగటి కలలు కంటున్నారు
- పీ4తో జరిగే మేలును అడ్డుకోవద్దని హెచ్చరిస్తున్నా
- సీఎం చంద్రబాబు అభివృద్ధిలోకి తీసుకెళ్తున్నారు
- గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

గోపాలపురం(చైతన్యరథం): మళ్లీ అధికారంలోకి వస్తామంటూ జగన్ పగటి కలలు కంటున్నారు.. ఐదేళ్ల విధ్వంసం, దోపిడీలు, అత్యాచారాలు, అరాచకాలను చూసిన ప్రజలు మళ్లీ జగన్‌కు ఇవ్వరని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు హితవు పలికారు. సైకో పాలన భరించలేకే ప్రజలు 2024 ఎన్నికల్లో ప్రతి పక్ష హోదా లేకుండా చేశారు.. భవిష్యత్తులో ఆ 11సీట్లు కూడా రావన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అచంచల సంకల్పంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు జగన్, ఆ పార్టీ నేతలు నిత్యం విషం చిమ్మే పనిలో నిమగ్నమయ్యారని ధ్వజమెత్తారు.అసత్య ప్రచారాలతో రాష్ట్రంలో అలజడులు సృష్టించాలనే ఆలోచనలో ఉన్నారని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్‌కుగుర్తుకురాని ప్రజలు.. ప్రతిపక్షంలోకి రాగానే గుర్తొస్తారని, అందుకే వల్లమాలిన ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలోని గుడ్డెగూడెం గ్రామంలో మంగళవారం పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు ఆయన హాజరయ్యారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. జగన్ హయాంలో కల్తీ మద్యంతో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఇదంతా మీరు చేసి దుర్మార్గం కాదా? అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు. సీఎంలుగా పనిచేసిన వారంతా కలిసి చేసిన అప్పు కంటే.. కేవలం ఐదేళ్లలో జగన్ రెండింతలు ఎక్కువగా అప్పు చేశా రు. దిగిపోతూ రాష్ట్రానికి రూ.9.74 లక్షల కోట్ల అప్పు మిగిల్చి వెళ్లారు. వారి హయాంలో ఏరోజైనా ఉద్యోగులకు ఒకటో తేదీ జీతాలిచ్చారా? సరిగ్గా పింఛన్లు ఇచ్చారా? అని ప్రశ్నించారు. బుర్రలేని వైసీపీ నేతలు పీ4 గురించి విమర్శలు చేస్తున్నారు. పీ4 అనేది వ్యాపారం కాదు...అదొక సామాజిక బాధ్యత. పేద కుటుంబాల్లో వెలుగు నింపడానికి చంద్రబాబు దార్శనికత నుంచి పుట్టిందే పీ4. పేదవాడికి జరిగే మేలను అడ్డుకోవద్దని హెచ్చరిం చారు. లోకేష్ విద్యావ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశా రని ప్రశంసించారు. అనంతరం నియోజకవర్గంలో 528 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద రూ.5.42 కోట్లు పంపిణీ చేశారు. గుడ్డిగూడెం గ్రామాన్ని రూ.కోటితో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

# వక్ఫ్ స్థలాల్లో అభివృద్ధి పనులు

- 28 ప్రదేశాల్లో నైపుణ్య కేంద్రాలు
- చైర్మన్ షేక్ అబ్దుల్‌అజీజ్ వెల్లడి
- అజెండాలపై ఏకగ్రీవ తీర్మానం



విజయవాడ(చైతన్యరథం): నగరంలోని కాళేశ్వరరావు మార్కెట్ వద్ద గల ఏపీ వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 6వ బోర్డ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రవేశపెట్టిన అజెండాలపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా పలు మేనేజింగ్ కమిటీలు, ముతవల్లీలను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పలుకు స్థలాల్లో అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు బోర్డు అంగీకరించిందని త్వరలో వాటి వివరాలను వెల్లడిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 28 ప్రదేశాల్లో తాలిం ఏ హునర్ పేరుతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. పలుచోట్ల జరిగిన అక్రమ ఆక్రమణల విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. వక్ఫ్ ఆస్తులను కాపాడుతూ వాటి ద్వారా సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులను చేపడతామని తెలిపారు. వక్ఫ్ బోర్డ్ కార్యకలాపాలను మరింత పారదర్శకంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బోర్డ్ సభ్యులైన ఎమ్మెల్సీ మొహమ్మద్ రుహుల్లా, ఎమ్మెల్యేలు మొహమ్మద్ నసీర్, ఖాజా, అక్రమ్, ఇస్మాయిల్ బేగ్, ఆఫియా, ముక్రం హుస్సేన్, దావూద్ బాషా బఖావి, బేపారి జాకీర్ అహమద్ సీఈవో మహమ్మద్ అలీ వక్ఫ్, అధికారులు పాల్గొన్నారు.

## విశ్వగురుగా భారత్‌ను నిలపడమే ప్రధాని నరేంద్రమోడీ లక్ష్యం : మంత్రి అచ్చెన్నాయుడు



టెక్కలి (చైతన్యరథం): సంఘర్షణలతో ముందుకు సాగుతూ, సేవతో జీవితం గడుపుతూ, సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తూ భారత్‌ను మహా శక్తిగా నిలిపిన మహానేత నరేంద్ర మోడీ దేశానికి వరప్రసాదం అని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోడీ పుట్టినరోజు సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన అసమాన నాయకత్వాన్ని కొనియాడారు. మోడీ దూరదృష్టి వలన భారత్ నేడు ప్రపంచ వేదికపై గర్వంగా నిలుస్తోంది. గర్వకారణమైన ఆర్థిక సంస్కరణలు, పేదల సంక్షేమం, శక్తివంతమైన రక్షణ వ్యవస్థ, పారదర్శక పాలన – ప్రతి రంగంలోనూ మోడీ ఒక కొత్త యుగాన్ని ప్రారంభించారు అని ప్రశంసించారు. దేశం కోసం జీవించేవారు, ప్రజల కోసం నిద్రలేని రాత్రులు గడిపేవారు, భారతమాత పట్ల అచంచల భక్తితో పనిచేసే మహానుభావుడు నరేంద్ర మోడీ. ఆయన చేతుల్లో భారత్ సురక్షితం, శక్తివంతం, సమగ్రాభివృద్ధి వైపు దూసుకుపోతుంది అని అన్నారు. భారత్‌ను విశ్వగురుగా నిలపాలనే లక్ష్యంతో కృషి చేస్తున్న మోడీకి మరింత ఆయురారోగ్యాలు కలగాలని, దేశాన్ని ఇంకా ఎన్నో శిఖరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. మోడీ కేవలం నాయకుడు మాత్రమే కాదు ప్రతి భారతీయుడి గుండెల్లో ఒక స్ఫూర్తి, ఒక ఆరాధ్యుడు, ఒక జాతిపిత స్థాయి నాయకుడు. ఆయన నాయకత్వంలోనే భారత్ ప్రపంచానికే మార్గదర్శకత్వం వహిస్తుందని నమ్ముతున్నాను అని మంత్రి అచ్చెన్నాయుడు గర్వంగా పేర్కొన్నారు.

## అనకాపల్లిలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం



అనకాపల్లి (చైతన్యరథం): డీఎస్సీలో నూతన ఉపాధ్యాయులుగా నియామక జాబితాలో ఎంపికైన ఉపాధ్యాయులు, బుధవారం టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా చింతకాయల విజయ్‌తో కలసి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ... డీఎస్సీ నియామక జాబితాలో ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన 157 రోజులలోనే 16,347 డీఎస్సీ పోస్టులను విద్యాశాఖ మంత్రి లోకేష్ పూర్తి చేశారని పేర్కొన్నారు. అందులో 49 శాతం మహిళలకు కేటాయించారని అన్నారు. ఈ మెగా డీఎస్సీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా ఉండటానికి అనేక శక్తులు సుమారు 140 కేసులు వేసి అడ్డుకోవాలని చూసినా వాటన్నింటినీ అధిగమించి పూర్తి చేసిన ఘనత లోకేష్‌కే దక్కుతుందని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో ఒక్క ఉద్యోగం కూడా తీసుకురాలేదని విమర్శించారు. నమ్మకమైన నాయకత్వంతోనే యువతకు భరోసా కలుగుతుందని, ఇచ్చిన మాట ప్రకారం 20 లక్షల ఉద్యోగాలను పూర్తి చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. మన ప్రాంతానికి స్టీల్ ప్లాంట్, గూగుల్ డేటా సెంటర్ తీసుకురావడంలో లోకేష్ సత్తా చూపించారని ప్రశంసించారు. నర్సీపట్నం ప్రాంతం అభివృద్ధికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు కృషి ఎంతో ఉందని, సంవత్సరం ఆరు నెలల కాలంలోనే నియోజకవర్గానికి 31 కోట్లు, మున్సిపాలిటీకి 22 కోట్లు తీసుకురావడంలో ఆయన పాత్ర విశేషమన్నారు.

## హోం మంత్రి సమక్షంలో టీడీపీలోకి చేరికలు



పాయకరావుపేట (చైతన్యరథం): అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలానికి చెందిన పలువురు వైకాపా నేతలు హోం మంత్రి వంగలపూడి అనిత సమక్షంలో తెదేపాలో చేరారు. వారందరికీ హోంమంత్రి అనిత కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెదేపాలో చేరిన వారిలో వైకాపాకు చెందిన వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు, మాజీ ఎంపీపీ బొలిశెట్టి శారదాకుమారి, ఎస్.రాయవరం ఎంపీపీ కేశిబోయిన వెంకటలక్ష్మి, వైకాపా జిల్లా కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి పనిచేయాలని సూచించారు.

## యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

●శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్




శ్రీకాకుళం (చైతన్యరథం): యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి అని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ పేర్కొన్నారు, బుధవారం శ్రీకాకుళం నగరంలో స్థానిక జిల్లా పారిశ్రామిక శిక్షణ కళాశాలలో నిర్వహించిన కాన్వకేషన్ 2025లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా ప్రభుత్వ ఐటిఐ లో చదువుతున్న విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా అవకాశాలను అందిపుచ్చుకోవడం అభినందనీయమని అన్నారు మరింత నైపుణ్యత యువత కందిపుచ్చుకొని అన్ని ప్రముఖ సంస్థలలో ఉద్యోగాలను పొందాలని శ్రీకాకుళం జిల్లా వెనుకబాటుతనాన్ని రూపుమాపేందుకు ముందుకి కృషి చేయాలని యువతకు పిలుపునిచ్చారు ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా పారిశ్రామిక అధికారులు శిక్షణ సంస్థ నిపుణులు పాల్గొన్నారు.

## నూజివీడులో పర్యటించిన మంత్రి కొలుసు పార్థసారథి



నూజివీడు (చైతన్యరథం): నూజివీడు పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న సమస్యలను మహిళలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వర్షం వస్తే తాము ఇబ్బందులు పడుతున్నామని, ఇళ్లలోకి వరద నీరు వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన మంత్రి పార్థసారథి సమస్యల పరిష్కారానికి వెంటనే రూ.25 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి పనులను ప్రారంభించాలని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు సూచించారు.

## ఆరోగ్య శిబిరాలతో మహిళలకు మరింత ఆరోగ్య రక్షణ



చీపురుపల్లి (చైతన్యరథం): స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరాలతో మహిళలకు మరింత ఆరోగ్య రక్షణ కలుగుతుందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా మహిళల ఆరోగ్య రక్షణ కోసం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 02 వరకు మెడికల్ క్యాంపును చీపురుపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మల్లిక్‌నాయుడు మాట్లాడుతూ... ఆరోగ్య శిబిరంలో మహిళలు, చిన్నారులకు వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడంతో పాటు, అవగాహనను కార్యక్రమాన్ని నెల రోజులపాటు నిర్వహిస్తున్నారని అన్నారు. మహిళలకు అధిక రక్తపోటు, డయాబెటిస్, క్యాన్సర్ వంటి వ్యాధుల స్క్రీనింగ్తో పాటు రక్తహీనత, క్షయ మొదలైన వాటికి వైద్య పరీక్షలు నిర్వహించనున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సుస్థిరాభివృద్ధికి కూటమి ప్రభుత్వకృషి అమోఘం

●రాజవొమ్మంగి సొసైటీ అధ్యక్షులుగా ముప్పన కేశవ్

●కార్యకలాపాల్లో పూర్తి పారదర్శకత ఉండాలి

●రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ ఛైర్‌పర్సన్ శిరీషదేవి విజయ్ భాస్కర్



రంపచోడవరం (చైతన్యరథం): రైతన్నల సంక్షేమం కోరే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ ఎం.శిరీష దేవి విజయ్‌భాస్కర్ అన్నారు. రాజవొమ్మంగి జయలక్ష్మి థియేటర్‌లో బుధవారం పీఏసీఎస్ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం కాళ్ళకూరి సుందరం, మండలపార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఇండస్ట్రీస్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ గొల్ల పూడి పెద్దిరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అభిమానులు ఆమెను గజమాలతో సన్మానించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా రైతులకు అన్ని రకాల మేలు చేయాలన్నారు. ఆయా సంఘాల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తూ సకాలంలో తిరిగి కట్టేలా చర్యలు చేపట్టాలని కోరారు. సొసైటీలలో సభ్యులు సంఖ్య కూడా పెంచుతూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ సొసైటీల ద్వారా ఎరువులు, విత్తనాలు, పంట కొనుగోలు కూడా చేపట్టేలా చర్యలు తీసుకుంటే రైతులకు ఉపయోగంగా ఉంటుందన్నారు. అలాగే రైతులు తీసుకున్న రుణాలు చెల్లింపులు విషయంలో చాలా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. మొండి బకాయి పద్దులపై ప్రత్యేక దృష్టి పెట్టి సొసైటీలు సుస్థిర, ఆర్థికాభివృద్ధి చెందేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని కోరారు. అలాగే నూతనంగా ఎన్నికైన సొసైటీ అధ్యక్షులు ముప్పన డింబకేశవను శాలువాతో సన్మానించారు. కార్యవర్గం గత పాలకవర్గం కంటే మెరుగ్గా పాలన సాగించాలన్నారు. రైతుల అభివృద్ధే ప్రధానధ్యేయంగా ముందుకు సాగాలని సూచించారు.

## ఇచ్ఛాపురంలో 11 కిలోల గంజాయితో ఇద్దరు అరెస్ట్

ఇచ్ఛాపురం (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ వద్ద 11 కిలోల గంజాయితో ఇద్దరు వ్యక్తులు పట్టుబడినట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు తెలిపారు. తమిళనాడు రాష్ట్రం తుత్తుకోడి పట్టణానికి చెందిన కందశివ ముత్తుకుమార్, కపిల్ దేవ్ మరియప్పన్ కలసి ఒడిశా వెళ్లి గంజాయిని కిలో రూ.3వేలు చొప్పున కొనుగోలు చేసి, వాటితో ఇచ్ఛాపురం వరకు బస్సులో వచ్చారు. రైలులో తమిళనాడు వెళ్లేందుకు చేస్తున్న ప్రయత్నం లో పట్టుబడ్డారని సీఐ తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# విజయవాడ ప్రతిష్ఠని పెంచేలా విజయవాడ ఉత్సవ్

**•వైసీపీ నాయకుల కుట్రలు బట్టబయలు చేసిన ఎంపీ కేశినేని శివనాథ్**



విజయవాడ (చైతన్యరథం): బెజవాడ కనకదుర్గమ్మ వారి అనుగ్రహం, మచిలీపట్నం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు, గొల్లపూడి రైతుల సహకారం వుండగా వైసిపి నాయకులు కుట్రలు, కుయుక్తులు, డ్రామాలు సాగవని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. క్రిమినల్ చర్యలు అలవాటుగా మారిన వైసిపి నాయకుల కోసం మంత్రి నారా లోకేష్ రెడ్‌బుక్ 2.0 ప్రారంభించాలని ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. ది సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సంస్థ విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా గొల్లపూడిలో నిర్వహించాలనుకున్న ఎగ్జిబిషన్‌ను అడ్డుకునేందుకు దొంగ సంతకాలతో కోర్టును తప్పు దారి పట్టించారని మండిపడ్డారు. బుధవారం గొల్లపూడి రైతులు మధ్యాహ్నం డివిజన్ బెంచ్ లో రివ్యూ పిటిషన్ వేయటం జరిగిందన్నారు. ఉత్సవాలకు కోర్టు అనుమతి ఇచ్చిందని, జడ్జిమెంట్ కాపీ వచ్చిన తరవాత పూర్తి వివరాలు తెలియజేస్తామన్నారు. తమకి అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం విజయవాడ ఉత్సవ్ ఆ స్థలంలో జరుపుకోవచ్చనని కోర్ట్ తెలిపిందన్నారు. 56 రోజుల తర్వాత ఆ స్థలం దేవాలయానికి అప్పచెప్పాలందన్నారు. నగరవాసుల ఆనందంతో పాటు నగరాభివృద్ధి చూసి కడుపు మంటతో రగిలే వైసిపి నాయకులు విజయవాడ ఉత్సవ్‌ను అడ్డుకునేందుకు చేసిన కుట్రలు, కుయుక్తులు, దుర్మార్గపు చర్యలు ఎంపీ కేశినేని శివనాథ్ బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం వెల్లడించారు. గొల్లపూడిలో ఎగ్జిబిషన్ ఏర్పాటును అడ్డుకునేందుకు వైసీపీ నాయకులు కోర్టును ఏ విధంగా తప్పు దారి పట్టించారో సాక్ష్యాలతో సహ బయటపెట్టారు. ఆ దేవాలయ భూములకు సంబంధించిన రైతులను మీడియాతో మాట్లాడించారు. తమ సంతకాలను ఫోర్జరీ చేసి వాళ్లు కోర్ట్‌లో కేసు వేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... విజయవాడ ఉత్సవ్ అనే ఒక కార్యక్రమం విజయవాడ నగరవాసుల కోసం విజయవాడ నగరవాసుల చేత ప్రారంభించబడిందన్నారు. విజయవాడ కళలకు సాంస్కృతిక రాజధాని ... దసరా సందర్భంగా విజయవాడ వచ్చే భక్తులకి వినూత్నంగా అధ్యాత్మిక, సాంస్కృతిక, సాంఘిక, జానపద కళలతో వినోదం పంచే విధంగా విజయవాడ ఉత్సవ్ వుండనుందన్నారు. విజయవాడ నగరం ప్రతిష్ట పెంచేందుకు ఒక ఉత్సవ కార్యక్రమాన్నిపెట్టి నగర వాసుల్లో ఒక ఆనందం తీసుకురావటం జరిగిందన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో ప్రజలతో దారుణంగా తిరస్కరించబడిన దేవినేని అవినాష్, వెల్లంపల్లి శ్రీనివాస్, పేర్నినాని స్వార్థ రాజకీయంతో విజయవాడ ఉత్సవ్ గురించి అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

# టిడ్కో ఇళ్ల సముదాయాలను పరిశీలించిన మంత్రి నారాయణ

ఏలూరు (చైతన్యరథం): రాష్ట్రంలో పేదలకు జూన్ నాటికి పూర్తిస్థాయిలో టిడ్కో ఇళ్లు అందిస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. స్థానిక పోణంగిలోని టిడ్కో గృహాల సముదాయాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 160 ప్రదేశాలలో టిడ్కో గృహాల సముదాయాలను నిర్మిస్తున్నామన్నారు. వాటిలో 80 ప్రాంతాలలో పనులు పూర్తి దశలో ఉన్నాయన్నారు. 430, 365 చదరపు అడుగుల విస్తీర్ణం గల టిడ్కో గృహాలను డిసెంబర్ నాటికి పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. 2026 మార్చి, జూన్ నాటికి మిగిలిన ఇళ్లను పూర్తిచేసి, లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. టిడ్కో ఇళ్ల కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, అధికారులు ఉన్నారు.



# పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**• మచిలీపట్నంలో పారిశుధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన మంత్రి కొల్లు**



మచిలీపట్నం (చైతన్యరథం): పారిశుధ్య కార్మికులు నిరంతరం శ్రమిస్తూ ప్రజలందరి ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రశంసించారు. బుధవారం మధ్యాహ్నం నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో రాష్ట్ర మంత్రి 6 లక్షల రూపాయల విలువచేసే కొబ్బరి నూనె, డిటర్జెంట్ సబ్బులు, చెప్పులు అప్రాన్‌లు కలిగిన సంచులను పారిశుధ్య కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ... పారిశుధ్య కార్మికులు చేసే సేవలు అమూల్యమని, ప్రజలందరూ ఆరోగ్యంగా తిరుగుతున్నారంటే అందుకు ప్రధాన కారణం పారిశుధ్య కార్మికులు నిరంతరం వీధులు, మురికి కాలువలు శుభ్రపరచడం వల్లనే అన్నారు. కార్మికులు తెల్లవారుజాముననే లేచి, విధులన్నీ ఊడ్చి చెత్తాచెదారం తొలగించి, ప్రోగు చేసి డంపింగ్ యార్డ్‌కు తరలించడం జరుగుతుందన్నారు. గతంలో కార్మికుల న్యాయమైన కోరికలు తీర్చేందుకు చేసే పోరాటంలో తాము కూడా భాగస్వాములయ్యామన్నారు. అందుకే వారి పట్ల ఎంతో శ్రద్ధతో వేతనాలను సకాలంలో చెల్లిస్తున్నామన్నారు. ఇదివరకు లక్ష టన్నులకు పైగా చెత్త పేరుకుని పోయి కొండలాగా తయారయిందన్నారు. గత సంవత్సరం అక్టోబర్ 2వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆ డంపింగ్ యార్డ్‌ను చూసి చెత్తాచెదారాలను తొలగించాలని సూచించారన్నారు. వారి సూచనల మేరకు ఒక్కొక్కటి 1.15 కోట్ల రూపాయల వ్యయంతో రెండు కాంప్యాక్టర్లను కొనుగోలు చేసి చెత్తను తొలగించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఇటీవల పురపాలక శాఖ మంత్రి మచిలీపట్నంకు వచ్చిన సందర్భంలో డంపింగ్ యార్డ్‌ను చూసి అవసరమైతే మరొక కాంప్యాక్టర్‌ను కూడా మంజూరు చేస్తామని చెప్పారన్నారు. ప్రతిరోజు సేకరించే చెత్త 70 టన్నుల వరకు ఉంటుందని, మొత్తం మూడు కంపాక్టర్లతో ఏ రోజుకు ఆ రోజు చెత్తను పూర్తిగా తొలగించుకొని నగరంలో చెత్త సమస్య లేకుండా తొలగిపోతుందన్నారు. అధునాతన పరికరాలు వస్తున్నాయని వాటితో కూడా త్వరితగతిన చెత్తను తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. నగరంలో చాలా చోట్ల మురికి కాలువలు పూడిపోయి ఉన్నాయని, మొత్తం మీద 122 చోట్ల కాలువలు మధ్యలో ఆగిపోయాయని, పూర్తిస్థాయిలో వాటి నిర్మాణం చేపట్టుటకు 130 కోట్ల రూపాయల బడ్జెట్ అవసరం ఉందని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ ప్రస్తావించారని ఇందుకోసం తొలి దశలో 13 కోట్ల రూపాయలు బడ్జెట్ నిధులు కేటాయిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. ఆ నిధులతో త్వరలో మురికినీటి కాలువ నిర్మాణ పనులు చేపడతామన్నారు. మురికి నీటిని శుద్ధి చేసి శుద్ధ జలంగా తయారు చేసే సివరేజ్ ప్లాంట్లను 73 కోట్ల రూపాయలతో నిర్మించుటకు టెండర్లు మొదటి దశలో పిలిచామని, సరిగా లేకపోవడంతో వాటిని రద్దు పరచామని, మరల టెండర్లు పిలుస్తున్నామన్నారు. నగరం అభివృద్ధికి అన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు.

# అనంత విశ్వానికి సృష్టికర్త శ్రీ విశ్వకర్మ



మచిలీపట్నం (చైతన్యరథం): సమాజ నిర్మాణానికి 5 వృత్తులను కల్పించిన ఆరాధ్యదైవం శ్రీ విశ్వకర్మ అని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కొనియాడారు. తశ్రీ విశ్వకర్మ జయంతి పురస్కరించుకొని నగరంలోని విశ్వబ్రాహ్మణ కాలనీలో గల శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయంలో మంత్రి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు మంత్రికి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... శ్రీ విశ్వకర్మ అనంత విశ్వానికి సృష్టికర్త అని, సమాజ నిర్మాణంలో 5 వృత్తులు ఉండాలని వాటిని ఏర్పరిచారన్నారు. ఆయన మనందరికీ ఆరాధ్య దైవం అన్నారు. వారి జయంతిని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున రాష్ట్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ రోజున అందరము ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించుకుంటున్నామన్నారు. అందరికీ స్వామివారి ఆశీర్వచనాలు అందాలని కోరుకుంటున్నానన్నారు. ఆధునిక సాంకేతిక పద్ధతులను ప్రతి ఒక్కరూ తెలుసుకొని అన్ని వృత్తులు వారు వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఇవాళ బహుళ జాతి సంస్థలు ముందుకు వచ్చాయని దానికి తగిన విధంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎం ఎస్ ఎం ఈ, కేంద్ర ప్రభుత్వం, బ్యాంకు పథకాల సహకారంతో మరింత వృద్ధిలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డయేరియా బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

**•ఏ సమయంలోనైనా తనను సంప్రదించవచ్చన్న ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): ప్రభుత్వాస్పత్రిలో డయేరియా బాధితులను బుధవారం రాత్రి గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పరామర్శించారు. బాధితులు ఎక్కడి నుంచి వచ్చారు? ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందనే విషయాలను ఆస్పత్రి సూపరింటెండెంట్ యశస్వీ రమణను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ... గుంటూరు నగరంలో తాగునీటిని అంచెలంచెలుగా శుద్ధి చేస్తున్నామని తెలిపారు. తక్కెళ్లపాడు వాటర్ హెడ్స్ నుంచి వచ్చే నీటిని రిజర్వాయర్ల వద్ద శుద్ధి చేస్తామని, అనంతరం ఇళ్లకు సరఫరాలో అయ్యాక శాంపిల్స్ తీసుకుంటామని వెల్లడించారు. అయితే అకాల వర్షాల కారణంగా రోగాలు ప్రబలుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. ఆస్పత్రిలో ప్రతి ఒక్కరిపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని ఈ సందర్భంగా సూపరింటెండెంట్ యశస్వీ రమణకు ఎమ్మెల్యే నసీర్ సూచించారు. ఏ సమయంలోనైనా తనను సంప్రదించవచ్చని తెలిపారు.

# వైసీపీ అసత్య ప్రచారాలు నమ్మొద్దు




భీమవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంపై వైకాపా నేతలు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. గత మంగళవారం నిర్వహించిన భీమవరం ఏఎంసీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో వారు మాట్లాడారు. అధికారంలో ఉన్నా.. లేకున్నా ప్రజల్ని భయపెట్టడమే జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలను చూసి ఆ పార్టీ నాయకులు తట్టుకోలేకపోతున్నారన్నారు. జగన్ను నమ్మి మరోసారి మోసపోయే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలెవరూ లేరన్నారు. కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు లభిస్తుందని, ఎవరూ నిరాశ చెందవద్దన్నారు. ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ.. వ్యవసాయంలో ఆధునిక యంత్రాల వినియోగాన్ని పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రైతులకు వాటిని పెద్ద ఎత్తున అందిస్తోందన్నారు. ఎంపీ పాకా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. చిన్న వర్షానికే రోడ్లు మునిగిపోవడం, డ్రెయిన్లలో నీరు పారకపోవటం వంటి సమస్యలపై డివిజన్ వారీగా సమగ్రంగా రివ్యూ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... "నేను ఎన్నిసార్లు డీసిల్టేషన్ పనులు చేయాలని హెచ్చరించినా అధికారులు నిర్లక్ష్యం వహించడం వలన ఒక గంట వర్షానికే నగరం మునిగిపోయింది. అర్హత లేని కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి, పనులు ప్రారంభించకపోవడం అభివృద్ధికి అడ్డంకిగా మారింది. నేను శంకుస్థాపన చేసిన తర్వాత కూడా పనులు మొదలు కాకపోవడం ప్రజాప్రతినిధుల అవమానించటమేనని" ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వలన వర్షం పడిన ప్రతిసారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీని వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. ప్రజల కోసం పనిచేయడమే మన ప్రధాన ధ్యేయం. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యల పరిష్కారానికి జవాబుదారులుగా ఉండాలి" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హితవు పలికారు. అదే విధంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎక్కడా మంచినీటి సరఫరా సమస్యలు లేకుండా చూడాలని, శివారు ప్రాంతాల్లో వీధి దీపాలు తప్పనిసరిగా వెలిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశించారు. ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కరించుకుంటూ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ప్రతిఒక్కరి సంపూర్ణ ఆరోగ్యం

మంగళగిరి (చైతన్యరథం): స్వచ్ఛత హీ సేవ 2025 కార్యక్రమాన్ని మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. నగర పాలక సంస్థ కమిషనర్ అలీమ్ బాషాతో పాటు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి మరియు నగరపాలక సంస్థ సిబ్బంది, కాలేజ్ విద్యార్థులు, స్కూల్ విద్యార్థులు, మెప్మా సిబ్బంది డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు స్వచ్ఛ అంబాసిడర్లు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత హీ సేవ- అవగాహన ప్రారంభోత్సవం పెద్ద ఎత్తున బుధవారం ప్రారంభిచారు. స్వచ్ఛతా హీ సేవ-2025 కార్యక్రమంలో భాగంగా మంగళగిరి పట్టణంలోనీ ఎయిమ్స్ బ్రిడ్జ్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. క్లీన్లీనెస్ టార్గెట్ యూనిట్ లో భాగంగా ఎర్రబాలెం - సబ్ స్టేషన్ రోడ్‌లోని నిల్వ ఉన్న చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. రత్నాల చెరువులోని ట్రాన్స్ఫారం పాయింట్ ను శుభ్రం చేశారు. అలాగే కళా వేదిక నందు హెల్త్ క్యాంప్ నిర్వహించి మంగళగిరి జోన్ - 2లోని 153మంది పారిశుద్ధ్య కార్మికులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది. అందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ పాటించారు. సచ్ఛతా హి సేవ ర్యాలీ నిర్వహించారు.

## ట్రై సైకిళ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): ప్రత్యేక అవసరాలు గల వారికి రూ.12.60 లక్షల విలువ గల బ్యాటరీతో నడిచే 21 ట్రై సైకిళ్లను ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అందజేశారు. సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో యార్లగడ్డ పర్యటించిన సమయంలో ప్రత్యేక అవసరాలు గలవారు తమకు ట్రైసైకిళ్ళు ఇప్పించాలని యార్లగడ్డ ను కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వెంకట్రావ్ వీరికి ట్రై సైకిళ్ళు మంజూరు అయ్యేలా తగు చర్యలు తీసుకువాలని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ట్రై సైకిళ్లు అవసరమైన వారి వద్ద దరఖాస్తులు సేకరించిన ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది సేకరించిన దరఖాస్తులకు ఎమ్మెల్యే యార్లగడ్డ సిఫారసు లేఖ ను జత చేసి ఈ దరఖాస్తులను వికలాంగుల సంస్థకు పంపించి వీరికి ట్రై సైకిళ్ళు మంజూరు చేసే వరకు నిరంతరాయంగా సంప్రదిపులు జరిపారు. ఎమ్మెల్యే సిఫార్సు మేరకు బాపులపాడు మండలంలో ఇద్దరికీ, విజయవాడ రూరల్ మండలంలో ముగ్గరుకి, గన్నవరం మండలంలో 13 మందికి, ఉంగుటూరు మండలంలో ముగ్గరుకి మొత్తం 21 మందికి ఒక్కొక్కటి రూ. 60 వేల విలువ చేసే బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్ళను వికలాంగుల సంస్థ మంజూరు చేసింది. ఈ మేరకు బుధవారం సాయంత్రం ఎనికేపాడులోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే వెంకట్రావు లబ్ధిదారులకు ట్రై సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావ్ మాట్లాడుతూ... ప్రజల అవసరాలను తీర్చడంలో కుటమి ప్రభుత్వం ఎల్లప్పుడు ముందంజలో ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజల ఆశయాలు ఆకాంక్షల మేరకు తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

## మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మంత్రి గొట్టిపాటి

**●మహిళల అభ్యున్నతే టీడీపీ ధ్యేయం : చీఫ్ విప్ జీవి**

**●మహిళలకు ఆర్థిక భారం తగ్గించే దిశగా కూటమి ప్రభుత్వం : మహిళా కమిషన్ చైర్మన్ శైలజ**



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలు విజయవంతం అయిన నేపథ్యంలో బుధవారం వినుకొండ పట్టణం నరసరావుపేట రోడ్‌లోని గంగినేని కళ్యాణ మండపంలో శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "సూపర్ సిక్స్- సూపర్ హిట్" స్త్రీ శక్తి విజయోత్సవ సభ నిర్వహించారు. శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, విశిష్టాథితులుగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ, మాజీ ఎమ్మెల్యే నన్నపనేని రాజకుమారి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డ్వాక్రా సంఘాలకు రుణాల నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన 51.75 కోట్ల రూపాయల మెగా చెక్కును, 5 కోట్ల రూపాయల స్త్రీ నిధి చెక్కులను నేతల చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ... ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిన్నర కాలంలోనే సూపర్ సిక్స్ హామీలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఆడబిడ్డలను ఆర్థికంగా సామాజికంగా పైకి తీసుకువెళ్లి వాళ్ళ కాళ్లపై వాళ్లు నిలబడి వ్యాపారాలు చేసుకొని ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని తెలిపారు. మహిళా సాధికారతను దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేశారని అన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో ఉచిత బస్సు పథకం ఉన్నప్పటికీ మన రాష్ట్రంలో సక్సెస్ అయిన విధంగా ఏ రాష్ట్రంలో లేదని స్పష్టం చేశారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు సౌకర్యం ఎలా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకు వెళ్లేందుకు సీఎం చంద్రబాబు కృషి ఎనలేనిదన్నారు. స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకాన్ని మహిళలకు మరింత సౌకర్యంగా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 3వేల ఎలక్ట్రికల్ బస్సులను సిద్ధం చేస్తుందన్నారు. వచ్చే ఐదేళ్లలో 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ఏడాది కాలంలో 23 వేల ఉద్యోగాలు నిరుద్యోగులు కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి దిశగా పయనిస్తా ఉంటే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నేతలు విషం చిమ్మటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తున్నారని వైసిపి చేస్తున్న ప్రచారం అవాస్తమన్నారు. విద్యా వ్యవస్థను సర్వనాశనం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. 2014-19 లో చంద్రబాబునాయుడు మిగులు విద్యుత్ని అప్పజెప్పిపోతే అసమర్థ వైసిపి పాలనలో 9 సార్లు కరెంటు బిల్లులు పెంచి ప్రజలను దోచుకుని అరాచక పాలనతో రాష్ట్ర అభివృద్ధిని 20 ఏళ్లకు వెనక్కి నెట్టారని అన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని, అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సగం హక్కు కల్పించాలని, ఆయన స్ఫూర్తితో చంద్రబాబు నాయుడు మహిళల సాధికారత సాధించేలా స్త్రీ శక్తి పథకం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ప్రతి మహిళ ఆర్థికవేత్త కావాలన్నదే సీఎం చంద్రబాబు ఆశయమని, వెలుగు సంఘాల ద్వారా మహిళా సంఘాలను ఏర్పాటుచేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. స్త్రీ శక్తి, తల్లికి వందనం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ఆదుకోవడం జరిగిందన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా వినుకొండ నియోజకవర్గంలో సుమారు మూడు లక్షల మంది మహిళలు వినియోగించుకోవడం జరిగిందని, రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ నెలకు 2500 కోట్లు ఖర్చు చేసి మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. గత వైసిపి పాలనలో జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని గంజాయి గుట్కామయం చేయడమే కాక మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగాయన్నారు. ఏడాదిన్నర కూటమి పాలనలో రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా మార్చడమే కాక మహిళా అభివృద్ధికి చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నారు అన్నారు. సంక్షేమం అభివృద్ధి చంద్రబాబుకు రెండు కళ్ళుగా భావిస్తారని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. పథకాల అసాధ్యమని ప్రతిపక్షాలు హేళన చేసిన అవన్నీ అమలు చేయడంతో నేడు సూపర్ సిక్స్ - సూపర్ హిట్ అయ్యాయని ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో పి -4 ద్వారా శివశక్తి ఫౌండేషన్ చైర్ పర్సన్ లీలావతి ఆధ్వర్యంలో 100 పేద కుటుంబాలను దత్తత తీసుకోవడం అభినందనీయమన్నారు. వినుకొండకు శాశ్వతంగా తలనీటి సమస్యను పరిష్కరించడంతోపాటు, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, ఘాట్ రోడ్డు, ఎన్ఎస్పి స్థలంలో టీడీపీ కళ్యాణ మండపం, షాపింగ్ కాంప్లెక్స్, ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శైలజ, శివశక్తి ఫౌండేషన్ చైర్ పర్సన్ గోనుగుంట్ల లీలావతిలు మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక భారం తగ్గించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం మహిళల్లో ఆదాయం గౌరవాన్ని పెంచుతుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ప్రతి మహిళకు 1500 నుండి 3000 వరకు ఆదాయం అవుతుందని అందుకు మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్, జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పారిశ్రామికాభివృద్ధి- యువతకు ఉపాధి కల్పనే ధ్యేయం



గుంటూరు (చైతన్యరథం): రాష్టంలో నూతన పరిశ్రమలను స్థాపించేందుకు యువత ముందుకు రావాలని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ దేగల ప్రభాకర్ పిలుపునిచ్చారు. బుధవారం ఏపిఐడిసి కార్యాలయంలో నిర్వహించిన బోర్డు మీటింగ్‌లో చైర్మన్ దేగల ప్రభాకర్ పాల్గొన్నారు. నూతనంగా ఏపిఐడిసిలో నూతనంగా నియమించబడిన డైరెక్టర్లను చైర్మన్ అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పరిస్థితి మారిపోయిందన్నారు. రాష్ట్రమంతటా పారిశ్రామిక అనుకూల వాతావరణం ఏర్పడిందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ మొదలైందన్నారు. దాంతోపాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం భారీ రాయితీలు ఇచ్చి ప్రోత్సాహిస్తోందన్నారు. రాష్టంలో నిరుద్యోగాన్ని నిర్మూలించి ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు రాయితీపై పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తుందన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత ఉద్యోగాల కోసం కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో ఇబ్బందులను పారిశ్రామిక రంగం ఎదుర్కొందని, యాజమాన్యాలు నష్టాల ఊబిలో కూరుకు పోయాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్టంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నాయని తెలిపారు.

# సరస్వతీ నిలయాల సమాహారం ఆత్మకూరు

## గురుకుల పాఠశాలలో విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉన్నారు. ఆరోగ్యభద్రతకు మెరుగైన చర్యలు

### రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడి



నెల్లూరు, ఆత్మకూరు నియోజకవర్గంలో పెద్దఎత్తున విద్యాలయాలను నెలకొల్పి సరస్వతీ నిలయాలకు కేంద్రంగా తీర్చిదిద్దామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. మంగళవారం ఉదయం ఆత్మకూరు ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలను మంత్రి సందర్శించారు. గురుకుల పాఠశాలలోని హాస్టల్ గదులు, భోజనశాలను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. హాస్టల్‌లో వసతి, భోజనం, పరిశుభ్రత మొదల్కెన అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య సమాచారాన్ని మంత్రికి వైద్యులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మీడియాతో మాట్లాడుతూ గతవారం రోజుల క్రితం గురుకుల పాఠశాలలో జ్వరాలు ప్రబలిన వెంటనే జిల్లా యంత్రాంగం అప్రమత్తమై విద్యార్థులకు వైద్యసేవలు అందించి పరిస్థితిని చక్కదిద్దినట్లు చెప్పారు. ప్రస్తుతం విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉన్నారని, తిరిగి పాఠశాలకు వస్తున్నారన్నారు. ఆత్మకూరు జిల్లా ఆసుపత్రిలో నిరంతరం వైద్యులు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వైద్య చికిత్స అందించారన్నారు. కొంతమంది విద్యార్థులకు భరోసా కల్పించేందుకు అన్ని రకాల మందులు ఇచ్చి తమ తల్లిదండ్రుల వద్దకు పంపించినట్లు చెప్పారు. గురుకుల పాఠశాలలో ఏ ఒక్క విద్యార్థికి కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వపరంగా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు మంత్రి వివరించారు. వైద్యుల సూచనల మేరకు తాజా కూరగాయాలు, ఆకుకూరలతో వండిన ఆహార పదార్థాలను, పాలను కూడా ప్రతిరోజూ అందిస్తున్నట్లు చెప్పారు. ఎక్కడా రాజీ పడకుండా విద్యార్థుల ఆరోగ్యభద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేసి స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ వున్న డంపింగ్ యార్డును ఊరికి దూరంగా ఏర్పాటుచేసిన డంపింగ్‌యార్డుకు తరలించేలా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ప్రహరీగోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. సోలార్‌హీటర్లు కూడా ఏర్పాటుచేసే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు.

#### అగ్రభాగాన ఆత్మకూరు

బాలికల విద్యాభివృద్ధికి కృషి చేస్తూ పెద్దఎత్తున ప్రభుత్వ విద్యాలయాలను నెలకొల్పి ఆత్మకూరు నియోజకవర్గాన్ని సరస్వతీ నిలయంగా మార్చినట్లు చెప్పారు. బీసీ, ఎస్సీ, ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలు, కళాశాలలను తమ హయాంలోనే ఏర్పాటు చేసినట్లు మంత్రి గుర్తుచేశారు. 1వ తరగతి నుంచి పదో తరగతి వరకు ఆత్మకూరు నియోజకవర్గంలో 31 వేల మందికి పైగా విద్యార్థులు ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుకుంటున్నారన్నారు. 408 అంగన్వాడి కేంద్రాలు పని చేస్తున్నాయన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో రెండు మోడల్ స్కూల్స్, గురుకుల రెసిడెన్షియల్ విద్యాలయం, బాలికల రెసిడెన్షియల్ విద్యాలయాలు-2, బీసీ రెసిడెన్షియల్-1, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ -1, గవర్నమెంట్ ట్రైబల్ డిపార్ట్మెంట్ ప్రైమరీ స్కూల్ - 1, కెజిబివి- 2,



మండల పరిషత్, జిల్లాపరిషత్ పాఠశాలలు-391, నవోదయ విద్యాలయం, ప్రైవేట్ (అన్‌ఎయిడెడ్) - 44, స్టేట్ గవర్నమెంట్ పాఠశాలలు-3 ఉన్నాయని, మోడల్ స్కూల్, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్లు, పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలు ఉన్నాయని మంత్రి వివరించారు. సీఎం హామీ మేరకు స్కిల్ డెవలప్మెంట్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఆనం పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని విప్లవాత్మక సంస్కరణలతో ముందుకు తీసుకెళ్తూ, ప్రతి విద్యార్థికి కూడా నాణ్యమైన విద్య, భోజనం, విద్యాసామగ్రి అందించడమే ప్రధాన లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

# కాలుష్య రహిత సమాజం కోసం కదలిరండి

## ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ పిలుపు



కుప్పం, (చైతన్యరథం): మున్సిపాలిటీలో స్వచ్ఛ కుప్పం స్వర్ణకుప్పం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో పురవీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ స్వచ్ఛ కుప్పం దిశగా అడుగులు వేయడానికి ప్రజల సహకారం అవసరమని అందుకోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక చత్రపతి శివాజీ సర్కిల్లో పాఠశాల, కళాశాల విద్యార్థులచే కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై వివిధ రూపాల నృత్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది, ఈ కార్యక్రమంలో కడ పొలిటికల్ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కుప్పం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం, పీఎంకే ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు వివిధ పాఠశాల విద్యార్థి విద్యార్థులు ఉపాధ్యాయ బృందం ప్రజలు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం

నెల్లూరు, (చైతన్యరథం): మంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆదేశాల మేరకు, 47వ డివిజన్ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ సూచనలతోడివిజన్ ప్రధాన కార్యదర్శి కలవకుంట భాస్కర్ ధర్మవరం టీం ఆధ్వర్యంలో, వార్డు వెల్ఫేర్ సెక్రటరీ శేషమ్మ, అడ్మిన్ సుమన్ చేత ఆటో యూనియన్ సారథ్యంలో డ్రైవర్లకు వాహన మిత్ర దరఖాస్తుల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు యల్లాల మధు, వలిపి రాంబాబు, డివిజన్ ఉపాధ్యక్షులు మునిశేఖర్, గౌరవ అధ్యక్షులు సిద్ధ కళాచారి, కందుకూరు ముని రాజ, కలవకుంట సుధా, నీలకంఠ మునికృష్ణ, కంచి కృష్ణ, సునీల్ సింగ్ గౌడ్, కంచి రాధాకృష్ణ, రవి, షాయద్, మాస్ తదితరులు పాల్గొన్నారు. ధర్మవరం టీంకి ఆటో డ్రైవర్లు కృతజ్ఞతలు తెలిపారు.



# ఇక గ్రేడ్ టూ మునిసిపాలిటీగా బుచ్చిరెడ్డిపాళెం

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నివాసంలో సంబరాలు

కోవూరు, (చైతన్యరథం): 2020లో గ్రామ పంచాయతీ నుంచి నగర పంచాయతీగా అప్ గ్రేడ్ అయిన బుచ్చిరెడ్డి పాళెం పట్టణానికి కేవలం అయిదేళ్ల వ్యవధిలో గ్రేడ్ - 2 మున్సిపాలిటీ హోదా దక్కడం చాలా సంతోషంగా వుందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణం గ్రేడ్ - 2 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయిన సందర్భాన్ని పురస్కరించుకొని నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్ లోని వీపీఆర్ నివాసంలో బుచ్చి పట్టణ మున్సిపల్ ఛైర్మెన్ కౌన్సిలర్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కృషి ఫలితంగానే బుచ్చిరెడ్డి పాళెం పట్టణానికి గ్రేడ్ - 2 మున్సిపాలిటీ హోదా దక్కిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ సాధారణంగా నగర పంచాయతీలు గ్రేడ్ 3 మున్సిపాలిటీలుగా అప్ గ్రేడ్ అయ్యాక మాత్రమే గ్రేడ్ 2 హోదా వస్తుందని కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన 14 నెలల కాలంలో బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో తాగునీరు, రోడ్లు, డ్రైన్లు లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు ఎక్కువ నిధుల కేటాయింపు గ్రేడ్ 2 అప్ గ్రేడేషన్ కు దోహద పడిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణకు ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. త్వరలో కోవూరు గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయనున్నట్టు ఆమె వెల్లడించారు. గ్రేడ్-2 మున్సిపాలిటీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధుల కేటాయింపు పెరుగుతుందని తద్వారా రోడ్లు తాగు నీటి సరఫరా, పార్కులు, మెరుగైన డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటుకు వీలవుతుందన్నారు. స్మార్ట్ సిటీ, అమృత్ లాంటి సెంట్రల్ అర్బన్ డెవలెప్మెంట్ స్కీమ్స్ ద్వారా పట్టణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. గ్రేడ్-2 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయిన సందర్భంగా పట్టణ జనాభా అవసరాలకు అనుగుణంగా ప్రతి విభాగంలో కేడర్ స్టెంత్ కూడా పెంచుకునే అవకాశం వుందని



సౌకర్యాలతో పాటు పట్టణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగవుతాయన్నారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద జలాలతో సోమశిల జలాశయంలో పూర్తి స్థాయి నీటి మట్టం 74 టీఎంసీలకు చేరుకుందని సోమశిల డ్యాం భద్రతను దృష్టిలో ఉంచుకొని జలాశయ అధికారులు 10 వేల క్యూసెక్కుల నీళ్లు దిగువన వున్న పెన్నా నదిలోకి వదిలారన్నారు. కోవూరు నియోజకవర్గంలోని పెన్నా నది పరివాహక గ్రామాల పశువుల కాపర్లు మరియు జాలర్లు నదిలోనికి వెళ్లకుండా అప్రమత్తంగా వుండాలని ఆమె హెచ్చరించారు. అప్రమత్తంగా వుంటూ ఎటువంటి ఆస్థి, ప్రాణ నష్టం జరగకుకుండా చూడాల్సిందిగా అధికారులను ఆదేశించారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణ మున్సిపల్ ఛైర్మెన్ మోర్ల సుప్రజ కమీషనర్ బాలకృష్ణ బుచ్చి పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చేస్తున్న కృషిని అభినందించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రత్యేక చొరవ కారణంగానే బుచ్చి నగర పంచాయతీ గ్రేడ్ 2 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయిందన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు టీడీపీ ముఖ్య నాయకులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని అభినందించారు.

# అప్పసముద్రం ఘటనపై సీఎం చంద్రబాబు స్పందన

**బాధిత చిన్నారులకు సీఎం ఆర్థిక సాయం ఒక్కొక్కరికీ రూ.2 లక్షల చొప్పున చెక్కులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వెల్లడి**



ఉదయగిరి, (చైతన్యరథం): ఉదయగిరి మండలంలోని అప్పసముద్రం గ్రామంలో ఇటీవల వినాయక చవితి నిమజ్జన కార్యక్రమంలో చోటు చేసుకున్న విషాదకర ఘటనలో బాణాసంచా పేలుడు కారణంగా తొమ్మిది మంది చిన్నారులు తీవ్ర గాయాలకు గురైన విషయం తెలిసిందే. ఈ సంఘటనను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి, బాధిత చిన్నారుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేశారు. ఆ మేరకు బాధిత చిన్నారులందరికీ ఒక్కొక్కరికీ రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తు వైద్య అవసరాల విషయంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా తనవంతు సహాయం అందిస్తానన్నారు. గాయపడిన చిన్నారుల భవిష్యత్తు వైద్య అవసరాలు, ప్లాస్టిక్ సర్జరీ అవసరమైతే, ప్రభుత్వం తరపున తాను పూర్తి స్థాయిలో సహకరిస్తానని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులకు భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా చూసే విధంగా కఠిన నిబంధనలు చర్యలను తీసుకోవాలని, ఆదేశించారు. గ్రామాలలో జరిగే ఉత్సవాలలో వేడుకలలో తల్లిదండ్రులు ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి పిల్లలు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు రూ.18,61,000ల చెక్కులను పంపిణీ చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

# సర్వేపల్లి అభివృద్ధిలో పరిశ్రమల పాత్ర కీలకం

**ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**



ముత్తుకూరు, (చైతన్యరథం): స్థానిక ఈదూరు ఈశ్వరమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రూ.37 లక్షలు సీఎస్ఆర్ నిధులతో కార్గిల్ ఎడిబుల్ ఆయిల్ కంపెనీ నిర్మించిన భవిత కేంద్రం భవనాన్ని సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రారంభించారు. చిన్నారుల కోసం అవసరమైన ఫిజియోథెరపీ పరికరాలు అందించిన స్మైల్ ఫౌండేషన్ కార్యక్రమంలో కార్గిల్ ప్లాంట్ హెడ్ బాలాజీ కృష్ణమూర్తి, స్మైల్ ఫౌండేషన్ చీఫ్ మేనేజర్ షావిక్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం భవిత కేంద్రం భవనం నిర్మించిన కార్గిల్ కంపెనీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చిన్నారుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించడం అభినందనీయమన్నారు. పీ4లో భాగంగా ఇప్పటికే వల్లూరు ఎస్టీ కాలనీని కార్గిల్ కంపెనీ దత్తత తీసుకుందన్నారు. గత ప్రభుత్వంలో గిరిజనులతో పాటు నిరుపేద దళితులు, బీసీలకు ఇళ్ల నిర్మాణం విషయంలో తీరని అన్యాయం చేశారన్నారు. ఆప్షన్ 3లో భాగంగా ఇళ్ల నిర్మాణం చేపట్టి అత్యంత నాసిరకంగా పనులు చేసి వందల కోట్ల దోపిడీకి పాల్పడ్డారు. నేను ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా ప్రజాసమస్యలపై పోరాటమేనన్నారు. హౌసింగ్ శాఖలో జరిగిన భారీ కుంభకోణంపై ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి పోరాటం కొనసాగిస్తున్నానన్నారు.



జమ్మలమడుగు మండలం మొరగుడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపును ప్రారంభించిన జమ్మలమడుగు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి

# యువతను మోసం చేసిన దుర్మార్గుడు జగన్



ఒంగోలు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని మెగా డీఎస్సీను పారదర్శకంగా నిర్వహించిందని, జగన్ ప్రభుత్వం మాత్రం నిరుద్యోగులను మోసం చేసిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించి 150 రోజుల్లో భర్తీ ప్రక్రియ పూర్తిచేయడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. మహిళలకు 50 శాతం ప్రాతినిధ్యం రావడం గర్వకారణమని తెలిపారు.టీడీపీ ప్రభుత్వ చరిత్రాత్మక నియామకాలను ప్రస్తావిస్తూ 2014%-%2019 మధ్య రెండు డీఎస్సీల్లోనే 18 వేల పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని, మొత్తం మీద చంద్రబాబు నాయుడు హయాంలో 14 డీఎస్సీల ద్వారా 1.96 లక్షల పోస్టులు భర్తీ చేసిన ఘనత టీడీపీదేనని గుర్తుచేశారు. సమగ్ర శిక్షా సొసైటీ కింద 729 నాన్-టీచింగ్ పోస్టులు, 90 మంది %గా% యువతకు ఉపాధ్యాయ నియామకాలు, 3619 మంది జూనియర్ కాలేజీ లెక్చరర్ల సేవల పునరుద్ధరణ వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. "తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే పారదర్శక నియామకాలు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించింది. ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడుతూ విద్యారంగాన్ని అభివృద్ధి చేసిన పార్టీ తెలుగుదేశమే" అని నూకసాని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థను ప్రైవేటుపరం చేయడం లేదని లీజుకు ఇస్తున్నామని తెలిపారు. హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ ను లీజుకు మాత్రమే ఇస్తున్నామని అన్నారు. ప్రైవేటుపరం అంటే ఆస్తులను అమ్ముకోవటం అని, లీజుకి అంటే ఆస్తులను రెంటుకు ఇవ్వటం అని అమ్ముకోవడం కాదని వివరించారు. ప్రైవేటుకి, లీజుకి తేడా తెలియని జగన్ ఏమనుకోవాలో అర్థం కావటం లేదని అన్నారు. యూరియా అవసరమైన రైతులకు కూటమి ప్రభుత్వం అందించేందుకు చర్యలు చేపడుతుంటే యూరియా రైతులకు అందించట్లేదని వైసిపి ఫేక్ ప్రచారాలను చేస్తుందని దుయ్యబట్టారు. ఇలాంటి అసత్య ప్రచారాలను చేస్తున్నవారిపై కూటమి ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

# సానుభూతి కోసమే భూమన డ్రామాలు

తిరుపతి, (చైతన్యరథం): అధికారంలో ఉండేటప్పుడు ఇష్టానుసారంగా అక్రమంగా అర్జించిన భూమన కరుణాకర రెడ్డి, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి టీటీడీలో జరిగిన పలు విషయాలపై జరిగిన విచారణలో చర్యలు తీసుకునే పరిస్థితి ఏర్పడడంతో సానుభూతి కోసం భూమన కరుణాకర్ రెడ్డి తనదైన శైలిలో డ్రామాలు ఆడుతున్నారని, వీటిని ప్రజలు నమ్మే ప్రసక్తే లేదని రాష్ట్ర యాదవ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, శాప్ చైర్మన్ రవినాయుడు అన్నారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో టీడీపీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భూమనను అరెస్టు చేపించుకోవడానికి సామాజిక మాధ్యమాల వేదికగా ఆయన కుమారుడు భూమన అభినయ రెడ్డి తహతహలాడుతూ పోస్టులు పెడుతున్నారన్నారు. అలిపిరి సమీపంలో శనీశ్వరుని విగ్రహం వద్దకు వెళ్లి మహావిష్ణువు అని చెబుతూ తిరుమల ప్రతిష్టతను, హిందువుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం చేశారన్నారు. ఈ విష ప్రచారాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా ప్రచారం చేయడం తీవ్ర అభ్యంతరకరంగా పరిగణిస్తున్నామన్నారు. మరోవైపు పాలకమండలి దీనిపై వివరణ ఇస్తుండగానే, కరుణాకర్ రెడ్డిపై కేసు నమోదు అయినట్లు, అరెస్టు చేసినట్లు ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు ఎవ్వరు వారి మాటలు విని పరిస్థితులలో లేరన్నారు. విసుగు చెందిన తిరుపతి ప్రజలే తమ ఓటుతో బుద్ధి చెప్పిన భూమన కుటుంబంలో మార్పు రాలేదన్నారు. కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించి ఉంటే ఈపాటికి అరెస్టు జరిగేదన్నారు. తమ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించదని, చట్ట ప్రకారం తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని అన్నారు. రూ.600 కోట్ల రూపాయల ఇంజనీరింగ్ పనులలో తనకు నచ్చినట్లుగా కాంట్రాక్టులు ఇప్పించుకుని, కోట్ల రూపాయలు కమిషన్లు దండుకోవడం ప్రజలందరికీ తెలుసన్నారు. నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, స్టేట్ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ మాట్లాడుతూ తిరుమల బ్రహ్మోత్సవాలు వచ్చిన సమయంలోనే భూమన ఇలాంటి డ్రామాలు ఆడతారని, పోయినసారి కల్తీ లడ్డుపై, ఈసారి విగ్రహాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయ లబ్ధి కోసం తహతహలాడుతున్నారన్నారు. తప్పు చేసిన వారందరికీ త్వరలోనే శిక్షలు ఉంటాయని అన్నారు. సమావేశంలో ఏపీయూఐడీసి డైరెక్టర్ పూకా విజయ్ కుమార్, తాతయ్య గుంట గంగమ్మ గుడి చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, తిరుపతి పార్లమెంటు కార్యదర్శి జశ్వంత్, రామారావు, మోహన్ పాల్గొన్నారు.




# టీడీపీ ఆదోని పట్టణ కమిటీ నియామకం



ఆదోని, (చైతన్యరథం): రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఆదోని నియోజకవర్గ పట్టణ, మండల కమిటీలను ప్రకటించామని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కమిటీలను ఎంపిక చేశామన్నారు. పట్టణ అధ్యక్షుడిగా బోయ తిమ్మప్ప, మండల అధ్యక్షుడిగా దొడ్డనకేరి శివప్ప, ఈ కమిటీ పార్టీ శ్రేయస్సు, కార్యకర్తల ఐక్యత, ప్రజలతో సత్సంబంధాలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించనుందన్నారు. వార్డు గ్రామ స్థాయి కార్యకర్తల నుండి పట్టణ స్థాయి నాయకుల వరకు ప్రతిభావంతులైన ఎంపిక చేసి కమిటీలో నియమించామన్నారు. ఎంపికైన ప్రతి సభ్యునికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. బసాపురం రామస్వామి, పెద్ద హరివనం బసవరాజు, మారుతీ రావు, పాడేగల అయ్యన్న, లోకనాథ్ రెడ్డి, సాధిక బేగం, సుబ్బు, శ్రీనివాసాచారి యువనాయకులు భూపాల్ చౌదరి, మారుతీ నాయుడు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పాడు చేసే రైతులను జైలుకు పంపండి

## పంట వ్యర్థాల కాల్చివేతపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

దేశ రాజధాని దిల్లీ, పరిసర ప్రాంతాల్లో ఏటా శీతాకాలంలో వాయు కాలుష్యం తీవ్రస్థాయికి చేరుతున్న విషయం తెలిసిందే. అదే సమయంలో పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగులబెట్టడం కూడా దీనికి కారణమనే వాదనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై తాజాగా మరోసారి విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దీనికి పాల్పడుతున్న కొంతమందిని జైలుకు పంపితేనే మిగతా వారికి గట్టి సందేశం ఇచ్చినట్లవుతుందని వ్యాఖ్యానించింది. ఈ అంశంపై అమికస్ క్యూరీ అపరాజిత సింగ్ మాట్లాడుతూ... పంట వ్యర్థాలను తగలబెట్టకుండా ఉండేందుకు రైతులకు సబ్సిడీలు, వివిధ పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. అయినప్పటికీ ఉపగ్రహాలు ఆయా ప్రాంతాల మీదుగా వెళ్లే సమయంలో కాకుండా మిగిలిన సమయాల్లో పంట వ్యర్థాలను కాల్చుకోవచ్చని అధికారులు తమకు చెప్పారనే కథనే రైతులు మళ్లీ మళ్లీ చెప్తున్నారని. న్యాయస్థానానికి వెల్లడించారు. దీనిపై ఎన్నిసార్లు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ ఫలితం లేదని పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి అధికారులు రైతులకు శిక్ష జరిమానా విధించాలనే కోణంలో ఎందుకు ఆలోచించట్లేదని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. రైతులు



మనకు అన్నం పెడుతున్నారు. కాబట్టి వారు ప్రత్యేకమైనవారని, అలా అని పర్యావరణాన్ని పాడు చేస్తుంటే చూస్తూ ఊరుకోలేం కదా? అని ప్రశ్నించింది. కొంతమందిని జైలుకు పంపితేనే మిగతా వారికి గట్టి సందేశం ఇచ్చినట్లవుతుందని తెలిపింది. పర్యావరణాన్ని కాపాడాలనే నిజమైన ఉద్దేశం మీకు ఉంటే ఇటువంటి చర్యలకు ఎందుకు దూరంగా ఉంటారని అధికారులను ప్రశ్నించింది. కొన్ని రాష్ట్రాల్లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల్లో ఖాళీలు ఉండటంపై న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసింది. దేశ రాజధాని దిల్లీలో శీతాకాలంలో గాలి నాణ్యత దారుణంగా పడిపోతుంది. దీనికి పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హరియాణాల్లో పంట వ్యర్థాల దహనమే ప్రధాన కారణంగా మారుతోంది. దీనిపై కొంతకాలంగా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది.

# దేవీ నవరాత్రికి ప్రత్యేకం



- బొమ్మల కొలువులో సైన్యాధిపతుల బొమ్మలు
- కళాకారుల్లో వెల్లివిరిసిన దేశభక్తి

దేవీ నవరాత్రులతో బొమ్మలకొలువూ మొదలవుతుంది. తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, తమిళనాడుల్లో ఈ బొమ్మల సంబరం ఎక్కువగా కనిపిస్తుంది. ఈ రోజుల్లో అమ్మవారిని పూజించడంతోబాటు దైవానికి ప్రతీకలుగా భావించే బొమ్మల్ని అందంగా అమరుస్తారు. ఈ నేపథ్యంలో తమిళనాడులో కోయంబత్తూరులో గోలు బొమ్మల సందడి మొదలైంది. వాటి అమ్మకాలు పెరిగాయి. అయితే ఈసారి తయారీదారులు ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని, త్రివిధ దళాల కమాండర్ల, సైనికుల ఆకృతి బొమ్మలను తీర్చిదిద్దారు. ఈ ప్రత్యేకత స్థానిక ప్రజలను ఆకట్టుకుంటోంది. దాంతో ఈసారి బొమ్మల కొలువు కోసం వాటిని కొనుగోలు చేస్తున్నారు. ప్రతిఏటా గోలు పూజ (బొమ్మల కొలువు) కోసం ఏటా కొత్తరకం ఆకృతుల్లో బొమ్మలు సిద్ధమవుతుంటాయి. శరవణకుమార్ అనే తయారీదారుడు మాట్లాడుతూ..” ప్రతి ఏటా నవరాత్రి సమయంలో గోలు బొమ్మల అమ్మకాలు పెరుగుతాయి. 20 ఏళ్ల నుంచి నేను ఈ వ్యాపారంలో ఉన్నాను. ఈసారి ప్రహ్లాదుడి కథను గుర్తుచేసుకునేలా అలాగే ఆపరేషన్ సిందూర్ విజయానికి గుర్తుగా భారత సైన్యానికి చెందిన త్రివిధ దళాల కమాండర్ల బొమ్మలను రూపొందించారు” అని వెల్లడించారు. వేదవల్లి ప్రాంతానికి చెందిన శ్రీరామ్ మాట్లాడుతూ.. “మా ఇంట్లో బొమ్మల కొలువు పెడుతుంటాం. ఈసారి ప్రహ్లాదుడి సెట్, భారత సైన్యానికి చెందిన కమాండర్ల బొమ్మలు ఆకట్టుకుంటున్నాయి. ఈసారి మేం వాటినే మా ఇంట్లో ఏర్పాటు చేయనున్నాం” అని చెప్పారు. పిల్లలకు రామాయణ, మహాభారత, భాగవత గాథల్ని పరిచయం చేయడానికి బొమ్మల కొలువు చక్కని వేదికని పెద్దలు చెప్తుంటారు. ఇందులో కొలువుదీర్చిన బొమ్మల ద్వారా వాళ్లు పౌరాణిక, చారిత్రక కథనాలను గుర్తుంచుకుంటారు.

# రూ. వెయ్యి కోట్ల సిండికేటు

## మాజీ సీఎం కొడుకు చైతన్య బఘేల్ నిర్వాకం



ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపేశ్ బఘేల్ కుమారుడు చైతన్య బఘేల్ మద్యం కుంభకోణం వెనుక దాదాపు రూ. 1,000కోట్ల విలువైన సిండికేట్ను వ్యక్తిగతంగా నడిపినట్లు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తులో మంగళవారం వెల్లడైంది. ఈ సిండికేట్ను నిర్వహించడానికి అప్పటి ఐఏఎస్ అధికారి అనిల్ టుటేజా, వ్యాపారవేత్త అన్వర్ ధేబర్‌లు సహకరించినట్లు ఈడీ ఆరోపించింది. ఇక్కడ వచ్చిన ఆదాయాన్ని స్థిరాస్తి వ్యాపారాలు, పార్టీ కార్యకలాపాలకు వినియోగించేవాడని అధికారులు పేర్కొన్నారు. మరికొందరు రాజకీయ నేతలకు కూడా ఈ కుంభకోణంతో సంబంధం ఉందని.. త్వరలో వారిపైనా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కేసులో మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి నిందితుల మొబైల్ ఫోన్లను పరిశీలిస్తున్నట్లు ఈడీ వర్గాలు పేర్కొన్నాయి. భూపేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రూ. 2,500 కోట్ల మద్యం కుంభకోణం జరిగిందని పలు ఆరోపణలతో కేసు నమోదు చేసిన ఈడీ ఇటీవల ఆయన నివాసంలో సోదాలు చేపట్టింది. ఆ సమయంలో అధికారులకు సహకరించక పోవడంతో చైతన్యను ఈ ఏడాది జూలై 18న అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

# ఆ మాస్టారి లెక్కలే వేరు

- పదవీ విరమణ పండుగను పక్కన పెట్టి
- పేద యువతకు సొంత డబ్బుతో పెళ్లి

ప్రతి ఒక్కరూ పదవీవిరమణను పార్టీలు, సమావేశాలతో జరుపుకుంటూ ఉంటారు. కానీ హరియాణా (Haryana) కర్నాల్ లోని ఓ ఉపాధ్యాయుడు తన పదవీవిరమణ రోజున సొంత ఖర్చులతో ఓ పేదింటి అమ్మాయికి వివాహం చేసి మంచి మనసు చాటుకున్నారు. కర్నాల్‌లోని జబాలా గ్రామానికి చెందిన సత్పాల్ బిస్లా రంగ్రూతిఖేడ్లోని ప్రభుత్వ పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేశారు. గత నెలలో ఆయన పదవీ విరమణ చేశారు. అయితే, ఈ పదవీ విరమణకు సంబంధించి ఎలాంటి వేడుకలను జరుపుకోలేదు. దానికి బదులుగా.. అదే గ్రామానికి చెందిన కిస్మత్ అనే పేద అమ్మాయికి వివాహం జరిపించారు. కిస్మత్ తండ్రి ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కుమార్తె పెళ్లి చేయలేని స్థితిలో ఉన్న ఆయనకు బిస్లా అండగా నిలిచి.. తన రిటైర్మెంట్ రోజునే ఆ అమ్మాయి పెళ్లి చేశారు. ఇందుకు అయ్యే మొత్తం ఖర్చును ఆయనే భరించారు. అంతేకాకుండా.. ఆమెకు కావాల్సిన కొన్ని వస్తువులను కూడా అందించారు. భవిష్యత్తులో ఇలానే మరికొంతమంది పేదింటి యువతుల పెళ్లిళ్లు చేయాలనుకుంటున్నట్లు బిస్లా తెలిపారు.




# ఈవీఎం బ్యాలెట్ల తయారీలో కొత్త నిబంధనలు

## మార్గదర్శకాలు విడుదల చేసిన సీఈసీ

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఈవీఎంల బ్యాలెట్ పేపర్లపై అభ్యర్థుల పేర్లు, గుర్తులతో పాటు కలర్ ఫొటోలను ఏర్పాటు చేయనుంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ఈ కొత్త నిబంధన అమలు చేయనున్నట్లు తెలిపింది. ఈవీఎం బ్యాలెట్ పేపర్ల రూపకల్పన, ముద్రణ మార్గదర్శకాలను బుధవారం ఎన్నికల సంఘం సవరించింది. ఇకనుంచి కొత్త బ్యాలెట్ పేపర్లపై అభ్యర్థుల కలర్ ఫొటోలు దర్శనమివ్వనున్నాయి. ఓటర్లు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసేందుకు కేటాయించిన స్థలంలో మూడొంతుల వరకు అభ్యర్థి ముఖాన్ని ముద్రించనున్నారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం లేకుండా గత ఆరు నెలల కాలంలో తీసుకువచ్చిన 28 మార్పుల్లో తాజా నిర్ణయం కూడా భాగమని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే అభ్యర్థుల సీరియల్ నంబర్లను 30 ఫాంట్ సైజ్‌లో ముద్రించనున్నారు. అభ్యర్థుల పేర్లు, నోటా ఆప్షన్‌కు కూడా అదే నిబంధన వర్తించనుంది. ప్రస్తుతం బిహార్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపడుతోన్న సంగతి తెలిసిందే.

# చొరబాటుదారులకు కాంగ్రెస్ వత్తాసు

## కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శ



ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ‘ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు భాజపా మద్దతిస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు. చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో స్థానిక ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. “చొరబాటుదారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇటీవల ‘ఓటర్ అధికార్ యాత్ర’ నిర్వహించింది. వారి ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది. దేశ ఓటర్లను విశ్వసించడం లేదు. హస్తం పార్టీ అసలు స్వరూపాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణకు భాజపా మద్దతిస్తోంది” అని అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అమిత్ షా తెలిపారు. గత 11 ఏళ్లలో 60 కోట్లమంది పేదలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. సర్జికల్ స్ట్రైక్స్, వైమానిక దాడుల ద్వారా ప్రధాని మోదీ దేశ సరిహద్దుల్లో భద్రతను కాపాడుతున్నారని ప్రశంసించారు. ‘ఆపరేషన్ సిందూర్ పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారన్నారు. ఈ ఏడాది చివర్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. 243 స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. దాంతో ప్రస్తుతం అక్కడి రాజకీయాలు వేడెక్కాయి.

# లాజిస్టిక్స్‌లో కొత్తశకం

## అబుదాబిలో డ్రైవర్ రహిత డెలివరీ వాహనాలు




అబుదాబిలో సరుకు రవాణాలో అత్యాధునిక టెక్నాలజీని ప్రయోగాత్మకంగా వినియోగించడం మొదలుపెట్టారు. ఇక్కడున్న మస్‌దార్ నగరంలో తొలిసారి డ్రైవర్ రహిత అటానమస్ వాహనాలు నడిపేందుకు అవకాశం కల్పించారు. దీనిని పబ్లిక్-ప్రైవేట్ రంగాలు కలిసి తొలుత ఏర్పాటు చేశాయి. దీనిలో స్థానిక టెక్నాలజీ, లాజిస్టిక్స్ సంస్థలు భాగస్వాములయ్యాయి. ఎమిరేట్స్‌లో కృత్రిమ మేధతో పనిచేసే లాజిస్టిక్స్ రంగం అభివృద్ధివైపు వేసిన తొలి అడుగుగా దీనిని భావించవచ్చు. అబుదాబి మొబిలిటీగా పేరున్న ది ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్టు సెంటర్ (ఐటీసీ) దీనిని తొలిసారి పైలట్ ప్రోగ్రామ్ మొదలు పెట్టింది. స్థిరమైన పట్టణాభివృద్ధి సాధిస్తున్న నగరంగా మస్‌దార్ సిటీకి పేరుంది. ఇక కే2 సంస్థకు అనుబంధంగా ఉన్న ఆటోగో అనే కంపెనీ ఈ వాహనాన్ని అభివృద్ధి చేసింది. వీటిల్లో డ్రైవర్లుండరు. కేవలం అత్యాధునిక స్మార్ట్ మొబిలిటీ వ్యవస్థ ఆధారంగా ఇది పనిచేస్తుంది. ఈ క్రమంలో సెల్ఫ్ డ్రైవింగ్ వాహనాలకు తొలి లైసెన్స్ ప్లేట్‌ను కూడా జారీ చేశారు. దీనికి సంబంధించిన ఓ వీడియోను కూడా విడుదల చేశారు. నగరంలోని సాధారణ ట్రాఫిక్ తోపాటు.. అటానమస్ వాహనం కూడా ప్రయాణిస్తున్న దృశ్యాలు దీనిలో ఉన్నాయి. కేవలం నగర పరిస్థితుల్లో మాత్రమే ప్రయాణించేలా వీటిని రూపొందించారు. ఇవి ట్రాఫిక్ చట్టాలు, నిబంధనలు ఫాలో అవుతాయి. ఈ ప్రాజెక్టులో కే2 టెక్నాలజీస్, ఈఎంఎక్స్, అబుదాబి ఇన్వెస్ట్మెంట్ ఆఫీస్, స్మార్ట్ అండ్ అటానమస్ సిస్టమ్ కౌన్సిల్ భాగస్వాములుగా ఉన్నాయి. ఇది విజయవంతమైతే.. దీనిని అబుదాబి మొత్తం విస్తరించనున్నారు. ఈ క్రమంలో ఆటోగో సంస్థ తమ ప్రాజెక్టును విస్తరిస్తూ మరిన్ని డెలివరీ వాహనాలను సిద్ధం చేస్తోంది.

# అమెరికా నేతలు లంచగొండులు

## పాక్ మంత్రుల షాకింగ్ కామెంట్స్



ఓ పక్క పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అమెరికా పర్యటనకు రంగం సిద్ధం చేసుకుంటుంటే. మరోవైపు ఆయన మంత్రివర్గ సభ్యులు మాత్రం అగ్రరాజ్యాన్ని ఇరుకున పడేస్తున్నారు. తాజాగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అమెరికా నేతలు అవినీతిపరులని.. వారు ఇజ్రాయెల్‌నుంచి లంచాలు స్వీకరిస్తున్నారని ఆరోపించారు. పాక్‌కు చెందిన జియో టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసిఫ్ మాట్లాడుతూ "మేము లంచాలు స్వీకరించామని తీవ్ర అపవాదులు ఎదుర్కొన్నాం. కానీ, అమెరికా రాజకీయ నాయకులు ఇజ్రాయెల్ నుంచి బహిరంగంగానే లంచాలు తీసుకున్నారు. అదే నేను లంచం స్వీకరించాల్సి వస్తే.. ఎక్కడో చాటుగా తీసుకుంటాను. మేము నిందలు మోశాం కానీ.. వారు బహిరంగంగానే చేస్తున్నారు" అని అన్నారు. అమెరికా మిలిటరీ అధికారులు, ప్రతినిధుల సభ సభ్యులు, ఉన్నతస్థాయి పాలకులు తాము ఇజ్రాయెల్ నుంచి నిధులు అందుకున్నట్టు అంగీకరించారన్నారు..

**ట్రంప్‌నకు షాకిచ్చిన ఇషాక్ దార్..!**

మరోవైపు పాక్ విదేశాంగ మంతి ఇషాక్ దార్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకే షాక్ ఇచ్చారు. భారత్ ఎప్పుడూ మూడో దేశం మధ్యవర్తిత్వాన్ని అంగీకరించలేదన్నారు. ఆయన అల్-జజీరాతో మాట్లాడుతూ "మూడోపక్షం పాత్ర ఉన్నా మేము ఏమీ అనుకోం. ఇది ద్వైపాక్షిక అంశమేనని భారత్ పేర్కొంది. సరే ఏ చర్చలు జరిగినా.. ఉగ్రవాదం, వాణిజ్యం, జమ్ముకశ్మీర్‌పై సమగ్రంగా చర్చించాల్సిన అవసరం ఉంది" అని పేర్కొన్నారు. "మే 10న సీజ్ ఫైర్ ఆఫర్ వచ్చిన వేళ.. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత్-పాక్ చర్చలు తటస్థ వేదికగా జరుగుతాయని చెప్పారు. కానీ, జులై 25న దీనిపై నేను మళ్లీ ఆయన్ను ప్రశ్నించాను. దీనికి రూబియో స్పందిస్తూ.. భారత్ ద్వైపాక్షిక అంశంగానే దీనిని చూస్తోందని తేల్చిచెప్పింది" అని పేర్కొన్నారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ అసిం మునీర్ త్వరలోనే అమెరికాలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో పాక్ మంత్రుల ప్రకటనలు వారిని ఇబ్బందుల్లో పడేసే అవకాశం ఉంది.

# ఇరాన్‌లో బహిరంగ ఉరి

## ఇజ్రాయెల్‌కు గూఢచర్యం చేశాడన్న అభియోగాలు

ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం సమయంలో ఇజ్రాయెల్‌కు గూఢచర్యం చేశాడనే కారణంతో ఓ వ్యక్తిని బహిరంగంగా ఉరితీసినట్టు ఇరాన్ బుధవారం వెల్లడించింది. ఇరానియన్ డేటా సెంటర్లు, భద్రతాపరమైన విషయాల గురించి ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ సర్వీస్ మొస్సాద్‌కు కీలక సమాచారం అందించిన ఘటనలో బాబాక్ షాబాజీ అనే వ్యక్తిని ఉరి తీసినట్టు ఇరాన్ న్యాయవ్యవస్థ పేర్కొంది.

అతడు పొరుగు దేశంలో ఇజ్రాయెల్ ఏజెంట్లతో భేటీ అయినట్టు ఆరోపించింది. అయితే, అతడిని తప్పుడు కేసులో ఇరికించి.. టార్చర్ చేశారని ఇరాన్‌లోని మానవ హక్కుల కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి సహాయం చేస్తూ.. లేఖ రాసినందుకు బాబాక్ షాబాజీని ఇరాన్ అదుపులోకి తీసుకున్నట్టు ఆరోపించారు. ఉక్రెయిన్‌పై దాడి చేయడానికి మాస్కో ఉపయోగించిన డ్రోన్లను ఇరాన్ రష్యాకు సరఫరా చేసిందని.. ఈ విధంగా రష్యాకు ఇరాన్ యుద్ధంలో సహకరిస్తుందనే విషయాన్ని జెలెన్‌స్కీకి తెలిపినందుకే అతడిని ఉరి తీశారన్నారు. కానీ పైకిమాత్రం ఇజ్రాయెల్‌కు గూఢచర్యం చేసినట్టు తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. అయితే వీరి వాదనను ఇరాన్ ఖండించింది.

ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించినప్పటికీ ఇజ్రాయెల్ కోసం గూఢచర్యం చేస్తున్నారనే ఆరోపణలతో ఇరాన్ న్యాయవ్యవస్థ ఇప్పటి వరకు ఎనిమిది మందిని ఉరితీసింది. ఈ ఘటనలపై ప్రపంచ మానవ హక్కుల సంఘాలు, పలు సంస్థలు తీవ్రంగా స్పందిస్తున్నాయి. ఇరాన్ న్యాయ ప్రక్రియలో పారదర్శకతను ప్రశ్నిస్తూ తీవ్ర విమర్శలు చేశాయి. ఎలాంటి ఆధారాలు చూపకుండా.. బహిరంగ విచారణలు చేపట్టకుండా ఉరి శిక్షలను అమలు చేస్తున్నారని మండిపడ్డాయి.

# ఆ ఉగ్రదాడుల వెనుక మసూద్...

## వైరల్‌గా మారిన జైషే టాప్ కమాండర్ వ్యాఖ్యలు



భారత పార్లమెంట్‌పై జరిగిన ఆత్మాహుతి దాడి, 26/11 ముంబయి మారణకాండ వెనుక జైషే అధినేత మసూద్ అజర్ హస్తం ఉందని ఆ సంస్థ టాప్ కమాండర్ అంగీకరించాడు. తాజాగా దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఇటీవల ఆ సంస్థకు చెందిన మసూద్ ఇలియాస్ కశ్మీరి ఓ బహిరంగ సభలో మాట్లాడుతూ "అమిర్ ఉల్ ముజాహిద్దీన్ మౌలానా మసూద్ అజర్ భారత్ జైలునుంచి బయటపడి పాకిస్థాన్ వచ్చాక బాలాకోట్‌లో ఆయనకు ఆశ్రయం లభించింది అని పేర్కొన్నాడు. పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు ఆశ్రయం పొంది భారత్‌పై దాడులు చేస్తున్నారనటానికి ఈ ప్రకటన బలమైన ఆధారంగా నిలిచింది. ఇలియాస్ కశ్మీరీ చెప్పినదాని ప్రకారం మసూద్ అజార్ బాలాకోట్‌ను అడ్డాగా చేసుకొని ఎప్పటి నుంచో భారత్‌పై ఉగ్ర కుట్రలు పన్నుతున్నట్టు తేలింది. ఇక ఒసామా బిన్ లాడెన్‌ను ఇలియాస్ అమరవీరుడిగా పోల్చాడు. పాక్ సైన్యం పహారాలో జైషే స్థావరం స్వేచ్ఛగా నడుస్తోందని భారత్ ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. పాక్ మాత్రం అక్కడ ఎటువంటి ఉగ్ర క్యాంపులు లేవని ప్రపంచానికి నమ్మబలుకుతోంది. ఇప్పటికే 'ఆపరేషన్ సిందూర్'తో జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ వ్యవస్థాపకుడు మౌలానా మసూద్ అజార్ కుటుంబీకులు ముక్కలు ముక్కలైపోయారని ఇలియాస్ చేసిన ప్రకటన సంచలనంగా మారిన విషయం తెలిసిందే. "మేం ఢిల్లీతో పోరాడాం. కాబూల్‌తో పోరాడాం. కాందహార్‌తో పోరాడాం. అన్నింటినీ త్యాగం చేశాం. మే 7న బహావల్పూర్‌పై భారత్ జరిపిన దాడిలో మసూద్ అజార్ కుటుంబ సభ్యులు, వారి పిల్లలు ముక్కలైపోయారు" అని ఇలియాస్ వ్యాఖ్యానించాడు.



# నావల్నీపై విషప్రయోగం

**- పుతిన్ ప్రత్యర్థి మరణానికి కారణం విషమేనట**

**-భార్య నావల్నాయ తాజా ఆరోపణ**

రష్యా ప్రతిపక్ష ఉద్యమకారుడు అలెక్సీ నావల్నీ (47) గత ఏడాది ఫిబ్రవరిలో జైల్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. విష ప్రయోగంవల్లే చనిపోయినట్టు ఆయన భార్య యూలియా నావల్నాయ తాజాగా వెల్లడించారు. నావల్నీ భౌతికకాయం నుంచి సేకరించిన నమూనాలపై రెండు వేర్వేరు ప్రయోగశాలలు నిర్వహించిన పరీక్షల్లో ఈ విషయం తేలిందన్నారు. అయితే.. ఈ ఆరోపణలపై క్రెమ్లిన్ ఇంకా స్పందించలేదు. "నావల్నీ భౌతికకాయం నుంచి సేకరించిన నమూనాలను విదేశాలకు తరలించాం. వేర్వేరు దేశాల్లోని రెండు ప్రయోగశాలలు వీటిని పరీక్షించాయి. ఆయనపై విష ప్రయోగం జరిగినట్టు రెండింటిలోనూ తేలింది. కానీ, రాజకీయ కారణాలతో నివేదికలు బయటకు రాలేదు. వాటిని బహిరంగపర్చాలని డిమాండ్ చేస్తున్నా. పుతిన్‌ను ప్రసన్నం చేసుకోవడం మానేయండి. మౌనంగా ఉన్నంత కాలం.. ఆయనను అడ్డుకోలేం. నావల్నీని హతమార్చారు. ఆయనపై విష ప్రయోగం చేశారు. ఈ నిజం ప్రపంచానికి తెలియాలి" అని యూలియా 'ఎక్స్' వేదికగా ఓ వీడియో పోస్ట్ చేశారు.

రష్యా అధ్యక్షుడు పుతిన్ విధానాలను నావల్నీ తీవ్రంగా విమర్శించారు. అక్కడి ప్రభుత్వ ఉన్నతాధికారుల అవినీతిని బయటపెట్టారు. ఈ క్రమంలోనే తీవ్రవాద సంబంధిత అభియోగాలపై 19 ఏళ్ల జైలుశిక్ష పడింది. ఖార్ప్ పట్టణంలోని జైలులో ఉన్న సమయంలో 2024 ఫిబ్రవరిలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. దీని వెనుక పుతిన్ హస్తం ఉందనే ఆరోపణలు వచ్చాయి. అయితే, అధికారులు దీన్ని ఖండించారు. 2020లోనూ నావల్నీపై ఓసారి విషప్రయోగం జరిగింది. జర్మనీలో దీర్ఘకాలం చికిత్స తీసుకొని కోలుకున్నారు.

# కానవచ్చిన బుల్లి చందమామ!



పుడమికి సమీపంలో ఒక చిన్నపాటి చందమామను శాస్త్రవేత్తలు గుర్తించారు. నిజానికి అదొక గ్రహశకలం. దీనికి '2025 పీఎన్7' అని పేరు పెట్టారు. ఇది సూర్యుడి చుట్టూ పరిభ్రమిస్తుంది. అయితే భూమికి దగ్గరగా ఉంది. ఈ అంతరిక్ష శిలకు కూడా సూర్యుడిని చుట్టి రావడానికి ఏడాది సమయం పడుతోంది. ఈ తరహా శిలను క్వాసీ మూన్‌గా పిలుస్తారు. అరుదుగా భూమి చుట్టూ పరిభ్రమించే తాత్కాలిక మినీ మూన్‌లకు ఇవి భిన్నం. '2024 పీటీ5' అనే మినీ మూన్ దీనికి ఉదాహరణ. అది గత ఏడాది రెండు నెలలపాటు మాత్రమే పుడమి చుట్టూ తిరిగింది. గతంలో చందమామ నుంచి విడిపోయిన ఒక తునకగా దీన్ని భావిస్తున్నారు. క్వాసీ చందమామలు అనేకం భూమికి సమీపంలో ఉన్నాయి. 2025 పీఎన్7ను గత నెల 29న హవాయ్‌లోని పాన్-స్టార్స్ అబ్జర్వేటరీ గుర్తించింది. ఇది భూమి సమీప కక్ష్యలో దశాబ్దాలుగా పరిభ్రమిస్తోందని పాత డేటాను పరిశీలించినప్పుడు వెల్లడైంది. ఇది చిన్నగా, మసకమసకగా ఉండటం వల్ల ఇన్నేళ్లపాటు ఖగోళ శాస్త్రవేత్తల కంటపడి ఉండపోవచ్చని భావిస్తున్నారు. భూమికి దగ్గరగా వచ్చినప్పుడు అది మనకు మూడు లక్షల కిలోమీటర్ల దూరంలో ఉంటుందని పరిశోధకులు తెలిపారు. ఇది మరో 60 ఏళ్లపాటు పుడమికి సమీపంలో ఉంటుందని తెలిపారు.

# టీ 20 క్రికెట్ ర్యాంకింగ్స్..టీమిండియా హవా

◆ బ్యాటింగ్, ఆల్‌రౌండర్, బౌలింగ్ విభాగాల్లో మనమే నెంబర్ వన్





అంతర్జాతీయ టీ–20 క్రికెట్‌లో టీమిండియా ఆటగాళ్ల హవా కొనసాగుతోంది. తాజాగా ఆసియా కప్‌లో తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ అదరగొట్టిన టీమిండియా ఆటగాళ్లు ఐసీసీ ర్యాంకింగ్స్‌లో దుమ్మురేపారు. టీ–20 బ్యాటింగ్ విభాగంలో అభిషేక్ శర్మ, ఆల్‌రౌండర్ విభాగంలో హార్దిక్ పాండ్యా ఇప్పటికే అగ్రస్థానంలో కొనసాగుతుండగా, తాజాగా బౌలింగ్ విభాగంలో కూడా భారతీయ ఆటగాడే నెంబర్ వన్ స్థానానికి చేరుకున్నాడు. తాజాగా ఐసీసీ అంతర్జాతీయ టీ20 ర్యాంకింగ్స్ ప్రకటించింది. బౌలింగ్ విభాగంలో టీమిండియా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఈ ఏడాదంతా వరుణ్ నిలకడగా వికెట్లు పడగొట్టాడు. దీంతో వరుణ్ నెంబర్ వన్ టీ20 బౌలర్‌గా అవతరించాడు. వరుణ్ కంటే ముందు జస్ప్రీత్ బుమ్రా, రవి బిష్ణోయ్ మాత్రమే అంతర్జాతీయ టీ20ల్లో అగ్రస్థానానికి చేరిన భారత బౌలర్లుగా నిలిచారు. ప్రస్తుతం వరుణ్ ఖాతాలో 733 పాయింట్లు ఉన్నాయి. వరుణ్ తర్వాత రవి బిష్ణోయ్ (8వ స్థానం) మాత్రమే టాప్ టెన్‌లో కొనసాగుతున్న భారతీయ బౌలర్. ఇక, టీ20 బ్యాటింగ్ విభాగంలో నెంబర్ వన్ బ్యాటర్‌గా అభిషేక్ శర్మ తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఆసియా కప్‌లోని తొలి రెండు మ్యాచ్‌ల్లో అదరగొట్టడంతో తన పాయింట్ల (884)ను మెరుగుపరుచుకున్నాడు. టాప్ టెన్‌లో తిలక్ వర్మ (4), సూర్యకుమార్ యాదవ్ (7) ఉన్నారు. ఇక, ఆల్‌రౌండర్ల జాబితా లో హార్దిక్ పాండ్యా తన టాప్ పొజిషన్‌ను నిలబెట్టుకున్నాడు. అక్షర్ పటేల్ 12వ స్థానం దక్కించుకున్నాడు.



## స్మృతి మంధాన సెంచరీ

◆ రెండో వన్డేలో ఆస్ట్రేలియాపై భారత్ ఘన విజయం

తొలి వన్డేలో పరాజయానికి ఆస్ట్రేలియాపై భారత మహిళల క్రికెట్ జట్టు ప్రతీకారం తీర్చుకుంది. రెండో వన్డేలో ప్రత్యర్థిని చిత్తు చిత్తుగా ఓడించింది. న్యూచండీగఢ్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత్ 102 పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ సాధించింది. ముందుగా భారత జట్టు 49.5 ఓవర్లలో 292 పరుగులు చేసి ఆలౌటైంది. స్మృతి మంధాన(117) సెంచరీతో రెచ్చిపోయింది. ఆమెకు తోడు దీప్తి శర్మ(40) విలువైన ఇన్నింగ్స్ ఆడింది. అనంతరం భారత బౌలర్లు కూడా తమ పాత్ర నిర్వ ర్తించారు. ఆస్ట్రేలియాను 40.5 ఓవర్లలోనే 190 పరుగులకే కుప్ప కూల్చారు. ఆసిస్ జట్టులో సుదర్లాండ్(45), ఎల్లీస్ పెర్రీ(44) పర్వాలేద నిపించగా.. మిగతా వారు క్రీజులో కూడా నిలువలేక పోయారు. భారత బౌలర్లలో క్రాంతి గౌడ్ 3 వికెట్లు, దీప్తి శర్మ 2 వికెట్లతో సత్తాచాటి ఆసిస్ పతనంలో కీలక పాత్ర పోషించారు. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ 1–1 సమం చేసింది. శనివారం జరిగే మూడో వన్డే జరగనుంది.

## పైక్రాఫ్ట్‌ను తొలగించేది లేదు

◆ పీసీబీ ఫిర్యాదును తిరస్కరిస్తూ మెయిల్ పెట్టిన ఐసీసీ



దుబాయ్: 'కరచాలన వివాదం' నేపథ్యంలో మ్యాచ్ రెఫరీ ఆండీ పైక్రాఫ్టను తప్పించాలన్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) డిమాండ్‌ను ఐసీసీ తిరస్కరిం చిన విషయం తెలిసిందే. ఆసియాకప్ మ్యాచ్ టాస్ సందర్భంగా భారత కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్‌తో కరచాలనం చేయ వద్దంటూ పాక్ సారథి సల్మాన్ ఆఘాకు పైక్రాఫ్ట్ (జింబాబ్వే) సూచించాడని ఐసీసీకు పీసీబీ ఫిర్యాదు చేసిన విషయం విదితమే. అయితే పాక్ డిమాండ్‌ను తిరస్కరిస్తూ పీసీబీకి మెయిల్ పంపినట్టు ఐసీసీ వర్గాలు తెలిపాయి. బుధవారం పాక్, యూఏఈ మధ్య జరిగే మ్యాచ్‌కు కూడా పైక్రాఫ్ట్ మ్యాచ్ రెఫరీగా వ్యవహరించాల్సి ఉంది. అయితే, పైక్రాఫ్ట్‌ను తప్పించడానికి ఐసీసీ విముఖత వ్యక్తం చేసిన నేపథ్యంలో బుధవారం ఆసియాకప్‌లో యూఏఈతో మ్యాచ్‌ను పాక్ ఆడుతుందా లేదా అనే సందేహాలు ఉన్నాయి. మధ్యే మార్గంగా రిచీ రిచర్డ్సన్ (వెస్టిండీస్)ను రెఫరీగా నియమించాలని సూచించనున్నట్టు సమాచారం. ఆదివారం పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో గెలిచిన తర్వాత భారత ఆటగాళ్లు ప్రత్యర్థులతో హ్యాండ్ షేక్ చేయకుండా రావడం చర్చనీయాంశమైంది. పహల్గాం బాధితులకు సంఘీభావంగానే తాము ఇలా చేసినట్టు సూర్యకుమార్ చెప్పాడు.

**బహిష్కరిస్తే.. రూ.141 కోట్ల నష్టం**

రెఫరీ పైక్రాఫ్ట్‌ను తొలగించకపోతే టోర్నీని బహిష్కరిస్తామని ఒకానొక సమయంలో పాక్ బీరాలు పలికింది. అయితే, అది సాధ్యమయ్యే పని కాదని పాక్ బోర్డు వర్గాలు చెప్పాయి. టోర్నీని బహిష్కరిస్తే ఐసీసీ తమపై భారీగా జరిమానాలు విధించే అవకాశం ఉందని తెలిపాయి. ప్రస్తుత పరిస్థితుల్లో అంత భారం పీసీబీ భరించలేదని వెల్లడించాయి. ఒకవేళ పాక్ జట్టు టోర్నీని బాయ్‌కాట్ చేస్తే టోర్నీ ఆదాయంలో 15 శాతం రెవెన్యూ.. అంటే సుమారు రూ.106 నుంచి 141 కోట్ల మేర ఆదాయాన్ని కూడా పీసీబీ నష్టపోనుంది.

### యూఏఈతో మ్యాచ్ పాక్ 149/9

ఆసియాకప్‌లో బుధవారం యూఏఈతో పాక్ మ్యాచ్ గంట ఆలస్యంగా ప్రారంభమైంది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 149 పరుగులు చేసింది. జునైద్ సిద్ధిఖ్ నాలుగు వికెట్లు తీశాడు. 'కరచాలన వివాదం' నేపథ్యంలో ఆసియాకప్‌లో యూఏఈతో మ్యాచ్‌ను పాక్ ఆడుతుందా లేదా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. చివరకు పీసీబీతో చర్చలు జరపడంతో ఆడేందుకు అంగీకరించారు.

# జపాన్‌లో పాక్ నకిలీ ఫుట్‌బాల్ టీమ్

◆ఎయిర్‌పోర్ట్‌లో ఏం జరిగిందంటే

జపాన్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు కొందరు పాకిస్థాన్ పౌరులు చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది. పాకిస్థాన్ ఫుట్‌బాల్ జట్టు పేరుతో వచ్చిన 22 మంది పౌరులను జపాన్ అధికారులు వెనక్కి పంపించారు. పాకిస్థాన్ ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ప్రొఫెషనల్ ఫుట్‌బాల్ జట్టు పేరుతో 22 మంది జపాన్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించారు. వారి దగ్గర పాక్ విదేశాంగ శాఖ జారీ చేసిన నో–అబ్జెక్షన్ సర్టిఫికెట్లు కూడా ఉన్నాయి. దీంతో ఫుట్‌బాల్ టోర్నీల నిర్వాహకులకు ఎలాంటి అనుమానమూ రాలేదు. పాకిస్థాన్‌లోని సియాల్‌కోట్ విమానాశ్రయం నుంచి ఆ 22 మంది జపాన్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. విచారణ సమయంలో జపాన్ ఇమ్మిగ్రేషన్ అధికారులకు వారిపై అనుమానం వచ్చింది. దీంతో దర్యాప్తు చేయగా అసలు విషయం బయటపడింది. ఆ 22 మంది అక్రమ చొరబాటుదారులని గుర్తించిన జపాన్ అధికారులు వారిని వెనక్కి పంపించేశారు. పాకిస్థాన్‌లోని సియాల్‌కోట్‌కు చెందిన మాలిక్ వకాస్ అనే వ్యక్తి వీరిని అక్రమంగా జపాన్ పంపించడానికి ఈ ప్లాన్ వేసినట్టు తెలుస్తోంది. గుజ్రాన్‌వాలాలోని ఎఫ్ఐఏ అధికారులు మాలిక్ వకాస్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ 22 మందిని అక్రమంగా జపాన్ పంపించేందుకు మాలిక్ వకాస్ 'గోల్డెన్ ఫుట్‌బాల్ ట్రయల్' పేరుతో ఓ ఫుట్‌బాల్ క్లబ్‌ను ప్రారంభించాడు. జపాన్ పంపిస్తానని ఆశ చూపించి ఈ 22 మంది నుంచి మాలిక్ కోటి రూపాయలకు పైగానే వసూలు చేసినట్టు తెలుస్తోంది. జపాన్ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పాకిస్థాన్ ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అధికారుల సమగ్ర దర్యాప్తు సాగిస్తున్నారు.





## ఇండిపెండెంట్ సినిమాలకూ ప్రేక్షకులు ఉన్నారు..

కథా బలమున్న చిన్న చిత్రాలను ప్రేక్షకులకు చేరువ చేయడంలో ముందుండే నటుల్లో రానా దగ్గుబాటి ఒకరు. దాని కోసం నిర్మాతగా మారుతుంటారు. మరికొన్ని సినిమాలను పంపిణీ చేస్తుంటారు. సమర్పకుడిగానూ వ్యవహరిస్తుంటారు.'కేరాఫ్ కంచరపాలెం', '35 చిన్న కథ కాదు'లాంటి విజయవంతమైన సినిమాలు అలా వచ్చినవే. 'స్పిరిట్ మీడియా' ద్వారా ఆయన డిస్ట్రిబ్యూట్ చేస్తున్న తాజా చిత్రం 'సబర్ బొండా'. 'సన్‌డాన్స్' ఫిల్మ్ ఫెస్టివల్‌లో సత్తా చాటిన ఈ మరాఠీ సినిమా థియేటర్లలో శుక్రవారం విడుదల కానుంది. ఈ సందర్భంగా రానా ఓ ఇంటర్వ్యూలో ఆ మూవీ గురించి మాట్లాడారు. 'సబర్ బొండా'లాంటి ఇండిపెండెంట్ సినిమాలు చూసే ప్రేక్షకులు దేశవ్యాప్తంగా చాలామంది ఉన్నారని పేర్కొన్న రానా.. కొత్త పేరుతో విడుదల చేస్తుండడమే కొంత టెన్షన్‌గా ఉందన్నారు. 'క్యాక్టస్ పియర్స్' టైటిల్‌తో అంతర్జాతీయ వేదికపై ప్రదర్శితమైన ఈ సినిమాని ఇండియాలో 'సబర్ బొండా'గా విడుదల కావడాన్ని ఉద్దేశించి మాట్లాడారు. 'ఏడాది క్రితం ఈ సినిమా చూసిన 'స్పిరిట్ మీడియా' పార్ట్నర్ ప్రతీక్ష.. 'మన సంస్థలో విడుదలయ్యే తదుపరి చిత్రమిదేనని నాతో చెప్పింది. వెంటనే నేను సరే అన్నాను. ఆ తర్వాత సినిమా చూశా. దర్శకుడు రోహన్ పరశురామ్ తాను అనుకున్న కథను నిజాయతీగా తెరకెక్కించాడు. ఈ సినిమాని ప్రేక్షకుడిని కదిలిస్తుందన్న నమ్మకం ఉంది. ప్రస్తుతానికి మహారాష్ట్రలో రిలీజ్ ప్లాన్ చేశాం. తర్వాత వేరే ప్రాంతాల్లోనూ విడుదల చేస్తాం" అని తెలిపారు. భూషణ్ మనోజ్, సూరజ్ సుమన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'సబర్ బొండా'.. 'సన్‌డాన్స్' ఫిల్మ్ ఫెస్టివల్ (2025 జనవరి) ప్రదర్శితమైన తొలి మరాఠీ సినిమాగా రికార్డు నెలకొల్పడంతోపాటు 'వరల్డ్ సినిమా డ్రామాటిక్ విభాగంలో గ్రాండ్ జ్యూరీ అవార్డు గెలుచుకుంది. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఇద్దరు స్వలింగ సంపర్కుల కథతో సినిమా రూపొందింది. తండ్రీకొడుకుల సెంటిమెంటుకూ ఇందులో ప్రాధాన్యముంది.

## వందకోట్ల క్లబ్‌లో 'మిరాయ్'

తేజ సజ్జా, మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించిన 'మిరాయ్' విజయాన్ని అందుకుంది. ఈ సినిమా సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాగా.. తొలిరోజు రూ.20 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఐదు రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. తమ సినిమా రూ.100 కోట్లు సాధించడంపై తేజ సజ్జా, మంచు మనోజ్ ఆనందం వ్యక్తం చేస్తూ పోస్టు పెట్టారు. ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా ఈ సినిమా సక్సెస్ మీట్‌ను విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ప్రేక్షకులంతా కుటుంబంతో కలిసి సినిమా చూడాలన్న ఉద్దేశం తోనే దీని టికెట్ ధరలు కూడా పెంచలేదని నిర్మాత తెలిపారు. ఈ విజయం తర్వాత తనలో మరింత బాధ్యత పెరిగినట్టు తేజ చెప్పారు. ఈ సినిమా దర్శకుడు కార్తిక్ ఘట్టమనేని ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. దీని సీక్వెల్లో నిధి అగర్వాల్ స్పెషల్ సాంగ్ ఉంటుందని తెలిపారు. నిధితో ఓ ప్రత్యేక పాట చిత్రీకరించామని.. మొదటి పార్టులో వాడలేకపోయా మన్నారు. సెకండ్ పార్ట్ కోసం కొన్ని ఐడియాలు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు.



## ఎవ్వరైనా.. హీరోలు కావొచ్చు

ఇండస్ట్రీలో రాణించాలనే తపన ఉంటే ఎవరైనా హీరోలు కావొచ్చంటున్నాడు నటుడు మంచు మనోజ్.ఆయన నటించిన 'మిరాయ్' భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన సక్సెస్ మీట్‌లో మనోజ్ మాట్లాడుతూ.. "ఈ సినిమా చూసిన మా అమ్మ నన్ను హత్తుకొని భావోద్వేగానికి గురైంది. అది నాకు పెద్ద ప్రశంస. మా అక్క నుంచీ ప్రశంసలు దక్కాయి. సినిమాను మా కుటుంబ సభ్యులతో కలిసి చూడడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభూతి. నేను సక్సెస్ కొట్టాలని ఫ్యాన్స్ ఆశించారు. ఎన్ని జన్మలెత్తినా వాళ్ల రుణం తీర్చుకోలేను. ఇండస్ట్రీలో విశ్వప్రసాద్‌లాంటి నిర్మాతలు ఏ సినిమానైనా రాజీ పడకుండా చేస్తారు. త్వరలో 'రాజాసాబ్' వస్తోంది. ఆ సినిమా రికార్డులు తిరగరాస్తుంది. థియేటర్స్‌కు జనాలు రారని ఈమధ్య అంటున్నారు. కానీ, మంచి సినిమా చేస్తే తెలుగు వారు ఎప్పుడైనా ఆదరిస్తారని మరోసారి రుజువైంది" అని మనోజ్ తెలిపారు. ఇక తన అప్ కమింగ్ సినిమాల గురించి మాట్లాడుతూ.. డేవిడ్‌రెడ్డితో రానున్నట్టు చెప్పారు. అది బ్రిటిష్ కాలంలో జరిగిన పెద్ద యాక్షన్ స్టోరీ అన్నారు. దీని తర్వాత 'అబ్రహం లింకన్', 'రక్షక్' చేస్తున్నట్టు తెలిపారు.



## ట్రైలర్‌తో ఆకట్టుకున్న 'హోమ్ బౌండ్'

జాన్వీకపూర్, ఇషాన్ ఖట్టర్ నటించిన సినిమా 'హోమ్ బౌండ్'. నీరజ్ ఘైవాన్ తెరకెక్కించిన చిత్రం విడుదలకు ముందే ప్రశంసలందుకున్న విషయం తెలిసిందే. 78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో చిత్రాన్ని ప్రదర్శించగా.. 9 నిమిషాలపాటు చప్పట్లు కొడుతూ చిత్ర బృందాన్ని ప్రశంసించారు. టొరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్-2025లోనూ దీన్ని ప్రదర్శించారు. సెప్టెంబర్ 26న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. ఆసక్తికరమైన ట్రైలర్ విమర్శకుల ప్రశంసలు అందుకుంటుంది.





## ప్రీప్రొడక్షన్‌తో ప్రశాంత్ రెడీ

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో ఇంకా చేయాల్సిన సినిమాలు కొన్ని ఉన్నాయి. ఆ చిత్రాల్లో యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు ప్రశాంత్ వర్మ కాంబినేషన్‌లో ప్లాన్ చేసిన భారీ బడ్జెట్ సినిమా కూడా ఒకటి. ఈ సినిమాగురించి రీసెంట్‌గానే మాట్లాడిన ప్రశాంత్‌వర్మ.. ప్రభాస్ డేట్స్ వస్తే షూటింగ్ వెంటనే మొదలవుతుందని కన్ఫర్మ్ చేశాడు. కానీ ఇపుడు మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ వినిపిస్తుంది. దీని ప్రకారం ప్రశాంత్ వర్మ ప్రభాస్‌తో ప్రాజెక్ట్ కోసం ప్రీ ప్రొడక్షన్ వర్క్‌గా మొత్తం కంప్లీట్ చేశాడని అంటున్నారు. షూటింగ్‌కు సంబంధించి ప్రోగ్రామింగ్ మొత్తం ప్రీ ప్లాన్డ్‌గా రెడీ చేసుకున్నాడట. సో ఇక ప్రభాస్ డేట్స్ ఒక్కటి వస్తే మాత్రం షూటింగ్ మొదలు పెట్టేసుకున్నట్టే అని చెప్పాలి. కానీ డేట్స్ ఎప్పుడు వస్తాయనేది ప్రశ్నగా మారింది.

## డిఫరెంట్ జానర్లలో నాని..

హీరో నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న హైవోల్టేజ్ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్'తో బిజీగా ఉన్నాడు. వచ్చే ఏడాది మార్చిలో విడుదల కానున్న సినిమా షూటింగ్ కొత్త ఏడాది ఆరంభంలో పూర్తవుతుందట. దీని తర్వాత నాని, సుజీత్ దర్శకత్వంలో స్టయిలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటించబోతున్నాడు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న సినిమా 2026 చివర్లో విడుదలవుతుంది. ఇక 'హాయ్ నాన్న' ఫేమ్ శౌర్యువ్ దర్శకత్వంలో మరో సినిమా చేయడానికి నాని ఓకే చెప్పాడు. శౌర్యువ్ చెప్పిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా కథ నానిని ఆకట్టుకోవడంతో వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఆ చిత్రం, దర్శకుడి గత సినిమాకంటే పూర్తిగా విభిన్నమైన జానర్‌లో రానుంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన సంక్రాంతి 2026లో వెలువడే అవకాశముంది. షూటింగ్ మాత్రం నాని-సుజీత్ సినిమా పూర్తయ్యాక మొదలవుతుందట. వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూనే.. నాని సినిమాల స్పీడ్ పెంచినట్టు కనిపిస్తోంది.

